అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 10-3-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 69 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00


మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

400 సీట్లొస్తే పొత్తులెందుకు?

మోడీని బండకేసి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- ఈటల రాజేందర్‌కు సిగ్గు లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే వాడెవడు..
- ధర్నా చౌక్‌ను ఎత్తేసిన వారే నేడు ధర్నా చేస్తున్నారు
- మెట్రో నిర్మాణాన్ని అడ్డుకుంటే నగర బహిష్కరణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు శంకుస్థాపన
- గుండ్లపోచంపల్లిలో ప్రజాదీవెన సభ

వివరాలు 6లో

మరోసారి కేంద్రం మోకాలడ్డు



- రూ. 19,370 కోట్ల రుణం కోసం కేరళ అభ్యర్థనను తోసిపుచ్చిన కేంద్రం
- చర్చల సారాంశాన్ని సుప్రీంకోర్టుకు తెలియజేస్తాం : కేరళ సర్కార్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళకు కేంద్ర ప్రభుత్వం మరోసారి మోకాలడ్డింది. రుణం కోసం కేరళ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులతో జరిపిన చర్చల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.19,370 కోట్ల రుణం తీసుకోవాలన్న కేరళ ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం తిరస్కరించిందని ...13లో

ఆర్టీసీ ఉద్యోగులకు 21-శాతం ఫిట్‌మెంట్

ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి కొత్త జీతాలు అమల్లోకి...


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

- రిటైర్‌మెంట్ టైంలో వడ్డీలేకుండా బకాయిల చెల్లింపు
- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-ముషీరాబాద్


టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు 2017 నాటి ఫిట్‌మెంట్‌ను 21 శాతంగా నిర్ణయించినట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. పెరిగిన ఫిట్‌మెంట్‌తో కూడిన వేతనాలు ఈ ఏడాది జూన్ ఒకటో తేదీ నుంచి చెల్లిస్తామన్నారు. పేస్కేల్-2017 నుంచి ఇప్పటి వరకు రావల్సిన వేతన బకాయిలను ఉద్యోగుల రిటైర్‌మెంట్ సమయంలో వడ్డీ లేకుండా ...13లో

జడ్జీల పాలిట్రిక్స్

అధికార పార్టీని సంతృప్తి పరిచే విష సంస్కృతి

న్యాయవ్యవస్థనూ లోబరచుకునే ప్రమాదకర ధోరణి

మోడీ సర్కార్ తీరుతో పెనుముప్పు : విశ్లేషకులు, మేధావులు



దేశంలో న్యాయ వ్యవస్థ రాజకీయమయం అయిందా? రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు న్యాయమూర్తులు వారికి అనుకూలంగా తీర్పులు ఇస్తున్నారా? ప్రజాస్వామిక వ్యవస్థలో నిష్పాక్షిక న్యాయం లభిస్తుందన్న ఆశలు సన్నగిల్లుతున్నాయా? ఇటీవల జరుగుతున్న పరిణామాలను గమనిస్తే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే వస్తోంది.

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యం మూలస్తంభాల్లో న్యాయ వ్యవస్థ ఒకటి. ప్రభుత్వాలు హద్దులు మీరినప్పుడు, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగినప్పుడు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినప్పుడు న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకుంటుంది. పాలకుల దూకుడుకు కళ్లెం వేసి పరిస్థితిని చక్కదిద్దుతుంది. కానీ ఇప్పుడు దేశంలో ఇందుకు భిన్నమైన వాతావరణం కన్పిస్తోంది. పాలకులు తమకు అనుకూలంగా తీర్పులు వెలువరించిన న్యాయమూర్తులకు పదవీ విరమణ చేయగానే.. రాజకీయ పదవులు కట్టబెట్టి సంతృప్తి పరిచే విష సంస్కృతి ప్రబలిపోయింది. న్యాయ వ్యవస్థను సైతం లోబరచుకునే ప్రమాదకరమైన ధోరణి పాలకుల్లో కన్పిస్తోంది.


(ఫైల్)
కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ

గత కొంతకాలంగా కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ పేరు పత్రికల పతాక శీర్షికల్లో కన్పిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫక్తు రాజకీయ నాయకుడి మాదిరిగా ఆయన విమర్శలు కురిపించారు. టీఎంసీ నేతలు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులపై విచారణలకు ఆదేశించారు. ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపడం తప్పుకాదు కానీ ఆయన హద్దు దాటారన్న విమర్శలు వచ్చాయి. పాఠశాల ఉపాధ్యాయుల నియమకానికి సంబంధించిన కుంభకోణం కేసును గత సంవత్సరం ఆయన విచారించారు. ఈ కేసుపై ఆయన అసాధారణ రీతిలో ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది కూడా. టీవీ ఛానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇవ్వడం సిట్టింగ్ న్యాయమూర్తుల పనికాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. అయినప్పటికీ గంగోపాధ్యాయ తన వైఖరిని మార్చుకోలేదు. కలకత్తా బార్ కౌన్సిల్‌తో కూడా ఆయన ఘర్షణకు దిగారు. జాతీయ స్థాయిలో ఓ వివాదాస్పద వ్యక్తిగా పేరు ...13లో

పరీక్షాపే చర్చ కాదు... పాఠశాలపై చర్చించాలి

విద్యారంగంలో పెరిగిన అంతరాలు

- ఉన్నోళ్లకు నాణ్యమైన చదువులు...లేనోళ్లకు నాసిరకం చదువులు
- శాస్త్రీయ ఆలోచన లేని కేంద్రం
- ఎన్‌ఈపీని రద్దు చేయాల్సిందే
- ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విస్తృత సమావేశాలు షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని నరేంద్రమోడీ విద్యార్థులతో పరీక్షా పే చర్చను గతనెలలో నిర్వహించారు. వాస్తవానికి బదులు ప్రారంభమయ్యే జూన్‌లో ఈ చర్చ జరగాలి. వాటిలో ...13లో


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఎలక్షన్ కమిషనర్ రిజైన్


(ఫైల్)

- అరుణ్ గోయెల్ సంచలన నిర్ణయం
- పదవీ కాలం మూడేండ్లు ఉన్నా.. తప్పుకున్న వైనం

14లో..

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించొద్దు

- ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించే వరకు ఆగాలి : ఎన్నికల కమిషన్‌కు 80మంది ప్రభుత్వ ఉద్యోగుల లేఖ

13లో..

వంద రోజులే..

ఆ తర్వాత కాంగ్రెస్‌ను బొందపెడతాం

- బండి.. ప్రజలకు, పార్లమెంట్ ప్రాంతానికి చేసిందేమీలేదు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించామా అని ప్రజలు బాధపడుతున్నారని, 420హామీలను 100 రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, ఒక్క గుడి కట్టలేదు, బడి కట్టలేదు, పరిశ్రమలు తీసుకురాలేదు, కనీసం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ కూడా చేయని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తనను ఐదోసారి సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 5వేల మెజార్టీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో పుస్తకాన్ని ఆవిష్కరించిందని, ఆ హామీలు 100రోజుల్లో ప్రజలకు అందించాలన్నారు. రైతు బంధు, ఎరువులు, రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మోసం చేసిందన్నారు. రైతులకు వరి క్వింటాల్‌కు 500బోనస్ ఇస్తామన్న మాట అమలు చేయాలని డిమాండ్ చేశారు. నీటి కొరత ఏర్పడిందని, పశుగ్రాసం కూడా దొరకడం లేదని, రైతులను ఆదుకోవాలని కోరారు. కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఎప్పుడైనా అతని ...13లో



మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు


శాస్త్రీయ ఆలోచనల్లేని నూతన విద్యావిధానం

అమలు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

- యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి : ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్‌రావు
- టీయూలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేంద్రం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యారంగాన్ని ధ్వంసం చేస్తోందని, అందులో శాస్త్రీయ ఆలోచన లేదని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్‌రావు అన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ ఆలోచన లేని నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ శనివారం నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో మొదటి రోజు కామ్రేడ్ భారతినగర్‌లో ప్రారంభమైంది. ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన ప్రముఖులకు సంతాప తీర్మానాన్ని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్‌రావు ప్రసంగించారు. పాఠ్యపుస్తకాలలో డార్విన్ సిద్ధాంతాన్ని, భగత్ సింగ్, అంబేద్కర్‌లాంటి గొప్ప మేధావుల చరిత్రలను ...13లో


మాట్లాడుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

మరోసారి బీజేపీ గెలిస్తే రాజ్యాంగానికే ప్రమాదం

మతరాజ్య స్థాపనకు ఆ పార్టీ కుట్రలు

- ప్రజల నరనరాల్లో మత మౌఢ్యాన్ని ఎక్కించే ప్రయత్నం
- ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం
- ఎన్‌ఐఏను అడ్డంపెట్టుకుని ఉద్యమ కారులపై కేసులు
- ఇక్కడి కాంగ్రెస్ పాలనలో సైతం పౌరహక్కులపై అప్రకటిత నిషేధం
- నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి
- పౌరహక్కుల సంఘం 50వ వార్షికోత్సవ సదస్సు పిలుపు

నవతెలంగాణ - హైదరాబాద్

" దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. ప్రజల నరనరాల్లో హిందూత్వ మౌఢ్యాన్ని ఎక్కించి జాతుల మధ్య, ప్రజల మధ్య వైషమ్యాల్ని పెంచుతోంది. 2024లో ఆ పార్టీ మరోసారీ గెలిస్తే ఆర్‌ఎస్‌ఎస్ వందో వార్షికోత్సవమైన 2025 నాటికి ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు రంగం సిద్ధం చేస్తుంది. భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రశ్నించే గొంతుకలను ఎన్‌ఐఏ లాంటి దర్యాప్తు సంస్థలతో అణచి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐక్యంగా ఉద్యమించి ఇండియాను ఫాసిస్టు దేశంగా మార్చే కుట్రలను తిపికొట్టాలి" అని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. పౌరహక్కుల సంఘం 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం...ప్రజాస్వామిక హక్కులకై పోరాడుతాం" అనే నినాదంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త హర్షమందర్ మాట్లాడుతూ "ఒక ముస్లిం యువకుడు రైలు పట్టాలపై నడుచుకుంటూ పోతుంటే ఓ కానిస్టేబుల్ అతన్ని కాల్చి చంపుతాడు. ఓ ముస్లిం ...6లో

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్‌డీఎస్‌ఏ సమీక్షలు

- ఇంజినీర్లతో భేటీ
- తాత్కాలిక మరమ్మతులపైనా చర్చ
- రాహుల్ బొజ్జా సైతం హాజరు
- మాజీ ఈఎన్సీ మురళీధర్ 'ఆబ్సెంట్'
- జలసౌధలో రోజంతా మంతనాలు
- మీడియాకు 'నో' ఎంట్రీ

వివరాలు 3లో..

కరెంట్ డిమాండ్ పెరిగింది



- సరఫరాలో వెనక్కితగ్గం
- దుష్ప్రచారాలు నమ్మొద్దు
- గృహజ్యోతి నిరంతర ప్రక్రియ
- దీనికోసం ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారి నియామకం : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

వివరాలు 6లో..

సీఎంతో పలువురి భేటి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నాటక మంత్రి జమీర్ హమీద్ ఖాన్‌తో పాటు కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్ల మెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి, జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కర్, మహబూబాబాద్ బలరాంనాయక్ రేవంత్‌ను కలిశారు. తమకు పోటీ చేసే అవకాశం కల్పించినందుకు వంశీచందర్, షెట్కర్,బలరాం సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ గూటికి పలువురు బీఆర్ఎస్ నేతలు

- కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, పాలకుర్తి నియోజక వర్గాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్విని‌రెడ్డి తదితరుల సమక్షంలో ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వారికి హస్తం నేతలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ధన్యవాదాలు : ఎన్ఎమ్‌యూ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు 21శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడాన్ని ఎన్ఎమ్‌యూ స్వాగతిస్తున్నదని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ కమాల్‌రెడ్డి, ఎమ్ నరేందర్ తెలిపారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే తమ సంఘం నేతృత్వంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్, రెండు వేతన సవరణలు, రావాల్సిన బకాయిల గురించి విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. ఫిట్‌మెంట్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇతర సమస్యలు కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు.

నవీన్‌కుమార్‌రెడ్డికి బీ ఫాం అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్‌కుమార్ రెడ్డికి ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ శనివారం బీ-ఫాంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు నవీన్ ధన్యవాదాలు తెలిపారు.

కవితా... నీతులు చెప్పడం మానుకో...

- మాజీ మంత్రి పుష్ప లీల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లిక్కర్ రాణి కల్వకుంట్ల కవిత ఇప్పటికైనా నీతులు చెప్పడం మానుకోవాలని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి పుష్పలీల హెచ్చరించారు. గత పదేండ్లుగా ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్‌కు అధికారం పోయిన తర్వాత ఆమెకు ప్రజలు గుర్తుకొస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మహిళల సమానత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత ఆమెకు లేదన్నారు. ఆమె దిక్కుమాలిన సలహాలు తీసుకొనే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని చెప్పారు. జీవో నెంబర్ 3పై గత బీఆర్ఎస్ ప్రభుత్వమే హైకోర్టులో కేసు వేసిందని గుర్తు చేశారు. దానిపై శివరాత్రి రోజు దీక్ష చేయడమేంటని ప్రశ్నించారు. లిక్కర్ కేసులో తననెక్కడ అరెస్టు చేస్తారోననే భయంతోనే ఆమె ప్రజల మధ్యకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఢిల్లీ ఘటనకు ఆవాజ్ ఖండన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీలోని ఇందర్‌లోక్ ప్రాంతంలో శుక్రవారం నమాజ్ చేస్తున్న ముస్లిం యువకులను పోలీసు అధికారి కాలితో తన్నటం అత్యంత హేయమైన చర్య అని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డీ అబ్బాస్ విమర్శించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దురహంకారంగా ప్రవర్తించిన పోలిస్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పండుగ సందర్భంగా మసీదు బయట నమాజ్ చేయడం సాధారణ విషయమేనని తెలిపారు. ఈ కారణంతో ముస్లిం యువకులను ఓ పోలీసు అధికారి కాలితో తన్ని లేపి అవమానకరంగా వ్యవహరించాడని పేర్కొన్నారు. మతోన్మాద బీజేపీ పాలనలో పోలిస్ యంత్రాంగంలో నిండిన విద్వేషానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఏ మతానికి చెందిన వారైనా పండుగలు, ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో రోడ్డుపై గుమిగూడటం సహజమని పేర్కొన్నారు. కనీస మానవత్వం ఉన్న వారు ఎవరూ అలా చేయరని తెలిపారు. విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకునే దుర్బుద్ధి ఇలాంటి చర్యలకు ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు.

నీటిలో ముగ్గురు గల్లంతు.. ఇద్దరు మృతి

- వేర్వేరు చోట్ల ఘటనలు

నవతెలంగాణ-నిజామాబాద్/నందిపేట్/వర్ని(చందూర్)

ముప్కాల్‌లో ఎస్సారెస్పీ కాలువలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన మరునాడే.. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం పలుచోట్ల అలాంటి విషాదకర ఘటనలే జరిగాయి. వర్ని మండలంలో నిజాంసాగర్ కాలువలో ముగ్గురు కొట్టుకుపోయి గల్లంతు కాగా, వేర్వేరు ప్రమాదాల్లో గోదావరిలో నీటమునిగి ఇద్దరు మృతిచెందారు. నిజాంసాగర్ ప్రధాన కాలువలో ముగ్గురు గల్లంతయ్యారు. వర్ని మండలంలోని అఫందిఫారం తండాకు చెందిన నారాయణ(22) గ్రామ సమీపంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువలో ఈత కోసం వెళ్లగా.. నీటి వేగానికి కొట్టుకుపోయాడు. ఆ సమయంలో పంట కోసం పైపుల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు వచ్చిన రైతు విజయ్(50) గమనించి కాపాడటానికి వెళ్లాడు. దీంతో విజయ్ సైతం కాలువలో గల్లంత య్యాడు. ఇద్దరూ కొట్టుకుపోవడాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విజయ్‌కి భార్య కొడుకు, కూతురు ఉన్నారు. చందూర్ మండల కేంద్రానికి చెందిన విష్ణు(21) ఇద్దరు మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోని నిజాంసాగర్ కాలువ వద్దకు స్నానానికి వెళ్లారు. విష్ణు ముందుగా కాలువలోకి దిగడంతో నీటి వేగానికి కొట్టుకుపోయాడు. గమనిం చిన ఇద్దరు స్నేహితులు వెంటనే గ్రామానికెళ్లి చెప్పారు.

పుష్కర్ ఘాట్ వద్ద: మెండోరా మండలంలో గోదావరి పుష్కరఘాట్ వద్ద గల్లంతై ఒకరు మృతిచెందారు. మాక్లూర్ మండలం అడివామిడిపల్లికి చెందిన మక్కల మహేష్ శివరాత్రి పర్వదినం సందర్భంగా కుటుంబంతో కలిసి పోచంపాడ్ శివాలయానికి వచ్చారు. గోదావరి నది పుష్కరఘాట్ వద్ద స్నానం చేసే క్రమంలో మహేష్ ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు. మృతదేహాన్ని పోలీసులు వెలికి తీయించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.నందిపేట్ మండలంలోని ఉమ్మేడ ఉమామహేశ్వర ఆలయం వెనుక గోదావరి నదిలో ప్రమాదవశాత్తు జారిపడి ఓ యువకుడు మృతిచెందాడు.

ప్రజలను పక్కదారి పట్టిస్తున్న బీఆర్ఎస్

- శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో అన్నీ అబద్ధాలే
- ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కుట్ర
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఆ పార్టీ జాతీయ నాయకులు చాడవెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, బాల మల్లేశ్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమస్య రోజురోజుకు క్లిష్టంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును సందర్శించిన బీఆర్ఎస్ నేతలకు స్పష్టత లేదని విమర్శించారు. వారు ఏం మాట్లాడాలో అర్థంకాక ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని వారు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ నివేదికను నెల రోజుల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే నిపుణుల కమిటీ నివేదికను త్వరితగతిన ఇవ్వాలని కోరాలన్నారు. బీజేపీ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలవాలని ఉవ్విళ్లూరుతుందనీ, అందులో భాగంగానే ప్రధాని రాష్ట్రానికి వచ్చి హడావుడి చేశారని చెప్పారు. మోడీ కనికరం లేని రాజకీయ నాయకుడని విమర్శించారు. అధికారిక కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రధానిని పెద్దన్నగా కొనియాడితే.. మోడీ మాత్రం పార్టీ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు.

పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తారా? లేదా? అనే విషయాన్ని ఎన్నికల ముందే బీజేపీ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి పరిష్కారం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. బీఆర్ఎస్ -బీఎస్పీ పొత్తు పెట్టుకోవడం వాళ్ల వ్యక్తిగత విషయమని చెప్పారు. బీఆర్ఎస్‌లో మొన్నటికి, ఇవాళ్టికీ ఏ మార్పు వచ్చిందో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పాలంటూ చురకలంటించారు. రాష్ట్రంలో ఐదు పార్లమెంట్ స్థానాలపై కాంగ్రెస్‌కు ప్రతిపాదన పంపామని చెప్పారు. ఐదింటిలో కనీసం ఒక్కటైనా సీపీఐకి ఇచ్చి, మిత్ర ధర్మాన్ని పాటించాలని అధికార పార్టీని కోరారు. వయనాడ్‌లో రాహుల్ గాంధీ పోటీ చేయకపోవడం మంచిదని సూచించారు. చాడా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. మేడిగడ్డలో ఆరేడు పిల్లర్లు కుంగిపోయాయని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు నిజం చెప్పకుండా మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం రేవంత్ అమల్లోకి తెస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలేసుకున్న ప్రతి ఒక్కరికీ పట్టాలిచ్చే విధంగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలు గర్హనీయం : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలివ్వడాన్ని జీర్ణించుకోలేని మాజీ మంత్రి టి హరీశ్‌రావు అనుచిత వ్యాఖ్యలు గర్హనీయమని డీటీఎఫ్ విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సోమయ్య, టి లింగారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వ్యాఖ్యలను ఆయన వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు పదేండ్లపాటు ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను పెండింగ్‌లో ఉంచారని తెలిపారు. జీతాలు ఆలస్యం చేయడమే కాకుండా డీఏ, పీఆర్సీ బకాయిలు, బిల్లులు, సప్లిమెంటరీ వేతనాలు, జీపీఎఫ్ చెల్లింపులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, టీఎస్‌జీఎల్ఐ తుది చెల్లింపులు వంటివి ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతులు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం అవివేకమని తెలిపారు.

ఫిట్‌మెంట్ ఓకే...వీటి సంగతేంటి?

- ప్రభుత్వానికి టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రశ్న

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు 2017 వేతన సవరణకు సంబంధించి 21 శాతం ఫిట్‌మెంట్‌ను టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. అయితే ఆర్టీసీ కార్మికుల ఇతర డిమాండ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. కేవలం ఫిట్‌మెంట్‌తోనే సంతృప్తి చెందితే ఉపయోగం లేదనీ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికులు ఏడేండ్లుగా ఎదురు చూస్తున్న 2017 వేతనం ఒప్పందంపై ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తూ 2017 ఏప్రిల్ 1 నుంచే అమలు జరిగేలా నిర్ణయించిందనీ, కానీ పాత బకాయిలు ఇప్పుడు చెల్లించకుండా, వడ్డీలేకుండా ఉద్యోగ విరమణ సమయంలో ఇస్తామడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. దీనిపై పునరాలోచన చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని కార్మికులు కోరుకుంటుంటే, వారికంటే 28 శాతం తక్కువగా ఉండేలా ప్రకటించారనీ, కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన 30 శాతం ఫిట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆక్షేపించారు. ఇంక్రిమెంట్ రేట్లలోనూ ఎలాంటి పెరుగుదల లేదనీ, 2013 నాటి రేట్లతోనే కొనసాగాల్సి వస్తుందని వివరించారు. పదేండ్ల క్రితం నాటి అలవెన్సులతోనే బ్రతకమనడం సరైంది కాదనీ, అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 2021 వేతన ఒప్పందం పై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు. 16 శాతం మధ్యంతర భృతిని 2021 వేతన ఒప్పందం చేసేంత వరకు కొనసాగించాలని కోరారు. సర్వీస్ కండిషన్‌లు, ఉద్యోగ భద్రత పైనా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ఎన్నికల హామీ అయిన కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేతను కావాలనే వదిలేసినట్టు తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదనీ, చనిపోయిన కుటుంబాల పిల్లలకు ఇచ్చే ఉద్యోగం గతంలో మాదిరి రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలన్న కార్మికుల కోర్కెను కూడా పట్టించుకోలేదని అన్నారు. సీసీఎస్, పీఎఫ్ ట్రస్టులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలనే కోర్కెనూ మన్నించలేదని గుర్తుచేశారు. ఈ సమస్యలపై కార్మిక సంఘాలతో చర్చించి, నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీల అమలు

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే లోక్‌సభ ఎలక్షన్లలో ఆ పార్టీని ఓడించాల్సిందేనని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలంటూ జహీరాబాద్‌కు చెందిన పలువురు మున్నూరుకాపు నేతలు హరీశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఏ ఒక్క రోజు కూడా కరెంటు కోతల్లేవని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు గ్రామాల్లో విద్యుత్ కోతలు షురూ అయ్యాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 13 హామీలను అమలు చేస్తాం.. రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నమ్మబలికిందని విమర్శించారు. కానీ అవేవీ ఇప్పటి వరకూ అమలు కాలేదని వాపోయారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కరెంటు కోతలు మరింత ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. అందువల్ల ఆ పార్టీని ఎంపీ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు గాలికే...

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికి కొట్టుకుపోయాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ చైర్మెన్ దేవీ ప్రసాద్ తదితరులతో కలిసి పాతూరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 17 నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆ పార్టీ నెరవేర్చ లేకపోయిందని అన్నారు. ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రతీ నెలా ఒకటో తారీఖును వేతనాలేస్తున్నామని చెబుతున్నా... అవి అందరికీ రావటం లేదని తెలిపారు. వీటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. ఈ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశాయి. .ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు చర్చకు రానున్నట్టు వారు తెలిపారు. రెండేండ్లుగా డీఏలు ఇవ్వకపోవటంతో వారిలో పెరిగిన అసంతృప్తి గురించి ప్రభుత్వానికి వివరించనున్నట్టు వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరించిన విధానాల వల్లే ఆ ప్రభుత్వం అధికారం కోల్పోయిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, పెండింగ్ బిల్లులు, కేజీబీవీ ఉద్యోగులకు ఎంటీఎస్ తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్టు వారు పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల ను వెంటనే వారి స్వస్థలాలకు పంపే విధంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేయనున్నట్టు వారు తెలిపారు.



జాతీయ మహిళా దినోత్సవం..!

ఆరెస్టీ

ఘటన నిన్నగాక మొన్నటిదే. ఎవరి భార్యల ఫొటోలు వాళ్ల, వాళ్ల జేబులకి పెట్టుకుని మగధీరులందరూ సందడిగా తిరుగుతున్నారు. పెద్దపెద్ద కవులు, సినీ గేయ రచయితలు ఆ ఒక్క రోజుకీ మందుకి సెలవు ఇచ్చారు. కాని ధైర్యంగా సీసాలు మాత్రం వాళ్ళావిడ బట్టల బీరువాల్లోనే 'దాచుకున్నారు'. కొంత మంది త్రివర్ణ పతాకంలో అశోకుడి చక్రం ప్లేస్‌లో వారి, వారి పెళ్ళాల ఫొటోలు ప్రింట్ చేయించి ఇళ్ళ ముందు ఎగరేశారు. ఆ టెక్నాలజీ ఈ మధ్యనే గుజరాతీ సేట్ గులాబ్ చంద్ దారూ వాలా చైనా నుండి దిగుమతి చేసుకుని పన్లోపనిగా కోట్లు పిండుకుంటున్నాడు.



మురికివాడల జనం ఎలానూ ఆ పని చేయలేరు కాబట్టి కొందరు 'కషాయం' పార్టీ నేతలు రెండోదో, మూడోదో పెళ్ళాల ఫొటోలు ప్రింట్ చేసి ఇచ్చి. దాన్ని మర్నాడే తాగాలన్న ఒట్టేయించుకుని బస్తీకి ఇన్ని చొప్పున మందు సీసాలిచ్చి పండగ చేసుకోమన్నారు. కళ్ళకు గంతలు కట్టుకుని, నోట్లో పాలపీకలు పెట్టుకున్న మీడియా విలేకర్లు, ఫొటోగ్రాఫర్లు నగరమంతా కలియతిరిగి "ఆనందోత్సాహాలతో జాతీయ మహిళా దినం వేడుకలు" అన్న బ్యానర్లు తయారు చేసుకున్నారు.

గిరీశం వంటి సంఘ సంస్కర్తను ఆహ్వానించి మాదాపూర్‌లో 'జాతీయ మహిళా దినోత్సవాన్ని హాల్స్ దొరకకపోయే సరికి ఒక పెద్ద టెంట్ వేసి ఏర్పాటు చేశారు. దాన్ని వీలైనంత చల్లగా చేశారు. ఏసీ కార్లు లోపలే ఆగే ఏర్పాట్లు చేసి ఏ ఒక్క 'బుగ్గ మీదీ గులాబీ రంగు' పిసిరంత తగ్గకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చుట్టూ ఎయిర్‌కూలర్స్‌తో పాటు, కొన్ని వాటర్ కూలర్స్ కూడా పెట్టి దాన్లో గులాబీసెంట్ కుమ్మరించేందుకు కొన్ని మురికివాడల నుండి 'పరిచారిక'ల్ని రిక్రూట్ చేసుకున్నారు. వారికి ఒక్కో బక్కెట్ నీళ్లు, ఒక్కో లక్స్ సబ్బు ఇచ్చి స్నానాలు చేయించారు. ఉన్నంతలో బిగుతైన బట్టలిచ్చి కట్టుకొమ్మన్నారు.

బెంజికార్లు, ఆడీలు, బీఎండబ్ల్యూలు ఒక్కొక్కటిగా వస్తున్నాయి. దాదాపు యాభై మంది రంభ, ఊరువసి, మేనకల్లాంటి వారు దిగి ఎవరి పేర్లున్న చోట వారు కూచున్నారు. ఒక అతిలోక సుందరి వయ్యారం వొలక బోస్తూ గిరీశానికి తన వామ హస్తాన్నందించి కుడి చేత్తో వేదిక మీది సీటు చూపిస్తూ తోడ్కోని పోయింది.

గిరీశం : (మైక్ ముందుకెళ్ళి, గొంతు సవరించుకుని) నేటి 'జాతీయ మహిళా దినోత్సవానికి ఇందరు సుందరాంగనులు నన్నాహ్వానించినందుకు ధన్యవాదాలు. ఆకాశంలో సగాన్ని తుంపో, దింపో మీకివ్వలేకపోయినా మీ కోసం పెట్టిన 'దినం' ఈ ఏడాది శివరాత్రి పర్వదినంతో కలిసే వచ్చేట్టు చేయడం చిన్న విషయం కాదు. ఈ సందర్భంగా మనం భారత ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నాం. చప్పట్లు మారు మోగాయి.(గిరీశం కళ్ళలోంచి ఆనంద భాష్పాలు నయాగారా ఫాల్స్‌లా ఎగిసిపడ్డాయి) స్వాముల కార్యంతో స్వకార్యాన్ని ముడేయడంలో మన దేశం సంపాదించిన ఎక్స్‌పర్టీస్ ఎక్కడా చూడం. గతంలో ఐశ్వర్యారాయో, సుస్మితాసేనో ప్రపంచ సుందరి కిరీటం ధరించగానే మన దేశంలో కాస్మొటిక్స్ వ్యాపారం వేలకోట్ల రూపాయలు పెరిగిందట. ఆ మాట నేను 'ఫెమినా'లో చదివాను. 'జాతీయ' మేకప్ సామాగ్రి దినోత్సవం అని పెడితే మ్యాక్ కాస్మొటిక్స్, చార్లొట్టీటిల్బురీ వంటివి మన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, మణికొండ బజార్లన్నీ నిండిపోయి కళకళ్ళాడతాయనే నమ్మకం. ఇక బట్టలు ఒద్దిగ్గా వేసుకునే మీబోంట్ల వల్ల బట్టల మిల్లులకు పెద్దగా ఏమీ ఉపయోగముండదు.

మీ కోసం ముగ్గుల పోటీలు దేశంలో జరిగేలా చూద్దామంటే నడుములు పట్టేసి ఇబ్బంది పడ్తారాయే. ఈ శుభదినాన 'ఫ్యాషన్ షో'లు జరిపితే బాగుంటుందని నేను బలంగా అభిప్రాయపడ్తున్నాను. ఇందాకటి కంటే చప్పట్లు గట్టిగా మోగాయి. అలనాడు క్రికెట్ స్టేడియంలోకి పరిగెత్తి బ్రిజేష్‌పటేల్‌ని ముద్దాడిన భామలాగా ఒక అందాల భరిణ వేదికపై కొచ్చి తన బుగ్గనో ముద్దు పడేసి చక్కాపోయింది. గాంధీ మహాత్ముడు గుర్తొచ్చినా అది సమయం కాదులే అని రెండో చెంప చూపించకుండా నిగ్రహించుకున్నాడు గిరీశం.

(ఎలాగో అలా లోనికి దూసుకొచ్చిన)

మధురవాణి : ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవ మటగా?! అని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తింది.

గిరీశం : (అది లోపలికి ఎలా వచ్చిందోనన్న ఆలోచనకంటే పూటకూళ్లమ్మని కూడా తెచ్చిందేమో అనుకుంటూ నెత్తి తడిమి చూసుకున్నాడు) ఎవరు చెప్పారు నీకు? ఇక్ష్వాకుల కాలం నుండీ స్త్రీలకు సమాన అవకాశాలిస్తున్న దేశం మనది. సీతలు, సావిత్రులు పుట్టిన దేశంలో... అని కొద్దిగా గ్యాపిచ్చి మధురవాణి వైపు కొంటెగా చూశాడు గిరీశం.

మధురవాణి : మధురవాణి లాంటి 'సాను'లు కూడా ఉండటమేంటనేగా మీ ప్రశ్న. ఒకానొకరి అవసరాలు తీర్చేందుకు మమ్మల్ని రూపొందించిందీ సమాజం. సీతమ్మవారు ఒకసారి నిప్పుల్లో స్నానం చేసి వచ్చిన తర్వాత ఎవడో ఒక పిచ్చిగాడిద ఏదో అన్నాడని మళ్లీ అడువుల్లోకి నెట్టేయడం సరైందేనా? ఇదేనా మీ సమన్యాయం?

గిరీశం : పెళ్ళాం వెళ్ళిపోయిందని ఏడుస్తూ కూచోనివాడే దేవుడు. 140 కోట్ల భారతీయుల్లో సంసార బంధనాలు తెంచేసుకుని దేశం కోసం పనిచేసే ఒకే ఒక వ్యక్తి ఉన్నాడు తెలుసా నీకూ?


మధురవాణి : ఆడవాళ్ళ సమానహక్కుల గురించి నేనడిగేది, మీ ఒకేఒక్కడి గురించి కాదు.


గిరీశం : ఇక ఇది వది లేలా లేదను కుని, సుందరీమణులందరికీ ధన్యవాదాలు, మీ 'ఫ్యాషన్ షో' రోజు కలుద్దాం! బై! అనుకుంటూ వేదిక దిగిపోయాడు.

స్వతంత్ర, సోషల్ మీడియాపై ఆంక్షలు
భారత్‌లో పరిస్థితిపై వీ-డెమ్ నివేదిక

ప్రజాస్వామ్యం నాస్తి... నియంతృత్వం జాస్తి

- భావ ప్రకటనా స్వేచ్ఛకు ఆటంకం
- మైనారిటీల హక్కులకూ విఘాతం





న్యూఢిల్లీ : భారత్‌లో ప్రజాస్వామ్యం అనేదే లేదని, అక్కడ నియంతృత్వం ప్రబలిందని 'వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ' (వీ-డెమ్) సంస్థ తేల్చి చెప్పింది. ఈ సంస్థ 179 దేశాలలో ప్రజాస్వామ్యం తీరుతెన్నులను పరిశీలించి మన దేశానికి 104వ ర్యాంక్ ఇచ్చింది. నైగర్, ఐవరీ కోస్ట్ దేశాల మధ్య భారత్‌కు స్థానం కల్పించింది. ప్రపంచంలో నియంతృత్వ పాలన అధికంగా కొనసాగుతున్న పది దేశాల్లో భారత్ కూడా ఉన్నదని స్పష్టం చేసింది. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగినప్పటికీ నియంతృత్వ పాలన నడుస్తోందని, అక్కడి సంస్థలు పాలకుల కనుసన్నల్లో పనిచేస్తున్నాయని తెలిపింది. 2018లో ప్రారంభమైన ఈ తరహా పరిపాలన 2023లో కూడా కొనసాగిందని ఎత్తిచూపింది. వాస్తవానికి 2013 నుండే ఈ పోకడలు కన్పిస్తున్నాయని తెలియజేసింది. నివేదికలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

1975లో దేశంలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ఉన్నదో ఇప్పుడు అదే స్థాయికి దిగజారింది. ఇకపై భారత్‌ను ప్రజాస్వామిక దేశం అని ఎంతమాత్రం పిలవలేము. ప్రపంచంలో 42 దేశాల్లో నియంతృత్వ పాలన కొనసాగుతోంది. ఆయా దేశాల్లో 2.8 బిలియన్ల మంది... అంటే ప్రపంచ జనాభాలో 35 శాతం మంది ప్రజలు అణచివేతకు గురవుతున్నారు. ప్రపంచ జనాభాలో భారత్ వాటా 18 శాతం. నియంతృత్వ దేశాల్లో నివసిస్తున్న జనాభాలో సగం మంది మన దేశంలోనే ఉన్నారు.

పడిపోతున్న సూచిక

దక్షిణాసియాలో సగటు జీవుల ఉదార ప్రజా స్వామ్య స్థాయి 1975 నాటి స్థాయికి పడిపోయింది. అది వియత్నాం యుద్ధం ముగిసిన కాలం. భారత్‌లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ప్రస్తుతం ఉదార ప్రజాస్వామ్య సూచికలో భారత్ స్థానం 104. దాని స్కోరు 0.28. ఎన్నికైన ప్రభుత్వాల పరిపాలనకు సంబంధించిన ప్రజాస్వామ్య సూచికలో భారత్ ర్యాంక్ 110. ఈ విషయంలో దాని స్కోరు దారుణంగా ఉంది. దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే పరిస్థితి లేదు. భావ ప్రకటనా స్వేచ్ఛ కనుమరుగవుతోంది. ప్రపంచంలో భారత్ సహా 18 దేశాల్లో ఈ పరిస్థితి కన్పిస్తోంది. ఈయూ సభ్య దేశమైన హంగరీ, ఫిలిప్పీన్స్‌లోనూ ఇదే పరిస్థితి.

2008 నుంచే మొదలు

భారత్‌లో 2008 నుండే నియంతృత్వ పోకడలు కన్పించడం మొదలైంది. భావ ప్రకటనా స్వేచ్ఛకు క్రమేపీ విఘాతం ఏర్పడింది. స్వతంత్ర మీడియా, సామాజిక మాధ్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే పాత్రికేయులపై వేధింపులు పెరిగిపోతున్నాయి. పౌర సమాజంపై కూడా దాడులు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని హిందూ జాతీయతావాద బీజేపీ ప్రభుత్వం విమర్శకుల నోరు మూయించేందుకు వారిపై రాజద్రోహం, ఉగ్రవాదం వంటి కేసులు పెడుతోంది. పరువునష్టం దావాలు వేస్తోంది. 2019లో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని (ఉపా) సవరించడం ద్వారా లౌకికవాదానికి కట్టుబడిన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోంది.

అంతంలేని ఆంక్షలు

దేశంలో మత స్వేచ్ఛ కనుమరుగైంది. మోడీ ప్రభుత్వం మత స్వేచ్ఛ హక్కుల్ని అణచివేస్తోంది. రాజకీయ ప్రత్యర్థులను, ప్రభుత్వ విధానాలను విమర్శించే వారిని భయపెడుతోంది. విద్యా రంగంలో సైతం అసమ్మతి నోటికి తాళం వేస్తోంది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడంలో, ప్రజలకు సకాలంలో సమాచారాన్ని చేరవేయడంలో, పౌర సమాజానికి అండదండలు అందించడంలో తన వంతు పాత్ర నిర్వహిస్తున్న మీడియాపై కూడా ప్రభుత్వం కక్ష కట్టింది. మీడియాపై ఆంక్షలు విధించడంలో ఎల్ సాల్వెడార్, భారత్, మారిషస్ అగ్ర స్థానంలో ఉన్నాయి. ఇంటర్నెట్ స్వేచ్ఛ విషయంలో కూడా ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తోంది. ప్రపంచంలో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపివేస్తున్న దేశాల్లో భారత్ ముందుంది. సామాజిక మాధ్యమాలపై కూడా ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తోంది. రైతుల నిరసనలు, ఛలో ఢిల్లీ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో వార్తలు రాకుండా ఆంక్షలు విధించిందని వీ-డెమ్ నివేదిక వేలెత్తి చూపింది.

అన్ని సూచికలూ అంతే

ఇక ప్రజలు, మైనారిటీల హక్కుల పరిరక్షణ విషయంలో భారత్ స్థానం 92. ఇక్కడ కూడా మన స్కోరు ఘోరంగానే ఉంది. ప్రభుత్వ, మెజారిటీ ప్రజల దౌర్జన్యాల నడుమ మైనారిటీల హక్కులు మంటగలుస్తున్నాయి. దేశ రాజకీయ రంగంలో అన్ని సామాజిక గ్రూపులకు సమాన హక్కులు లభిస్తున్నాయా అంటే అదీ లేదు. ఈ విషయంలో మన స్థానం 137. అట్టడుగున ఉన్న 45 దేశాల్లో భారత్ కూడా ఉంది. రాజకీయ ప్రక్రియల్లో పౌరులందరూ క్రియాశీలకంగా పనిచేస్తున్న దాఖలాలు కూడా కన్పించడం లేదు. ఈ సూచికలో భారత్ స్థానం 103. ఇది క్రమేపీ పడిపోతుండడం గమనార్హం.

ఏ ప్రజాస్వామిక వ్యవస్థలో అయినా సంప్రదింపుల ప్రక్రియకు ప్రాధాన్యత ఉంటుంది. సంప్రదింపుల్లో ఏకాభిప్రాయం సాధించిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయంలో భారత్ ర్యాంక్ 101. మన దేశంలో ప్రభుత్వం సంప్రదింపులకు తావు లేకుండా చేసింది. అన్ని వ్యవహారాలు పాలకుల అభీష్టం మేరకే జరిగిపోతున్నాయి. అందుకే సూచికలో మన స్థానం దిగజారిపోయింది.

దక్షిణ, మధ్య ఆసియాలో...

ప్రపంచంలో దక్షిణ, మధ్య ఆసియా ప్రాంతాల్లోనే ఎక్కువగా నియంతృత్వ పాలనలు నడుస్తున్నాయి. భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, కజక్‌స్థాన్, ఆఫ్ఘనిస్తాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లో నివసిస్తున్న ప్రజల్లో ప్రతి పది మందిలో తొమ్మిది మంది నియంతృత్వ పాలన కింద నలిగిపోతున్నారు.

వెంకటేశ్వర్‌రావు జీవితం ఆదర్శప్రాయం

- సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి
- సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య





గచ్చిబౌలిలో వెంకటేశ్వర్‌రావు 90వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మియాపూర్

సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి వెంకటేశ్వర్‌రావు జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్‌రావు 90వ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా 'మహిళా చైతన్యంపై మాట్లాడుదాం రండి' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో, సీఐటీయూ యూనియన్ నిర్మించడంలో వెంకటేశ్వర్ రావు కృషి మరువలేనిదని చెప్పారు. నిరంతరం కార్యకర్తల కోసం ఆలోచించే వారని గుర్తు చేశారు. తాను కమ్యూనిస్టుగా ఉండటమే కాదని తన కుటుంబ సభ్యులందరినీ ఆ పద్దతుల్లోనే పెంచారని తెలిపారు. వెంకటేశ్వర్‌రావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

పురుషాధిక్య సమాజంలో మహిళలు అన్నిరంగాల్లోనూ వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల హక్కుల కోసం పురుషులను చైతన్యం చేయడం సమాజం ముందున్న ప్రధాన కర్తవ్యమని చెప్పారు. మనిషి ఎన్ని సంవత్సరాలు జీవించామనేది కాదని ఎలా జీవించామనేది ముఖ్యమని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహిళల భాగస్వామ్యాన్ని పోరాటాల్లోకి తెచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యులు అవయవదానం చేస్తూ అమ్మ నేత్ర అవయవ, శరీర దాన ట్రస్టుకు పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి, డి.జి.నర్సింహారావు, వెంకటేశ్వర్ రావు కుమార్తెలు పి.జానిలా, పి.సుశీల, అల్లుడు అశోక్‌కుమార్, అమ్మ నేత్ర అవయవ, శరీరదాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వరలింగం, యూటీఎఫ్ సీనియర్ నాయకులు నరహరి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్‌రావు, నాయకులు ఆశాలత, రమ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా

అమలు చేయాలి

- ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలి
- సీఎంకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి అయన బహిరంగ లేఖ రాశారు. మీతో సహా ఉప ముఖ్యమంత్రి, మంత్రులందరూ ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేస్తామనీ, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయమని ఎన్నికల ముందిచ్చిన హామీకి కట్టుబడి ప్లాట్లను క్రమబద్ధీకరించాలని కోరారు. ఎల్‌ఆర్‌ఎస్ అంటే ప్రజల సొమ్ము దోచుకోవడమే నన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అదే ప్రజల నుంచి ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై కోర్టులో కేసు వేసిన మంత్రి కోమటిరెడ్డి ప్రజలకు సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎలాంటి చార్జీలు లేకుండా రెగ్యులరైజ్ చేయా లనే డిమాండ్‌తో ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజక వర్గ కేంద్రాల్లో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన చేపట్టి వినతి పత్రాలు అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేఖలో కేటీఆర్ విజ్ఞప్తి చేశారు

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్‌డీఎస్‌ఏ సమీక్షలు

ఇంజినీర్లతో భేటీ
తాత్కాలిక మరమ్మతులపైనా చర్చ

- రాహుల్ బొజ్జా సైతం హాజరు మాజీ ఈఎన్సీ మురళీధర్ 'ఆబ్సెంట్'
- జలసౌధలో రోజంతా మంతనాలు మీడియాకు 'నో' ఎంట్రీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఏ) బృందం శనివారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్షలు నిర్వహించింది. పరపాలనా సంబంధిత అధికారులు, మేడిగడ్డ బ్యారేజీ పనుల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్పంచుకున్న వారంతా హాజరయ్యారు. ఎన్‌డీఎస్‌ఏ నియమిత నిపుణల కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ దాదాపు 100 మంది ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సిబ్బందితో జలసౌధలో భేటీ అయ్యారు. ఆయా అంశాలపై వారి నుంచి సమాచారం సేకరించారు. కొంత మంది ఇంజినీర్లతో విచారించే పద్దతిలో మాట్లాడినట్టు తెలిసింది. ఇంకొందరిని కాస్త గట్టిగానే మందలిచ్చినట్టు సమాచారం. పర్యటనకు రాకముందే 19 అంశాలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని అడిగిన కమిటీ చైర్మెన్, సభ్యులు విషయం విదితమే. ఉదయం జలసౌధకు చేరుకున్న ఆరుగురు సభ్యుల నిపుణుల కమిటీ తొలుత తెలంగాణ సాగునీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో భేటీ అయింది. తర్వాత ఈఎన్సీలు ఒక్కొక్కరితో చర్చించారు.

అయితే ఈ కీలక సమావేశానికి తప్పక హారు కావాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పాల్పంచుకున్న ప్రతి ఇంజినీర్‌ను ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్సీ జనరల్‌గా వ్యవహరించిన సి.మురళీధర్‌రావుకు సైతం సమాచారం పంపారు. అయితే ఆయన సర్కారు ఆదేశాలను పట్టించుకోలేదు. సమావేశానికి హాజరు కాలేదు. దీంతో ఈ గైర్హాజరీ అంశం జలసౌధలో హాట్‌టాపిక్ మారింది. ఇంజిరింగ్ శాఖ బాధ్యులతో నిర్మాణ కంపెనీ ఎల్ అండ్ టీ చెందిన 20 మందిని పిలిచారు. సుమారు 50 మంది ప్రభుత్వ ఇంజినీర్లు సైతం వచ్చారు. ఇతరులతో కలిపి మొత్తం 100 మంది వరకు ఈ భేటీలో పాల్గొన్నారు.

డ్యామేజీ ఎలా జరిగింది ?

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటుకు కారణాలు, లోపాలను తేల్చేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఏ) గత నాలుగురోజులు క్షేత్రస్థాయిలో పర్యటించింది. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించింది. రెండోరోజు అన్నారం, సుందిళ్ల బ్యారేజీ ప్రాంతాల్లో తిరిగింది. అన్నారం సరస్వతీ బ్యారేజ్‌లో బుంగలను చూసింది. తర్వాత బ్యారేజీ ఐదో బ్లాక్‌లోని 38వ పియర్ డౌన్ స్ట్రీమ్ 'వెంట్'ను స్థానిక అధికారులతో కలిసి సందర్శించింది. ఆయా బ్యారేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్ర అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాదాపు మూడు గంటలపాటు బ్యారేజీపై తిరిగి వివరాలు సేకరించారు. కాపర్‌డ్యామ్ ద్వారా కిందకు వెళ్లారు. ఏడవ బ్లాక్‌లో 18, 19, 20, 21 పిల్లర్లను తనిఖీ చేశారు. బ్యారేజీలోని ఏనిమిది బ్లాకులను దశలవారీగా పరిశీలించి, పూర్తిగా వీడియో, ఫోటోగ్రఫీ నిర్వహించారు. ఒక రోజంతా మేడిగడ్డ బ్యారేజీ వద్దే వివరాలు సేకరించిన నిపుణుల కమిటీ, బ్యారేజీ అప్‌స్ట్రీమ్, డైన్‌స్ట్రీమ్ వైపు విచారణ చేశారు. ప్రధానంగా 20వ పిల్లర్ కుంగుబాటుపై లోతుగా అధ్యయనం చేశారు. పగుళ్ల కొలతలను రికార్డు చేసిన నిపుణులు, డ్యామేజ్‌కు ముందు డ్యామేజ్‌కు తర్వాత తీసుకున్న చర్యలపై ఇంజినీరింగ్ అధికారులకు పలు ప్రశ్నలు సంధించారు. వర్షాకాలంలోపు తాత్కాలిక మరమ్మతులు చేయాల్సి ఉంటుందని ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు ఇంజిర్లకు సూచించినట్టు తెలిసింది. ఇప్పటికిప్పుడు ఏంచేయాలనే విషయమై ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేసిన ఇంజినీర్లతో చర్చించారు.

జలసౌధలో మీడియాకు నో 'ఎంట్రీ'

ఎన్‌డీఎస్‌ఏ నియమిత నిపుణల కమిటీ జలసౌథలో నిర్మాణ కంపెనీ అధికారులు, సాగునీటి శాఖ ఇంజినీర్లతో ఇన్‌కెమెరా సమావేశం నిర్వహించారు. రహస్యంగా భేటీలో అయ్యింది. జలసౌధలోకి మీడియాను అనుమతించలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సమీక్ష జరిగింది. లేఖ ద్వారా అడిగిన 19 అంశాలపై రాహుల్ బొజ్జా, ఈఎన్సీ జనరల్ బి.అనిల్‌కుమార్‌తో చర్చించినట్టు చెప్పారు. తొలిరోజు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయిన చంద్రశేఖర్ అయ్యర్ బృందం , అనంతరం రెండు రోజులు ఫీల్డ్‌లో పర్యటించింది. నాలుగో రోజున ఇంజినీర్లతో సమావేశమై ప్రాజెక్టు పూర్వాపరాలు అధ్యయనం చేసింది. ప్రాథమిక నివేదికను నెలరోజుల్లో, పూర్తిస్థాయి నివేదికను నాలుగు నెలల్లో ఇస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. పార్లమెంటు ఎన్నికల తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.





మత విద్వేషాలను ప్రోత్సహించొద్దు

- దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయొద్దు మైనారిటీల హక్కులు పరిరక్షించండి
- మోడీ ప్రభుత్వానికి ఐరాస మానవ హక్కుల నిపుణుల వినతి

న్యూఢిల్లీ : మత విద్వేషాలను ప్రోత్సహించవద్దని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వివక్షకు తావివ్వవద్దని, హింసను ప్రేరేపించవద్దని సూచించారు. మత మార్పిడుల నిరోధక చట్టాన్ని రద్దు చేసి మైనారిటీల మత స్వేచ్ఛను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఐరాస ప్రత్యేక పాత్రికేయులు, స్వతంత్ర నిపుణులు, కార్యాచరణ బృందాల ప్రతినిధులు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. వివక్షకు తావులేని చట్టాలను రూపొందించాలని ఆ ప్రకటనలో వారు ప్రభుత్వాన్ని కోరారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని, మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అడ్డుకోవాలని, బాధితులకు అండగా నిలవాలని సూచించారు. మైనారిటీల నివాసాల కూల్చివేతలను నిలువరించి, అందుకు పాల్పడిన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పేరిట ప్రజలను బలవంతంగా నిర్వాసితులను చేస్తున్నారని అంటూ దీనికి అడ్డుకట్ట వేయాలని తెలిపారు. అసోంలో బెంగాలీ సంతతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పౌర సమాజ కార్యకర్తలు, బృందాలకు వ్యతిరేకంగా ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఐరాస మానవ హక్కుల నిపుణులు తమ ప్రకటనలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పౌర సమాజం స్వేచ్ఛగా తన కార్యకలా పాలు నిర్వహించుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. పక్షపాతపూరితమైన ఉద్దేశాల కోసం అధి కారిక వనరులను దుర్వి యోగం చేయ కుండా అడ్డుకోవాలని, సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపా తంగా జరిగేలా చూడా లని, అందుకు అనువైన వాతావరణం కల్పిం చాలని సూచించారు. నిపుణుల బృందం సిఫారసు చేసే చర్యల అమలుకు ఐరాస కార్యాచరణ బృందంతో సహకరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

సంపాదకీయం

'పెండ్లంటే నూరేళ్ళ పంట, అది పండాలీ కోరుకున్న వారి ఇంట' అని ముచ్చటగా పాడుకుంటాం. అంతేకాదు పెళ్లంటే సందళ్లు, తప్పెట్లు, తాళాలు, తలంబ్రాలు, మూడేముళ్ళు, ఏడే అడుగులూ'.... అనీ ఆనందపడతాం. యుక్త వయసొచ్చాక ఒక్కరున్న వాళ్లు, ఇద్దరుగా జతకట్టే సందర్భాన్ని బంధువులకు, ఇరుగు పొరుగుకూ ఎరుకపరచటం పెండ్లిసందడిలోని అసలు విషయమని మనందరికీ తెలుసు. పెండ్లి సరే, ఇప్పుడు పెండ్లికి ముందరి వేడుకలు... ప్రీ వెడ్డింగ్ వేడుకలు విపరీతంగా పెరిగిపోయాయి. పాతకాలంలో పెండ్లిళ్ళ వారం పాటు జరిగేవని అంటారు. ఇప్పుడు పెండ్లికి ముందు జరిగేవి వారం పాటు జరుగుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని పెండ్లితంతు మన దేశంలో మరీ ఎక్కువ. పెండ్లికి పెట్టే ఖర్చూ, సమయమూ మరింత ఎక్కువ. ఇదొక వేలం వెర్రిలా సాగుతున్నది. డబ్బున్న వాళ్లు పెట్టుకుంటారు సరే. వాళ్లను చూసి, పులిని చూసి నక్కలు వాతలు పెట్టుకున్నట్టు, సామాన్య మధ్యతరగతీ గతి తప్పుతున్నది. దేశంలోని అశేష సామాన్య జనం ఆడపిల్లలకు పెండ్లిళ్ళు చేయాలంటే తలప్రాణం తోకకొస్తుంది. తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధులయిన గురజాడ కన్యాశుల్కం నాటకంలో పెండ్లి వ్యవహారమే ప్రధానాంశంగా సామాజిక రుగ్మతల్ని బయటపెట్టారు. అదే విధంగా కాళ్లకూరి నారాయణరావూ 'వరవిక్రయం' నాటకంలో ఆడపిల్ల తల్లిదండ్రుల కష్టాల్ని వ్యంగ్యంగా చిత్రించారు.



పెండ్లికి ముందటి వేడుక కథ

ఇక ఈ వేడుక కోసమే, జామ్‌నగర్‌లోని చిన్న విమానాశ్రయం, పది రోజుల కోసం అంతర్జాతీయ విమానాశ్రయంగా మారిపోయింది. ప్రభుత్వమే ఎయిర్‌పోర్టును విస్తరించింది. సిబ్బందినీ రెట్టింపుచేసింది. కస్టమ్, ఇమ్మిగ్రేషన్ సదుపాయాలనూ చకచకా కల్పించేసింది. ఎందుకంటే అంబానీలు, ఆదానీలు సంపద సృష్టికర్తలు అని ప్రభుత్వం ప్రగాఢంగా విశ్వసిస్తున్నది. వారికి ఆ మాత్రం సేవ చేయాలి కదా!

ఇవన్నీ పెండ్లిగురించే, ఇక పెండ్లికి ముందరి హంగామాల గురించి ఇప్పుడు దేశంలోనే పెద్ద చర్చ జరుగుతోంది. మన దేశంలోనే కాదు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముఖేష్ అంబానీ, నీతా అంబానీల పుత్రుడు అనంత్ అంబానీకి, ప్రముఖ పారిశ్రామికవేత్త కూతురు రాధికా మార్చంట్‌కు పెండ్లి నిశ్చయమైంది. వారి ప్రీ వెడ్డింగ్ వేడుక వారి స్వరాష్ట్రంలోని జామ్ నగర్‌లో అంగరంగ వైభవంగా మొన్ననే జరిగింది. అయితే మనకేంటి? అదో ప్రయివేటు కార్యక్రమం కదా! అని మీరు వెంటనే కొట్టి పారేస్తారు. నిజమే, కానీ దేశ ప్రజలు కొద్దిగానైనా ఆలోచించాల్సిన విషయాలు ఇందులోనూ ఉన్నాయి.

ఎందుకంటే మన ఘనత వహించిన మీడియా అంతా ఆ వేడుక అంశాలకు వేదికగా మారిపోయింది మరి! మారదా... సినిమా సెలెబ్రిటీలు, ప్రపంచ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, రాజకీయులు, బిగ్‌బుల్స్, బిగ్‌బాస్‌లు అందరూ క్యూలు కట్టారు ఆ వేడుకకు. ఆవేడుక ఆనందాన్ని చూడకపోతే ఈ కండ్లకు అర్థమేముంది చెప్పండి! ఆరుగాలం చెమటోడ్చి ప్రజలకు అన్నం పెడుతున్న రైతులు, ఢిల్లీ వీధుల్లో మద్దతు ధరకోసం ఆందోళన చేస్తున్నది అలగా జనంగా కనిపించారు గనుక మీడియా వాళ్ల జీవితాలను పెద్దగా చూపెట్టలేకపోయిందని సరిపెట్టుకోవాలి మనం! ఇంకేం చేయగలం చెప్పండి ... మీడియా సంస్థలన్నీ కుబేరుల సొంతమయ్యాక!

ఇక ఈ వేడుక కోసమే, జామ్‌నగర్‌లోని చిన్న విమానాశ్రయం, పది రోజుల కోసం అంతర్జాతీయ విమానాశ్రయంగా మారిపోయింది. ప్రభుత్వమే ఎయిర్‌పోర్టును విస్తరించింది. సిబ్బందినీ రెట్టింపుచేసింది. కస్టమ్, ఇమ్మిగ్రేషన్ సదుపాయాలనూ చకచకా కల్పించేసింది. ఎందుకంటే అంబానీలు, ఆదానీలు సంపద సృష్టికర్తలు అని ప్రభుత్వం ప్రగాఢంగా విశ్వసిస్తున్నది. వారికి ఆ మాత్రం సేవ చేయాలి కదా! మరీ ముఖ్యంగా ఎన్నికలూ రాబోతున్న తరుణంలో ఆ మాత్రం ఇచ్చిపుచ్చు కోవడాలుంటాయి. ఇప్పటికీ ప్రజలంతా కలిసి ఎన్నుకున్న మన ప్రభుత్వం, వాళ్లకు నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, కమ్యూనికేషన్ వ్యవస్థనూ ధారాదత్తం చేసేస్తూనే ఉంది. లక్షల కోట్ల రూపాయల ఆదాయం వాళ్లకు సమకూరుస్తూనే ఉంది. ఎన్నికల బాండ్లు కొనటాన్ని సుప్రీంకోర్టు తప్పని తేల్చింది కానీ, లేకుంటే అధికార పార్టీకి వేలకోట్ల బలం పెరిగేదే...ఇప్పటికి మాత్రం ఏమయిందిలే!

ఇక రెండో విషయమేమంటే, ఈ వేడుక సందర్భంగా, దారిద్ర్యమూ, ఆకలి దేశంలో పెరిగిందని సర్వేలు వెల్లడిస్తున్న తరుణంలోనే పోగుపడ్డ సంపదలోంచి వన్యప్రాణుల సంరక్షణ, కారుణ్యతలను చాటుకునే ఒక ప్రయివేటు జూను ఏనుగుల కోసం ఏర్పాటు చేస్తున్నట్టు పెండ్లికొడుకు ప్రకటించాడు. దానిని 'రాధాకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్టు' నిర్వహిస్తుంది. ఇప్పటికే 200 ఏనుగులు ఇందులో ఉన్నాయట. ఏనుగుల కొనుగోలుకు, అమ్మకాలకూ ప్రయివేటు వారికి అనుమతినిస్తూ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని మన ప్రభుత్వం సవరించింది కూడా. వీరి విశాల హృదయాల దాతృత్వానికి ఆ మాత్రం సహాయం చేయాలి కదా!

ఇక చివరి విషయమేమంటే, ఈ పెండ్లికి ముందటి వేడుకను రసవత్తరంగా మార్చేందుకు బార్బిడోస్‌కు చెందిన పాప్ సింగర్ రాబిన్ రిహన్న ఫెంటిని కార్యక్రమం నిర్వహించేందుకు ఆహ్వానించారు. బాగానే వుంది. కానీ ఈ రిహాన్న, అప్పుడు ఢిల్లీలో రైతులు తమ డిమాండ్ల సాధన కోసం ఏడాదిపాటు ధర్నా చేసినపుడు వారికి మద్దతుగా నిలిచింది. దాన్ని మన ప్రభుత్వ మద్దతుదారులు, ఐ.టి. సెల్ సెలబ్రెటీలు ఇష్టం వచ్చినట్లు తిట్టిపోశారు. మా దేశం సంగతి నీకెందుకని, ద్రోహి అని నానా రకాలుగా నిందించారు. మరి ఇప్పుడు కోట్లు పెట్టి పిలిపించుకున్న అంబానీ ద్రోహుల జాబితాలో చేరతారా! ఇన్ని సంగతులున్నాయి ఈ కథలో.

రేవంత్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ తాను సమాఖ్యస్ఫూర్తితో ప్రధానిని గౌరవించినట్టు రేవంత్ సమర్థించుకున్నారు. గుజరాత్‌కు ఇచ్చినట్టే తమకూ ఇవ్వాలని తమ ఉద్దేశమని కొత్త అర్థం చెప్పారు. ఎవరో పక్కదోవ పట్టించడం వల్లనే మోడీ ఏటీఎం అన్నారని సర్దుబాటు చేశారు. నిజంగా మోడీని పక్కదోవ పట్టించేదెవరు? ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి చేయడం, అవినీతి పేరుతో ఈడీ, సిబిఐని పురికొల్పడం మోడీ సర్కారుకు రివాజుగా మారిందిన తెలిసీ ముఖ్యమంత్రి ఇలా వెనకేసుకురావడం ఆశ్చర్యం కలిగించింది. కాంగ్రెస్ పెద్దలలోనూ తన మాటలపై అసంతృప్తి వ్యక్తం కాగా బీజేపీకి అనుకూలమైన కొన్ని మీడియాల్లో మద్దతు లభించింది.

బీఆర్ఎస్ పేరుతో హడావుడి చేసిన కేసీఆర్ ఆ ప్రయత్నాలు దాదాపు విరమించుకున్న దశలో తెలంగాణలో ఈ ప్రయత్నం ఎటువైపనేది ప్రశ్న. బీజేపీ అభ్యర్థులను ప్రకటించి తామే గెలుస్తామని ప్రకటిస్తుంటే కాంగ్రెస్‌కూడా నాలుగు పేర్లు విడుదల చేసింది. సీపీఐ, కాంగ్రెస్‌తో సీట్ల కోసం మాట్లాడుతుంటే సీపీఐ(ఎం) కూడా ఒక చోట పోటీచేయాలని నిర్ణయించింది. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో భిన్న శిబిరాలుగా పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. బీజేపీ మాత్రం దేశమంతటిలాగే ఇక్కడా తన ఏకపక్ష వ్యూహాలతో చాపకిందనీరులా రాజకీయం నడుపుతుందనేది గమనించాల్సిన వాస్తవం.

తెలుగు రాష్ట్రాలు-భిన్న రాజకీయ శిబిరాలు


తెలకపల్లి రవి

తెలుగురాష్ట్రాల్లో ఉనికిలోనే లేని బీజేపీపై పోరాటం ఏమిటి? దాన్ని ఎందుకు విమర్శించాలంటూ మాట్లాడటం ఎంత అనాలోచితమో ఈ వారం అందరికీ తెలిసివచ్చింది. ప్రధాని మోడీ విజన్‌ను తాను ఎప్పుడూ బలపరుస్తూనే వున్నానని సంజాయిషీ చెప్పుకున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు జనసేనాని పవన్ కళ్యాణ్‌తో సహా వెళ్లి వెంటబడి మరీ పొత్తు ఖరారు చేసుకుంటున్నారు. సింహం సింగిల్‌గా వస్తుంది గనక నాకు పొత్తులతో పనిలేదని గొప్పగా చెప్పుకునే ఏపీ ముఖ్యమంత్రి జగన్ బీజేపీని మోడీని ప్రస్తావించకుండానే ఇద్దరు రాష్ట్ర నేతలను వారి పార్టీలపై మాత్రం రెచ్చిపోతున్నారు. కాంగ్రెస్ పాలకులు ముగ్గురిలో ఒకరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలుత పేర్కొన్నట్టు బీజేపీపై విమర్శ ఎందుకని ప్రశ్నించి ఆ పైన సర్దుకునేందుకు ఉగ్రరూపంతో చెలరేగిపోతున్నారు. కనిపించని కాషాయ పార్టీ ప్రభావం ఎంతో ఎందుకో ఈ తాజాపరిణామాలే చెబుతున్నాయి. దక్షిణాదిన కర్నాటక తప్ప మరెక్కడా ఠికానా లేని బీజేపీ నోటా కన్నా తక్కువ ఓట్లుతెచ్చుకున్న ఏపీ పార్టీలు మూడింటినీ తన చుట్టూ తిప్పుకోవడం విచిత్రంగా కనిపించే వాస్తవం. ఘర్‌వాపసీ పేరుతో మళ్లీ ఎన్‌డిఎ ప్రాంగణంలో ప్రవేశించి బీజేపీ పంచన చేరడానికి టీడీపీ, జనసేన పాకులాడటం దివాళాకోరు రాజకీయాలకు తాజా నిదర్శనం,

జగన్, బాబు పవన్ ప్రదక్షిణలు

ముందు ఏపీ సంగతి తీసుకుంటే ఏదిఏమైనా బీజేపీతో కలసి వెళ్లాలని చంద్రబాబు ఆరాటపడటం, ఆఖరివరకూ తలుపుతీసి వుంటానని ప్రకటించడం రాజకీయ వర్గాలలో తెలిసిన విషయమే.ఓట్ల చీలిక నివారించడం, అరెస్టు తర్వాత కేసుల వేట నుంచి రక్షించుకోవడం, ఎన్నికల్లో ప్రచారం ఎన్నికల నిర్వహణ సజావుగా వుండేట్టు కేంద్రం సహాయం తీసుకోవడం మూడు కారణాలుగా చెప్పుకుంటున్నవే. ఇలా మూడు కారణాలు చెబుతుండగా నాల్గవది ఆయన 'ఫోర్త్ విజన్' అంటున్నారు. ఎన్నికల అనంతర పరిణామాలు ఎలా వున్నా కేంద్రంలో బీజేపీ అండదండలు అవసరమని ఆయన భావిస్తున్నారట. ఎందుకంటే 2004, 2009లో వరుసగా ఓడిపోయిన అనుభవం ఆయనకుంది. ఏ కారణం చేతనైనా అలాంటిస్థితి వస్తే టీడీపీని కాపాడుకోవడానికే గాక పదవుల నీడ కాపాడుకోవడానికి కూడా పొత్తు వుండాలని ఆలోచిస్తున్నారట. టీడీపీలో ఒక పెద్ద భాగం బీజేపీతో పొత్తు వల్ల మైనార్టీలలో దళితులలో నష్టం జరుగుతుందని సీట్లు తగ్గి పార్టీ నేతలు దూరమవుతారని హెచ్చరించినా సరే, ఆ సంగతి నాకు వదిలేయమని ఆ దిశలోనే అడుగులు వేయడానికి అదే కారణమంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ చేగువేరాను పక్కనపెట్టి వినాయక్ సావర్కార్‌ను సనాతన ధర్మాన్ని నెత్తికెత్తుకున్నాక సంఘ పరివార్ బీజేపీలో సహజమిత్రుడుగా స్థానం కాపాడుకోవాలనుకుంటున్నారు.రాష్ట్రం వరకూ టీడీపీతో వెళ్లడం అనివార్యమని నిర్ణయానికొచ్చారు, బీజేపీ నాయక త్రయం మోడీ, అమిత్ షా, జేపీ నడ్డాలకు ఈ జంటకవులు చక్కగా అక్కరకు వచ్చారు. ఫిబ్రవరి 7న అమిత్ షాతో అర్ధరాత్రి తొలిభేటీ జరిపిన చంద్రబాబు ఈ నెలరోజులు ఆపార్టీ తన సంగతి అధికారికంగా ప్రకటించకపోయినా మళ్లీ మార్చి 7 అర్ధరాత్రి వరకూ సహనంతో వేచివున్నారు. ఈ లోపల జనసేన, టీడీపీ సీట్ల సర్దుబాటు ప్రకటించి, ప్రత్యేక హోదా, కేంద్రం నిధుల విడుదల వంటి అంశాలే ప్రస్తావించకుండా,సభలూ సందడులు సాగిస్తూ వచ్చారు.ఎట్టకేలకు అమిత్‌షా, నడ్డాలతో ఇప్పుడు చర్చల ప్రక్రియలో ప్రవేశించారు. దక్షిణాదిన బీజేపీకి తొలిసారి కాలూనడానికి చోటిచ్చిన చంద్రబాబు ఈ ఎన్నికల సమయంలో మరోసారి దాని వ్యూహాలకు ఊతంగా నిలబడుతున్నారు. ఈ క్రమంలో ముందుగా సమాధి అవబోతున్నది ప్రత్యేక హోదా, దాంతోపాటు రాష్ట్ర ప్రయోజనాలు. తర్వాత సవాలు లౌకిక తత్వానికి.బీజేపీని పిలిచి నెత్తిన పెట్టుకోవడమంటే ఏపీలో మత తత్వ రాజకీయాలకు పిలిచి పీట వేయడమే. గత ఎన్నికల్లో నోటా కన్నా తక్కువగా ఒక్క శాతం కూడా ఓట్లు రాని బీజేపీని, మోడీని మోసేందుకు టీడీపీ, జనసేన సిద్ధమైపోయాయి. ఇక వైసీపీ నేరుగా పొత్తు పెట్టుకోకపోయినా మొదటి నుంచి దాన్ని మోస్తూనే వుంది. ఈ అయిదేండ్ల పాలనలోనూ ఒక్కసారి కూడా బీజేపీని ప్రశ్నించిన పాపాన పోలేదు. ఈ విధంగా పాలక ప్రతిపక్ష పార్టీలూ పోటీపడి మోడీని మోయడం ఒక్క ఏపీలోనే చూస్తాం. అధికార ప్రయోజనాలు,కార్పొరేట్ బంధాలు తప్ప ఇందుకు మరో కారణం కనిపించదు. ఈ మత రాజకీయాలకు తోడు పవన్ కళ్యాణ్‌కూ కాపు పెద్దలకూ మధ్య నడిచిన రాజకీయ రభసలు మరోసారి కులం కుంపటిని రాజేసే అవకాశముంది. వైసీపీ, టీడీపీ కూడా అనేక రూపాలలో కులసమీకరణలను పెంచుతున్నాయి. కేవలం ఎన్నికల అవసరాల కోసం దీర్ఘకాలిక ప్రశాంతతను భగ్నం చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం.



దక్షిణాదిన బీజేపీకి తొలిసారి కాలూనడానికి చోటిచ్చిన చంద్రబాబు ఈ ఎన్నికల సమయంలో మరోసారి దాని వ్యూహాలకు ఊతంగా నిలబడుతున్నారు. ఈ క్రమంలో ముందుగా సమాధి అవబోతున్నది ప్రత్యేకహోదా,దాంతోపాటు రాష్ట్ర ప్రయోజనాలు. తర్వాత సవాలు లౌకిక తత్వానికి.బీజేపీని పిలిచి నెత్తిన పెట్టుకోవడమంటే ఏపీలో మతతత్వ రాజకీయాలకు పిలిచి పీట వేయడమే. గత ఎన్నికల్లో నోటా కన్నా తక్కువగా ఒక్కశాతం కూడా ఓట్లు రాని బీజేపీని, మోడీని మోసేందుకు టీడీపీ,జనసేన సిద్ధమైపోయాయి. ఇక వైసీపీ నేరుగా పొత్తు పెట్టుకోకపోయినా మొదటి నుంచి దాన్ని మోస్తూనే వుంది. ఈ అయిదేండ్ల పాలనలోనూ ఒక్కసారి కూడా బీజేపీని ప్రశ్నించిన పాపాన పోలేదు.

వామపక్షాల పంథా, ఇతర పార్టీలు

దీనికి తోడు అవకాశవాదంతో టికెట్ కోసం చూసి రాకపోతే అవతలి పార్టీలోకి దూకడం, అప్పటిదాకా తిట్టిపోసిన వారినే అక్కున చేర్చుకోవడం విచ్చలవిడిగా సాగుతున్నది. ఈ సమయంలోనే ముఖ్యమంత్రి అమరావతి పూర్తికి హామీ ఇచ్చే బదులు విశాఖ రాజధాని పేరిట మళ్లీ మూడు రాజధానుల వివాదాన్ని పైకి లేపడం ప్రాంతీయపరమైన రాజకీయాలను పురికొల్పే ప్రయత్నమే. జగన్ సర్కారు తప్పులు, ప్రజావ్యతిరేక చర్యలపై పోరాటం సరైందే అయినా ఆ పేరుతో బీజేపీ జట్టుకట్టడం ఏ విధంగానూ సరైంది కాదని ఆలోచనాపరులు అర్థం చేసుకోవలసి వుంటుంది. కాని టీడీపీ, వైసీపీ అనుకూల మీడియా కథనాలలో తమ తగాదాలు తప్ప బీజేపీ మతతత్వం, సమాఖ్యతత్వం వంటి అంశాల ఊసే చూడం.

ఈ సమయంలో వామపక్షాలు రాష్ట్ర ప్రయోజనాలు, దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువల కోసం గట్టిగా నిలబడి కలిసివచ్చేవారిని సమీకరించడం ఒకింత ఉపశమనం కలిగించే అంశం. సీపీఐ(ఎం), సీపీఐలతో పాటు కాంగ్రెస్, ఆప్, జైభారత్, ప్రత్యేకహోదా పరిరక్షణ సమితి వంటివి ఈ కార్యక్రమాలలో కలసి వచ్చాయి. ఆ విధంగా ఒక సమాంతర ప్రజాస్వామిక స్వరం వినిపించే అవకాశం కాపాడబడింది. వైఎస్ షర్మిల వచ్చాక ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులతో సహా పర్యటనకు రావడం, తిరుపతి ,అనంతపురం వంటి చోట్ల సభలు జరపడం కొంత కదలికకు దోహదపడింది. కాంగ్రెస్ విధానం ఇంకా సమగ్రంగా తెలియవలసి వుంటుంది.

రేవంత్ వ్యాఖ్యల దుమారం

తెలంగాణ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా త్వరలోనే ఏపీలో పర్యటించి ప్రచారం చేస్తారని అంటున్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని ఆయన ఈ మధ్యనే ఆకాంక్షించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గి పోయిందని ఆయన ఆవేదన వెలిబుచ్చుతూ చంద్రబాబును వదిలేసి వెంకయ్యనాయుడు పేరును ప్రస్తావించడం ఆసక్తి కలిగించింది. ఇప్పుడు స్వయంగా ఆయనే ఏపీకి పర్యటనకు రానుండడంతో ఏం చెబుతారు చూడవలసి వుంటుంది. ఎందుకంటే ఇటీవల తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా రేవంత్ రెడ్డి మాటలు దుమారం రేపాయి. మోడీని బడాభాయ్ (పెద్దన్న) అంటూ అభివర్ణించిన రేవంత్ కేసీఆర్ హయాంలో కేంద్రంతో సంబంధాలు దెబ్బతింటే తాను దారిలో పెడుతున్నానన్న సంకేతం ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర సత్సంబంధాలు వుండాలనడం బాగానే వున్నా అందుకు ప్రధాన ఆటంకం కేంద్రం ఏకపక్ష పోకడలేనన్న ప్రాథమిక వాస్తవం విస్మరించారు.గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి కావడానికి మోడీ సహకారం కావాలని అభ్యర్థించారు. ఎన్నికలకు నెలరోజుల ముందు జరుగుతున్న సభలో మోడీని ఇలా అభ్యర్థించడమంటే రాబోయేది ఆయన ప్రభుత్వమేనని సంకేతాలిచ్చినట్టయిందని మీడియాలో వ్యాఖ్యానాలు వచ్చాయి. గుజరాత్‌లా అభివృద్ధి అని ఆ రాష్ట్రాన్ని నమూనాగా చూపడం కూడా దేశంలో వున్న విమర్శల నేపథ్యంలో చెల్లుబాటయ్యేదికాదు. అంతేగాక ఇన్ని ప్రశంసల తర్వాత కూడా మోడీ తన పర్యటనలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను తీవ్రంగా విమర్శించి వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్‌కు తాజా ఏటీఎం అన్నారు. విమర్శలు వచ్చాక రేవంత్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ తాను సమాఖ్యస్ఫూర్తితో ప్రధానిని గౌరవించినట్టు రేవంత్ సమర్థించుకున్నారు. గుజరాత్‌కు ఇచ్చినట్టే తమకూ ఇవ్వాలని తమ ఉద్దేశమని కొత్త అర్థం చెప్పారు. ఎవరో పక్కదోవ పట్టించడం వల్లనే మోడీ ఏటీఎం అన్నారని సర్దుబాటు చేశారు. నిజంగా మోడీని పక్కదోవ పట్టించేదెవరు? ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి చేయడం, అవినీతి పేరుతో ఈడి, సిబిఐని పురికొల్పడం మోడీ సర్కారుకు రివాజుగా మారిందిన తెలిసీ ముఖ్యమంత్రి ఇలా వెనకేసుకురావడం ఆశ్చర్యం కలిగించింది. కాంగ్రెస్ పెద్దలలోనూ తన మాటలపై అసంతృప్తి వ్యక్తం కాగా బీజేపీకి అనుకూలమైన కొన్ని మీడియాల్లో మద్దతు లభించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ ఈ ప్రభుత్వం నాలుగు నెలల్లో కూలిపోతుందని బెదిరించడం ఆయన కోపానికి కారణమైంది. వీటన్నిటికి సమాధానంగా రెచ్చిపోయిన రేవంత్‌రెడ్డి స్వంత జిల్లా పాలమూరు సభలో ఉగ్రరూపం దాల్చారు. తన ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటే మెడపై కాలుపెట్టి తొక్కుతానని, పేగులు మెడలో వేసుకుంటాననీ, తమ వాళ్లు మానవబాంబులవుతారనీ తీవ్ర హెచ్చరికలు చేశారు. రాజకీయ సవరణ కోసం ఆయన చేసిన ఈ తీవ్ర వ్యాఖ్యలు మరోసారి వివాదాస్పదమైనాయి.

టీ బీజేపీ ఎత్తుగడలు

మొదటి నుంచి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో ఒక షిండే వున్నాడనీ ఎప్పుడైనా ఆ ప్రభుత్వం కూలిపోతుందని అంటూనే వున్నారు.మోడీపై రేవంత్ మెతకవైఖరి దాని ఫలితమేనని ఆరోపించారు.తమాషా ఏమంటే బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా షిండే ఎవరో త్వరలోనే తెలుస్తుందని చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారు. బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేసిందని కథలు నడుస్తూనే వున్నాయి. ఈ మధ్యలోనే బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కేసీఆర్‌ను కలిసి పొత్తు ప్రయత్నాలు ప్రారంభించారు. మాయవతి ఆశీస్సులతోనే ఇది జరిగిందని సమాచారం, మత తత్వంపై పోరాటం కోసం కాంగ్రెస్‌ను ఎదిరిస్తామని వారు చెప్పడం ఈ పొత్తు ఉద్దేశాలపై ప్రశ్నలు రేపింది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సమదూరం అనడం బీజేపీపై పోరాటం పదును తగ్గించేందుకే దారితీస్తుందన్న అభిప్రాయాలు బలంగా వున్నాయి. బీఆర్ఎస్ పేరుతో హడావుడి చేసిన కేసీఆర్ ఆ ప్రయత్నాలు దాదాపు విరమించుకున్న దశలో తెలంగాణలో ఈ ప్రయత్నం ఎటువైప నేది ప్రశ్న. బీజేపీ అభ్యర్థులను ప్రకటించి తామే గెలుస్తామని ప్రకటిస్తుంటే కాంగ్రెస్‌కూడా నాలుగు పేర్లు విడుదల చేసింది. సీపీఐ, కాంగ్రెస్‌తో సీట్ల కోసం మాట్లాడుతుంటే సీపీఐ(ఎం) కూడా ఒక చోట పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో భిన్న శిబిరాలుగా పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. బీజేపీ మాత్రం దేశమంతటిలాగే ఇక్కడా తన ఏకపక్ష వ్యూహాలతో చాపకింద నీరులా రాజకీయం నడుపుతుందనేది గమనించాల్సిన వాస్తవం.

రిపోర్టర్స్ డైరీ

అభ్యర్థులు కావలెను!

'ఓడలు బండ్లవుతాయి..బండ్లు ఓడలవుతాయి' అని ఊరకే అనలేదు. ప్రాక్టికల్‌గా గత అనుభవాలను చూసినోళ్ల నోటి నుంచి తరచుగా ఈ పలుకులు వస్తుంటాయి. పరిస్థితులు ఎప్పుడు ఒకేలా ఉండవనేది దీనర్థం. అందునా రాజకీయాల్లో మరీను. ఎప్పటికప్పుడు పరిణామాలు మారుతూనే ఉంటాయి. రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన వారంతా ఐదేండ్ల తర్వాత ఘోరకాకుండా పోతారు. ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ పరిస్థితి అలాగే ఉందన్నమాట. ఒకనాడు తాము చెప్పిందే వేదంగా తెలంగాణను నడిపించిన కేసీఆర్ సారూకు పగోళ్లకు కూడా రాని కష్టమొచ్చి పడే. గదేందయా అంటే వచ్చే పార్లమెంటు ఎన్నికలల్ల పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరుకతలేరంటే నమ్మండి..ఆ బాధ చెప్పుకుంటే ఒకలా, లేకుంటే మరోలా ఉందంటే పరిస్థితుల్లో ఎంత మార్పు ఉందో సూడుర్రి. చివరకు పరిస్థితి ఎంతదాకా వచ్చిందంటే వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ కాల్ చేసినా పోటీచేసే అభ్యర్థులు దొరకడం లేదంటే బీఆర్ఎస్ కష్టం చెప్పనలవి కావట్లేదు. మేము పోటీ చేయమంటే, చేయం అని ముఖం మీదే చెబుతుండబట్టే.. ఎంత కష్టం ఎంత కష్టం

- బి.బసవపున్నయ్య

ఆయన కారెక్కుతారా?

పొత్తు పొడిచినట్టే. ఇగ చూసుకో..ఆ రెండు పార్టీల కలయికతో రాష్ట్ర రాజకీయాలే మారిపోతాయి అన్నంత లెవల్‌లో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు గురించి కేసీఆర్, ప్రవీణ్‌కుమార్ చెప్పారు. అంతలోనే ఏమైందో ఏమోగానీ బీఎస్పీ అధినేత్రి మాయవతి తుస్సుమనించారు. 'దేశంలో తాము ఒంటరిగానే పోటీ చేస్తాం...ఏ కూటమికి దగ్గరగా ఉండబోం' అని సెలవిచ్చారు. ఆమె ఆదేశంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. ప్రవీణ్‌కుమార్‌పై పిడుగుపడినట్టైంది. బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరితే, పొత్తులో భాగంగా ఆయన నాగర్‌కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అంతా బాగానే ఉంది కానీ అధ్యక్షురాలి నిర్ణయంతో అయ్యో ఆర్ఎస్పీ అని అంటున్నారు. చట్టసభల్లో అడుగు పెట్టాలనే ఆయన కల కలగానే మిగిలిపోయిందంటూ నెటిజన్లు సెటైర్ వేస్తున్నారు. మాయవతి అనుమతి తీసుకుని ఆయన కేసీఆర్‌తో చర్చలు జరిపారా? లేదా? అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతి తీసుకుంటే ఆమె వెంటనే ఎందుకు రివర్స్ అయ్యారు. దాని వెనుక ఏ పార్టీ ఉంది? దీని వల్ల వారికొచ్చే ప్రయోజనాలేంటి అన్న చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై అనేక విమర్శలు చేసిన ఆయన...అదే పార్టీతో పొత్తు పెట్టుకోవడం పట్ల బహుజన అభిమానులు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవైపు బహుజన మేధావులు, కార్యకర్తల విమర్శలు.. మరోవైపు బీఆర్ఎస్ వ్యతిరేకులు కూడా బీఎస్పీని ఓ ఆట ఆడుకున్నారు. ఆయన బీఎస్పీలో ఉంటారా? లేక కారెక్కుతారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ మొత్తం వ్యవహారంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బలి పశువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


- గుడిగ రఘు

ఎన్నికల జిమ్మిక్కు

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరోసారి అధికారం చేపట్టేందుకు బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కార్ కొత్త జిమ్మిక్కులకు తెరతీస్తోంది. ఈతాకు వేసి తాటాకు దొబ్బే ప్రయత్నాలకు పదును పెట్టింది. అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న చందాన కమలం పార్టీ ప్రజలతో ఆడుకుంటోంది. మామూలు సమయాల్లో గుర్తుకు రాని గ్యాస్ సిలిండర్ల ధర ఎన్నికలప్పుడే గుర్తుకొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర పలుమార్లు తగ్గినా ఎన్నడూ గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించలేదు. 2021 జులై నుంచి 2023 ఆగస్టు వరకు 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్‌పై పలు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం రూ.294 పెంచింది. గతేడాది జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో అప్పుడు రూ.200 తగ్గించింది. తాజాగా సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మహిళలను ప్రసన్నం చేసుకోవడానికి మరోసారి రూ.100 తగ్గించింది. మతం ముసుగులో తామెంచుకున్న ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ ఎక్కడ బెడిసికొడుతుందోననే భయంతో తాయిలాలకు శ్రీకారం చుట్టింది. అయితే కాషాయ దళం చేసిన ఈ ఎలక్షన్ స్టంట్ ఎంత మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి.

- ఊరగొండ మల్లేశం


"...పక్షపాతి?'


జంధ్యాల రఘుబాబు
9849753298

అది మహిళా దినోత్సవం. ఆడాళ్లందరూ పండుగ జరుపుకుంటున్నారు. ఆకాశంలో సగమని, భూమ్మీద సగమన్న పాత డైలాగులు గాలిలో తిరుగాడుతున్నాయి. పెద్ద దేశం, ఉపఖండం కాబట్టి వివిధ భాషల్లో ఇలా బెహనోంకీ త్యోహార్ మే బధాయీ దియాజారహాహై. మేరీ ప్యారీ బెయనియా బనేగీ దుల్‌హనియా అంటూ మళ్లీ షాదీ ముబారక్ తోఫా మొదలవుతుందని మాది మహిళా పక్షపాతి ప్రభుత్వమని దుమ్ము పట్టిపోయిన బాకాలు తీసి మరీ ఒప్పుతున్నారు. మహిళలా మజాకా అని కొందరంటున్నారు, అనుకుంటున్నారు. ఏ కహానీ ఏక్ దిన్ కా సుల్తానా అని, రేపటి నుండి ఉండదని ఈ రాజకీయ నాయకుల గురించి బాగా తెలిసినోళ్లంటూనే ఉన్నారు. అందులోనూ ఎన్నికల కాలం అయినా భూత, వర్తమాన భవిష్యత్ కాలాల్లో ఎక్కువగా భవిష్యత్ కాలం గురించే చెబుతున్నారు. ఎందుకంటే అంతకుముందు చేసింది తక్కువగా ఉంటుంది కాబట్టి. ఇంకో విషయమేమిటంటే ఇప్పుడున్న వర్తమానం, భవిష్యత్తు భూతకాలమైపోయినాక అందులో కూడా ఏమీ చేసింది ఉండదన్నది సత్యం.

అసలు పక్షం అంటే పార్టీ అని అర్థం. ఈ పార్టీలు ఇప్పటివి కాదు. ఎప్పుడో రామాయణం, భారతం, బైబిలు కథలు, ఖురాన్ కథలు, ఇతర మతాల వాటిల్లో కూడా మనం చూడొచ్చు. తమ్ముళ్ళే అన్నను వీడి అవతలి పక్షం చేరినారు. తరువాత రువాత సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతుందంటే అవతలై పక్షం వాళ్లు చంపేశారు. సైన్సు చెప్పేవాళ్ళను ముప్పు తిప్పలు పెట్టారు. డార్విన్ కూడా అవతలి పక్షం వాళ్ళవల్ల ఎన్నో కష్టాలెదుర్కొన్నాడు. ఇదంతా రాజకీయమూ, సంగీ తం, సినిమాలు, చదువులు ఇలా అన్నింటిలోనూ పార్టీలున్నాయని మనకు తెలిసిపోతుంది. విద్యా, వైద్యం కూడా వ్యాపారమైపోయాక డబ్బున్నోళ్ళం దరూ ఒక పార్టీగా మారి జేబులు నింపుకుంటారు. చూస్తే కుబేరులూ, పేదోళ్లు నిజమైన రెండు పార్టీలు. కార్మికులు యజమానులు నిజమైన పార్టీలు. ఉద్యో గులు ప్రభుత్వాలు వాటి యాజమాన్యాలు అసలైన పార్టీలు. ఇలా పార్టీ, పక్షం వీటి గురించి సరైన నిర్వచనాలు తెలుసుకుంటే మన గందరగోళం తగ్గుతుంది. మనం ఎవరి పక్షం ఉండాలో కూడా తెలుస్తుంది.

ప్రజల పక్షపాతులుగా నటిస్తూ డబుల్ బెడ్ రూం ఇండ్లని ఆర్భాటంగా మొదలు పెడతారు. ఇక కాంట్రాక్టరు నుండి మంత్రి వరకు ఉరుకులు పరుగులు పెడుతున్నట్టు నటిస్తారు. ఎక్కడ చూసినా పోస్టర్లు వీటి గురించే ఉంటాయి. ప్రచారానికి అయిన ఖర్చు దీనికి కలిపితే ఒక్కొక్కరికి ఒక్కో బెడ్ రూము అదనంగా కట్టచ్చు నేమో? ఇంకోచోట కట్టిన ఇండ్లని ఎవరికీ ఇవ్వకుండా ఐదేళ్ళు అలాగే పెట్టి అందులో గబ్బిలాలు, పక్షులు చేరేలాగ



చేయడమూ చూస్తున్నాం. విద్యార్థి, నిరుద్యోగ యువత పక్షం మేమంటూ గ్రూపు పోస్టులంటూ మొదలు పెట్టి దాని నడకను నత్తకంటే నిదానంగా సాగిస్తూ కోర్టు కేసులు, పేపర్ బొట్లు ఇలా అన్నీ సృష్టించి గ్రూపుల వెనుక గ్రూపులు ఎలా ఉంటాయో ఇంతకు కొన్ని వారాల క్రితం చెప్పుకున్నాం.

రైతు పక్షపాతులమూ మేమేనండోయ్ అని రైతు డ్రెస్సులు, తలకు పాగాలు కట్టుకొని అదే రైతులను ఎండకు, చలికి, వర్షానికి ఉద్యమాలు చేస్తున్నారని చితక్కొట్టి వాటర్ కెనన్‌లతో వర్షాలు కురిపించి, పొగ వేసి అదేదో శత్రువులను హింసించి నట్టు హింసించి కళ్ళు, ప్రాణాలు పోగొట్టి మరీ తమ "పక్షపాతం" చూపించుకుంటారు. టీవీ ప్రకటనల్లో రైతు ప్రభుత్వం మాది అని ఊదరబెట్టింటారు. మీరెవరి పక్షమో ముందు తేల్చండి అని గట్టిగా అరవాలనిపిస్తుంది. వినేవాళ్లెవ్వరు చెప్పండి? అలాగే ఇంతగా స్త్రీ జాతిని, మహిళలను ప్రేమించే ఈ నాయకులు మహిళా బిల్లును ఏండ్లపాటు ఎందుకు పెండింగ్ పెట్టారు, బిల్లు ఆమోదించినా అది నిజంగా మహిళల ఉద్ధరణ జరిగేలా ఉందా అన్న అనుమానాలు పోనే పోవు, ఎందుకంటే అది అలాగే ఎవరో ఒకరు పెండింగులో పెడుతున్నారు కాబట్టి. నిజంగా ఈ ప్రభుత్వాలు ఎవరి పక్షపాతులు అన్న విషయం తెలుసుకోవాలంటే వాళ్ల అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల సంఖ్య, కుబేరుల సంఖ్య తీసుకొని చూస్తే తెలిసిపోతుంది. అందుకే ప్రభుత్వాలకు పక్షపాతం, కుబేరులకు పక్షపాతం ఉంటాయి. పాపం ప్రజలే నిజమైన పక్షపాతం ఎవరి మీద చూపాలన్న విషయంలో ఎప్పుడూ తప్పులు చేస్తుంటారు.

ఇక అధికార పక్షంలో చేరడమే మా లక్ష్యం అని కొందరు ఊసరవెల్లుల్లా రంగులు మార్చి, గో.పి లా గోడలు దూకుతూ, మొదటి చేపలా కొందరు,రెండో చేపలా కొందరు "చెరువులు" మారి తమ తమ రక్షణ చూసుకునే ఎన్నికల కాలం ఇది. ఎక్కడ ఉంటే ఎన్ని ప్రయోజనాలుంటాయో లెక్కలుగట్టి మరీ ముందుకు పోతుంటారు. స్వపక్షం, వైరిపక్షం అంటూ ఉండవు వాళ్ళకు. చేర్చుకునే వాళ్ళూ అంతే. వాళ్ళు వస్తున్నందుకు చేర్చుకుంటున్నామని, చేర్చుకుంటున్నందుకు మారుటున్నామని ఎవరని వాళ్ళు సమర్ధించుకుంటారు. అలా తాము చేసిన పనిని

రైతు పక్షపాతులమూ మేమేనండోయ్ అని రైతు డ్రెస్సులు, తలకు పాగాలు కట్టుకొని అదే రైతులను ఎండకు, చలికి, వర్షానికి ఉద్యమాలు చేస్తున్నారని చితక్కొట్టి వాటర్ కెనన్‌లతో వర్షాలు కురిపించి, పొగ వేసి అదేదో శత్రువులను హింసించినట్టు హింసించి కళ్ళు, ప్రాణాలు పోగొట్టి మరీ తమ "పక్షపాతం" చూపించుకుంటారు. టీవీ ప్రకటనల్లో రైతు ప్రభుత్వం మాది అని ఊదర బెట్టింటారు. మీరెవరి పక్షమో ముందు తేల్చండి అని గట్టిగా అరవాలనిపిస్తుంది. వినేవాళ్లెవ్వరు చెప్పండి?

కరెక్టు అనుకోవడమే వాళ్ళ పార్టీ. జెండాలు, అజెండాలు, ప్రజలు, ప్రజాస్వామ్యం, విలువలు ఇలా రాజకీయ పక్షాలకు సరిపోని మాటలు మాట్లాడడం వేస్టు అన్నది వారి పక్షం. అందరూ అంతేనా అంటే కాదు, సంఖ్య కొందరైనా నిఖార్సుగా నిటారుగా నిలబడే వాళ్ళున్నారు, పెద్ద దొంగ మళ్ళీ రాకుండా కాపాడుకోవాలని ప్రజల మేలు కోరే "పక్షాలూ" ఉన్నాయన్నది నిజం. వాళ్ళే నిజమైన ప్రజల, బాధితుల పక్షపాతులు. అలాంటి పక్షపాతులను కొందరినైనా తీసుకురావడం ప్రజల కర్తవ్యం.

అచంచలమైన ప్రేరణతో ప్రజయ్ విల్లా ప్లాట్లు

- అంచనాలకు మించి సరసమైన ధరలకు డ్రీమ్ హెూం విల్లా ప్లాట్‌లు
- తుక్కుగూడలో 14.5 ఎకరాల వెంచర్ విస్తరణ
- బ్రోచర్లు ఆవిష్కరించిన ప్రజయ్ ఇంజనీర్స్ చైర్మెన్,ఎండీ



హైదరాబాద్ : నూతనంగా విస్తరించిన వెంచర్లో అచంచలమైన ప్రేరణతో ప్రజయ్ ఇంజనీర్స్ ప్లాట్లను సిద్ధం చేస్తున్నట్టు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో ప్రజయ్ ఇంజనీర్స్ సంస్థ వారు విస్తరించిన ప్రజయ్ వర్జిన్ కౌంటి నూతన వెంచర్లో గురువారం ప్రీమియం విల్లా ప్లాట్ల బ్రోచర్‌ను చైర్మెన్ విజయ్ సేన్‌రెడ్డి, ఎండీ రోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తుక్కుగూడలో వినియోగదారులకు అందుబాటులో 14.5 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్‌ను విస్తరించామని, సరసమైన ధరలకు విల్లా ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగంచుకొని తమ కలలను నిజం చేసుకోవాలని వివరించారు.

అనేక సంవత్సరాలుగా ప్రజయ్ ఇంజనీర్స్ సంస్థ తక్కువ ధరలో ప్రజల సొంత ఇంటి కలలను నిజం చేస్తోందని, ఈ అనుభవం నుంచే సరసమైన ధరలకే ప్రజయ్ వర్జిన్ కౌంటి వెంచర్ పేరుతో ప్రీమియం విల్లా ప్లాట్లను వినియోగదారులకు అందిస్తున్నామని అన్నారు. తమ సంస్థ ఈ వెంచర్‌ను ప్రారంభించడం ద్వారా కొత్త ఉత్సాహం పొందుతుందని, వర్జిన్ కౌంటింగ్ ప్లాట్ల వెంచర్‌లో వినియోగదారులు తమకు నచ్చిన విధంగా నిర్మించుకునేందుకు ప్రజయ్ సంస్థ ముందుంటుందని వివరించారు. ప్రజయ్ వర్జిన్ కౌంటి వెంచర్‌ను ఆవిష్కరించడం ద్వారా సంస్థ కొత్త శకానికి స్వాగతం పలుకుతుందని సంస్థ ఎండీ రోహిత్ రెడ్డి తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు రవికుమార్, సరోజినీ రెడ్డి, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

సంఘటితంతోనే హక్కుల సాధన

మెడికల్ రంగంలో సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియన్ పాత్ర కీలకం

మందుల ధర తగ్గుదల, వైద్యరంగంపై జీఎస్టీ ఎత్తివేతపై నిలబడటం హర్షణీయం

- సమాజహితానికి పోరాడుతున్న టీఎమ్ఎస్ఆర్‌యూ
- లేబర్ చట్టాలు కుదించి యాజమాన్యాలకు వంతపాడుతున్న కేంద్రం
- కార్మిక హక్కులను, యూనియన్ ఉద్యమాలను అణచివేసేలా కుట్రపూరిత చర్యలు
- 'పాలిటిక్స్'ను దూరదృష్టితో అర్థం చేసుకోవాలి
- సమాజాన్ని చైతన్యపరచాలి: ఆల్‌ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు కె.వేణుగోపాల్
- టీఎమ్ఎస్ఆర్‌యూ రాష్ట్ర ఐదో మహాసభ ప్రారంభం
- నేడు రాష్ట్ర కమిటీని ఎన్నుకోనున్న ప్రతినిధుల సభ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి రంగంలోని ఉద్యోగులు, కార్మికులు సంఘటితంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలుతారు. తమ హక్కులతోపాటు జనహితాన్ని కోరుతూ పాలకులను ప్రశ్నిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియన్ పాత్ర అభినందనీయం. నాసిరకం మందుల నివారణకు కొట్లాడుతూనే.. నాణ్యతమైన మందుల తయారీ, ప్రజలకు అందుబాటు ధరలో అందించాలని డిమాండ్ చేస్తూ ప్రజల పక్షాన నిలబడటం హర్షణీయం. ప్రజలకు అత్యవసర సేవలందించే వైద్యరంగంపై జీఎస్టీ వసూలు చేస్తున్న కేంద్రాన్ని నిలదీస్తున్నారు.. నిలదీయాల్సిందే! ప్రస్తుతం దేశంలోని కేంద్ర సర్కారు లేబర్ చట్టాలను కుదించి కార్మిక, ఉద్యోగుల హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తూ యూనియన్‌గా ఉద్యమిస్తే అణచివేసే కుట్రలు చేస్తోంది.. వీటన్నింటినీ పరిశీలిస్తూ పాలకుల 'పాలిటిక్స్'ను దూరదృష్టితో అర్థం చేసుకుని సంఘం మనుగడకు పాటుపడాలి' అని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు కె.వేణుగోపాల్ సూచించారు. తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మశాలీభవన్‌లో శనివారం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ప్రారంభోపన్యాసం ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి చేయగా.. అనంతరం కె.వేణుగోపాల్ ప్రసంగించారు. దేశంలోని రాజకీయాలు మతపర అంశాలనే ఎజెండా చేసుకుని సున్నిత భావావేశాలను ప్రజల్లో రగిలించి ఓట్లు దండుకుంటున్న పరిస్థితిని కండ్లెదుటే చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలు, క్షేమాన్ని గాలికొదిలేసి ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల జపం చేస్తున్న తీరూ కనిపిస్తోందన్నారు.

ఇప్పుడున్న స్థితిలో ఉద్యమిస్తేనే హక్కుల పరిరక్షణ

దేశవ్యాప్తంగా ఈ యూనియన్ సభ్యత్వం కింద లక్షా 10వేల మంది ఉండగా.. రాష్ట్రంలో ఆ సంఖ్య 5వేలు దాటిందని, యూనియన్ ఏర్పడిన తొలినాళ్లలో పదుల సంఖ్యలో జరుపుకునే సమావేశాలు ఇప్పుడు వందల సంఖ్యతో నడుపుకుంటున్నా రని చెప్పారు. ఒక్క పిలుపు ఇస్తే వేలాది మంది కార్మికులు సమ్మెకు దిగి యాజమాన్యాల మెడలు వంచుతూ హక్కులను సాధించుకుంటూ వచ్చామని వివరించారు. ఇప్పుడు ఆ హక్కులను పరిరక్షించుకోవాల్సిన పరిస్థితి కూడా ఏర్పడిందన్నారు. కేంద్ర సర్కారు 40కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి అధికారికంగానే పని గంటలను పెంచుకుంటూ పోతోందన్నారు. అందులో భాగంగానే కర్ణాటకలో 12గంటల పనిదినాలను ప్రకటించిన అక్కడి సర్కారుపై ట్రేడ్‌యూనియన్లు తిరగబడటంతో వెనక్కి తగ్గిన విషయం తెలిసిందేనన్నారు. మరోవైపు ఢిల్లీ కేంద్రంగా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలబడిన పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లోని యూనియన్ ఆ ఉద్యమానికి విరాళాలు సేకరించిందనే సాకుతో ఏకంగా వారి గుర్తింపు రద్దు చేసిన దుర్మార్గపు చర్య చూసిందేనన్నారు. ఇప్పుడు ప్రశ్నించినా, ఎదురుతిరిగినా ఏదో ఒక నెపాన్ని ఆయా సంఘాలు, యూనియన్లపై మోపుతూ దోషులుగా చిత్రీకరిస్తున్న దుర్మార్గపు పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పాలకుల పనితనాన్ని, పాలిటిక్స్‌ను బట్టబయలు చేస్తున్న న్యూస్‌క్లిక్ సంస్థపై ఈడీ దాడులు చేయించి, అందులో విదేశీ విరాళాలు ఉన్నాయని ఓ ఇంటర్నేషనల్ పత్రికలో రాయించి.. రెండేండ్ల తరువాత సంస్థ యాజమాన్యాన్ని కేంద్ర సర్కారు జైల్లో పెట్టిందన్నారు. అందుకే పాలకుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సంఘాన్ని మరింత సంఘటి తంగా బలవరుచుకుంటూ ఉద్యమిస్తేనే తమ హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుం దని చెప్పారు.

మొదటి రోజు మహాసభకు టీఎమ్ఎస్ఆర్‌యూ అధ్యక్షులు భానుకిరణ్ అధ్యక్షత వహించగా.. యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐ.రాజుభట్, ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటీవ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కె.రమేష్ సుందర్, ఐఎంఏ కరీంనగర్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రసంగించారు. సభలో ఎఫ్ఎమ్ఆర్ఐ సహాయ ప్రధాన కార్యదర్శి కె.సునిల్‌కుమార్, టీఎమ్ఎస్ఆర్‌యు సహాయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు, కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శులు శ్రీధర్, సదానంద చారి, ఐలయ్య, సయ్యద్ సిద్దిక్, మహాసభల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.అంజయ్య సహా యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలోని డాక్టర్స్ స్ట్రీట్‌లో భారీ ర్యాలీ

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియన్ మహాసభ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా నుంచి డాక్టర్ స్ట్రీట్స్ గుండా భారీ ర్యాలీ తీశారు. యూనియన్ జెండాలతో ప్రతినిధులు సాగించిన ర్యాలీలో మందుల ధరలు తగ్గించాలని, వైద్యపరికరాలు, మందులపై జీఎస్టీ ఎత్తేయాలనే డిమాండ్ వినిపించారు. ప్రారంభ సభకు ముందు యూనియన్ జెండా ఆవిష్కరించారు. సభాస్థలికి కామ్రేడ్ బాసుదేబ్ ఆచార్యనగర్ గానూ, సభా వేదికను కామ్రేడ్ హెచ్.ఎస్ శ్యాల్‌గా నామకరణం చేసుకున్నారు.

ఉద్యోగుల వేతనం రాయితీ కాదు.. హక్కు..

- హరీశ్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాజకీయాల్లోకి లాగొద్దు
- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులం మాత్రమే..
- ఉద్యోగుల సలహా తీసుకోకనే గత ప్రభుత్వానికి ఓటమి : టీఎన్‌జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్

నవతెలంగాణ - కరీంనగర్

ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇచ్చే వేతనం రాయితీ కాదని.. తమ హక్కు అని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదని, తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం మూడేండ్లలో ఏ నెల కూడా ఒకటో తేదీన వేతనం విడుదల చేయలేదన్నారు. ఏరియర్స్ కూడా పెండింగ్‌లో ఉంచిందని, అందు కే ఉద్యోగులు ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ఉద్యోగులు సమస్యల ను పరిష్కరిస్తామని పెట్టిందని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీన ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు విడుదల చేస్తోందని, సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగుల సంఘం తరపున



కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఔట్‌సోర్సింగ్ సేవలు, కాంట్రాక్ట్, విశ్రాంత ఉద్యోగులకు కూడా వేతనాలు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే విడుదల చేయాలని కోరారు. 317జీవో విడుదల సందర్భంగా ఉద్యోగ సంఘాల సలహా తీసు కుంటే.. గత ప్రభుత్వానికి ఈ స్థితి వచ్చేది కాదన్నాను. అప్పుడు టీఎన్‌జీవో సంఘం నేతలు ఉమ్మడి జిల్లా పరిధిలో జోన్లు ఏర్పాటు చేయాలని సూచించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ఇప్పుడిప్పుడే దృష్టి సారించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పెండింగ్ డీఏలు, ఏరియర్స్ విడుదల చేయాలని కోరారు. త్వరలో ఉద్యోగులంతా కలిసి జేఏసీగా ఏర్పాటు కానున్నట్టు తెలిపారు. ఉద్యోగుల ను రాజకీయాల్లోకి లాగొద్దు .. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య మేము వారధులం మాత్రమే అని చెప్పారు. సీఎం రేవంత్‌ను ఉద్యోగుల మంతా పెద్దన్నగా భావిస్తు న్నట్టు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులు, ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిం చేలా వ్యాఖ్యలు చేయటం సముచితం కాదన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంలో అర్ధరాత్రి ఆర్డర్లు ఇచ్చినా పండుగ పూట ఇల్లు, కుటుంబాలను వదిలి కార్యాలయాలు తెరిచినట్టు గుర్తు చేశారు. రెండు నెలల్లో తిరిగి సొంత జిల్లాలకు తీసుకొస్తామని చెప్పిన అప్పటి ప్రభు త్వం రెండేండ్లయినా తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, కిరణ్ కుమార్‌రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, మారుపాక రాజేష్, భరద్వాజ్, పోలు కిషన్, గుంటి బిక్షపతి, కొండయ్య, నగేష్ గౌడ్, రాజ మనోహర్, సేవ్య నాయక్, విజయ్ కుమార్ ఉన్నారు.



అందర్నీ మెప్పించే సినిమా

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బు చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఎమోషనల్ డోస్ ప్రీట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ' నాకు ఈ బ్యానర్ ఎంతో లక్కీగా ఫీలవుతాను. ఈ సంస్థతో నాకున్న అనుబంధం గొప్పది. ఈ చిత్రం టీజర్, ఈ ఎమోషనల్ టీజర్, పాట చూస్తుంటే యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే సినిమాలా అనిపిస్తుంది. ఈ సినిమా ఈ వేసవికి పెద్ద హిట్ అవుతుందని అనిపిస్తుంది. అందరూ ఏప్రిల్ 12న ఈ సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు. 'కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమా ఇది. కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని నిర్మాత బెక్కెం వేణుగోపాల్ చెప్పారు. మరో నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ, 'అందరూ ఎంజాయ్ చేసే కంప్లీట్ ఎమోషనల్ విత్ ఫన్ రైడ్ సినిమా ఇది' అని అన్నారు. 'కొత్త వాళ్లతో ఇలాంటి సినిమా తీయడం ఓ మిరాకిల్. నా కథను నమ్మి ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌కు, నిర్మాత సృజన్ కుమార్ బొజ్జంకు నా థ్యాంక్స్. మాకు ఈ టైటిల్ ఇచ్చి ఎంకరైజ్ చేస్తున్న దిల్ రాజుకి కూడా రుణపడి ఉంటాం' అని దర్శకుడు విక్రమ్ రెడ్డి చెప్పారు.

నవచిత్రం

ప్రేక్షకులకు ధన్యవాదాలు: గోపీచంద్



గోపీచంద్ నటించిన యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. ఎ హర్ష దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించింది.

హీరో గోపీచంద్ మాట్లాడుతూ,'భీమా చిత్రాన్ని గొప్పగా ఆదరించి, ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి కథని నా దగ్గరకి తీసుకొచ్చి, సినిమాని అద్భుతంగా తీసి, ప్రేక్షకులతో ప్రశంసలు అందుకునేలా చేసిన దర్శకుడు హర్షకి ధన్యవాదాలు. సినిమాకి కావాల్సినదంత సమకూర్చి ఎక్కడా రాజీపడకుండా సినిమా నిర్మించిన నిర్మాతలు రాధమోహన్, శ్రీధర్‌కి ధన్యవాదాలు. నరేష్‌తో సినిమా చేసి చాలా కాలమైంది. ఇందులో సెకండ్ హాఫ్‌లో ఆయన పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. స్వామీ వండర్‌ఫుల్ విజువల్స్ ఇచ్చారు. థియేటర్స్‌లో అదిరిపోయాయి. అజ్జు చాలా మంచి డైలాగ్స్ రాశారు. డైలాగ్స్‌కి థియేటర్స్‌లో క్లాప్స్ పడుతున్నాయి. ఫైట్స్ ఎక్స్ ట్రార్డినరీగా ఉన్నాయి. ఇంటర్వెల్, ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌లో ఎమోషన్‌ని అద్భుతంగా ఎలివేట్ చేస్తూ ఫైట్స్ డిజైన్ చేశారు రామ్ లక్ష్మణ్ మాస్టర్స్. చివరి అరగంట థియేటర్స్‌లో క్లాప్స్, విజిల్స్ పడుతూనే ఉన్నాయి. ఆర్ట్ డైరెక్టర్ అద్భుతంగా చేశారు. రవి బస్రూర్ మ్యూజిక్ అద్భుతం' అని అన్నారు.

యువతకు స్ఫూర్తిదాయకం: హీరో నిఖిల్



ఎఫ్ ఎస్ సి సి నిర్వహిం చబోయే 12వ ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్ ఓపెనింగ్ శనివారం హీరో నిఖిల్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది.

సౌత్ ఇండియాలోనే ఇది బిగ్గెస్ట్ టోర్నమెంట్. ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు 69 టీములు సిద్ధంగా ఉన్నాయి. అదేవిధంగా చైనాలో జరిగిన టోర్నమెంట్స్‌లో సిల్వర్ మెడల్స్ గెలిచిన పలువురిని ఎఫ్ ఎస్ సి సి ఘనంగా సత్కరిం చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరో నిఖిల్, ఎఫ్ ఎస్ సి సి వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి ఎస్ ఎస్ పెద్దిరాజు, శ్రీ ఏడిద సతీష్ (రాజా), ఫార్మర్ క్రికెటర్, ముంబై మాస్టర్స్, ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ ఫ్రాంచెస్ కో ఓనర్ చాముండేశ్వరనాథ్ పాల్గొన్నారు.

ఎఫ్ ఎస్ సి సి వైస్ ప్రెసిడెంట్ రంగారావు మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్లో పాల్గొనే టీమ్స్ అందరికీ ఆల్ ద బెస్ట్. మన ముఖ్యఅతిథి హీరో నిఖిల్ టోర్నమెంట్ ఓపెన్ అనౌన్స్‌మెంట్ చేయటం ఆనందంగా ఉంది' అన్నారు.

'నేను ఒక యాక్టర్‌ని కానీ ఇలా ఈవెంట్‌కి వచ్చి స్పోర్ట్స్ మెన్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాలాంటి యాక్టర్స్ని ఇలాంటి ఫంక్షన్స్‌కి పిలిచి స్పోర్ట్స్ మెన్స్‌తో కలిపి మాకు కూడా ఒక మైండ్ రిఫ్రెషింగ్ ఈవెంట్ లాగా చేయడం చాలా ఆనందంగా ఉంది. స్పోర్ట్స్ టోర్నమెంట్‌లో ఇంటర్నేషనల్ వరకు వెళ్లి ఇండియా కోసం గోల్డ్ సిల్వర్ మెడల్స్ గెలిచిన ఆటగాళ్లని కలవడం వాళ్ళని సత్కరించడం ఆనందంగా ఉంది. ఇప్పుడు ఈ బ్రిడ్జి టోర్నమెంట్ ద్వారా ఆడుతున్న టీమ్స్ అందరికీ ఆల్ ద బెస్ట్' అని హీరో నిఖిల్ అన్నారు.

నేటితరం శ్రీరంగనీతులు


రుహానీ శర్మ

సుహాస్, కార్తీక్‌రత్నం,రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం 'శ్రీరంగనీతులు'. ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ,'యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. మా సినిమా ఈ కోవలోనే చేరుతుంది. ఇటీవల విడుదలైన మా టీజర్‌కు, టైటిల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది, అజయ్ అరసాడ, హర్షవర్థన్ రామేశ్వర్ అందించిన సంగీతం మా చిత్రానికి ప్రధాన ఆకర్షణగా వుంటుంది' అని అన్నారు.

నిర్మాత మాట్లాడుతూ,'నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు..ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర్శకుడు ఈ చిత్రాన్ని అందర్ని అలరించే విధంగా తెరకెక్కించాడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.

పక్కా మాస్ ఎంటర్‌టైనర్


దేవరాజ్ పోతూరు

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో,హీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పోతూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. ఈనెల 15న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడుతూ, 'మా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మేం చేసిన రెండో సినిమానే ఇది. నవీన్ రెడి చెప్పిన కథ వినగానే బాగా నచ్చింది. ఈ కథ కామెడీ, సెంటిమెంట్ బాగా నచ్చింది. మూవీలో 80 శాతం కామెడీ ఉంటుంది. దీంతో పాటు తండ్రి, సోదరి భావోద్వేగం కూడా మిక్స్ అయ్యి రన్ అవుతుంటుంది. హీరోగా అనుకున్నప్పుడు సాయిరామ్ శంకర్‌నే ఫిక్స్ అయ్యాం. ఆయన కూడా చాలా హార్డ్ వర్క్ చేశారు. ఇదొక మాస్ కామెడీ చిత్రం. మంచి ఎమోషన్స్ కూడా ఉంటాయి. మన సమాజంలో జరిగే అంశాలను తీసుకుని దాన్ని కమర్షియల్ యాంగిల్‌లో తీర్చిదిద్దాం. నిజ ఘటనలే ఆధారంగా తెరకెక్కించాం. కామారెడ్డిలో సినిమా స్టార్ట్ అవుతుంది. అక్కడి నుంచి హీరో హైదరాబాద్ వస్తాడు. అక్కడ కథ ఎలా ఉంటుందనేదే సినిమా. ఇప్పుడు కూడా మన తెలుగు రాష్ట్రాల్లో జరిగే కథాంశంతో సినిమా ఉంటుంది. ఇది అందర్నీ తప్పకుండా అలరించే సినిమా అవుతుంది' అని తెలిపారు.

భిన్న కథతో చౌర్యపాఠం

'ధమాకా'తో మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన దర్శకుడు త్రినాధరావు నక్కిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో నిర్మాతగా మారారు. నక్కిన నెరేటివ్స్ బ్యానర్‌పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్ర రామ్ హీరోగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది.

తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'తెలిసి తెలిసి' పాటని విడుదల చేసి మ్యూజికల్ జర్నీని ప్రారభించారు మేకర్స్. డేవ్ జాంద్ ఈ పాటని సోల్ ఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. కళ్యాణచక్రవర్తి త్రిపురనేని మనసుని హత్తు కునే లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, హరి చరణ్ తమ అద్భుతమైన వోకల్స్ తో ఆకట్టు కున్నారు. ఈ పాటలో ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ కెమిస్ట్రీ మెస్మరైజింగ్‌గా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్ట మనేని ఈ చిత్రానికి ఆసక్తికరమైన కథను అందించడంతో పాటు డీవోపీగా పని చేస్తున్నారు.


పాయల్ రాధాకృష్ణ, ఇంద్రరామ్

నయా సైకలాజికల్ థ్రిల్లర్

హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది.

శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలతో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ ఆసక్తికరంగా ఉండి సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది..ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాను ఏప్రిల్ ద్వితీయార్థంలో విడుదల చేయటానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. కలి పాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని మూవీ టీమ్ చెబుతోంది.


ప్రిన్స్, నరేష్ అగస్త్య

400 సీట్లొస్తే పొత్తులెందుకు?

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ అతుకల బొంత.. 400 సీట్లు వచ్చేదే అయితే రాష్ట్రాల్లో పొత్తులెందుకు మోడీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయినపల్లి డెయిరీ ఫామ్ వరకు రూ.1580 కోట్లతో చేపట్టిన ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం గుండ్ల పోచంపల్లి ప్రజాదీవెన సభలో ప్రసంగించారు. కేంద్రం ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలిపారు. కేసీఆర్, మోడీ దెబ్బకు మద్యం రేట్లు పెరిగాయన్నారు. శామీర్‌పేట్ దగ్గరలోనే ఉండే ఈటల రాజేందర్ ఎన్నడూ మేడ్చల్‌కు రాలేదు కానీ, నేడు ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. మంత్రిగా ఉన్నప్పుడు మేడ్చల్‌ను పట్టించుకోలేదు కానీ నేడు సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. రెండేండ్లుగా బీజేపీలో ఉన్నా నిధులు తీసుకురాకపోవడంతోనే హుజురాబాద్‌లో ఓడిపోయారన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత లేకపోడం వల్లే అభివృద్ధి పనులు ఆగిపోయాయని.. తాను ఎంపీగా ఉన్నప్పుడు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేశానని చెప్పారు. తెలంగాణకు పట్టిన చీడ, పీడ కేసీఆర్‌ను మేడ్చల్ ప్రజల ఆశీర్వాదంతో ఇంటికి పంపినామన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సీటు కాంగ్రెస్ గెలిస్తేనే మేడ్చల్ అభివృద్ధి చెందుతుందన్నారు. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ జరగలేదని, తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఆడ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వకపోతే అడగని కవిత, నేడు రోడ్డు మీద ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సన్నాసులు అసెంబ్లీకి రారని, తన కండ్లలోకి చూడటానికి భయపడి నల్లగొండలో సభ పెట్టి మాట్లాడారని విమర్శించారు. ఈసారి బీఆర్‌ఎస్‌కు డిపాజిట్ కూడా రాదన్నారు. ధర్నా చౌక్‌ను ఎత్తేసిన వారే నేడు అక్కడ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మేడిగడ్డకు 10 పగుళ్లు రావడంతో 2 మీటర్ల లోతుకు కుంగిపోయిందని.. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు 30 ఏండ్లు అయినా చెక్కు చెదర లేదని చెప్పారు. కోకాపేట, నార్సింగిలో ఎకరం రూ.100 కోట్లు పలుకుతుంటే, మేడ్చల్‌లో రూ.10 కోట్లు కూడా ఎందుకు పలకడం లేదన్నారు. హైదరాబాద్ చెత్త మేడ్చల్‌లో వేసి, ఐటీ కంపెనీలు కోకాపేటలో కడతారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంతో గత సర్కార్ సఖ్యతగా లేకపోవడంతో అనేక ప్రాజెక్టులు వాయిదా పడ్డాయన్నారు. ప్రస్తుతం కేంద్రంతో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తాము అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదని.. కార్యకర్తలు నిటారుగా నిలబడి కొట్లాడితే, అభయ హస్తం హామీలు ప్రజలకు ఇస్తే.. ఆదరించి గెలిపించారని తెలిపారు. ప్రభుత్వాన్ని కూలగొడతామని అక్కడక్కడ కొందరు మాట్లాడుతున్నారని.. మన ప్రభుత్వాన్ని పడగొట్టే మొనగాడున్నాడా?... కండ్లకోయ పక్కనే ఫామ్‌హౌజ్ ఉంది. మేం తల్చుకుంటే.. ఇటుకలు కూడా మిగలవు.. జాగ్రత్త అని హెచ్చరించారు.తెలంగాణలో కేసీఆర్‌ను బండకేసి కొట్టినట్టే.. కేంద్రంలో మోడీని కొట్టేందుకు 140 కోట్లమంది భారతీయులు సిద్ధమయ్యారని సీఎం అన్నారు. కేంద్రంలో 400 సీట్లు గెలిచే సత్తా మోడీకి ఉంటే.. ఏపీలో చంద్రబాబుతో పొత్తు ఎందుకు? మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనతో పొత్తులు ఎందుకు..? అందరితో పొత్తు పెట్టుకుంటే.. ఎన్డీయే అతుకుల బొంత కాదా?" అని ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనను మోడీ చీల్చారని విమర్శించారు. ఈనెల 13, 14 తేదీల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటిస్తామని.. ఆ తర్వాత మరో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్‌రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్, శరత్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం

రంగారెడ్డి జిల్లాలో రూ.194 కోట్లతో చేపట్టిన బైరామల్‌గూడ లెవల్ 2 ఫ్లై ఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి 2050 ప్రణాళికతో ముందుకు పోతున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌లో మెట్రో నిర్మాణానికి అడ్డుపడితే నగర బహిష్కరణ చేస్తామన్నారు. మూసీ నదిని శుద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఉప్పల్ నల్లచెరువు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మంత్రులు దిద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి కార్పొరేటర్లు మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి, బన్నాల గీతతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

ఎల్లుండి రాష్ట్ర మంత్రివర్గ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గం మంగళవారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో ఆరు గ్యారెంటీల అమలుపై ప్రధానంగా చర్చించనున్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రుణాలపై మంత్రివర్గం చర్చించనుందని సమాచారం.

బాలికపై లైంగికదాడి

- నిందితుడి పై పోక్సో కేసు నమోదు
- జగద్గిరిగుట్టలో ఆలస్యంగా వెలుగులోకి..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తల్లి బయటకు వెళ్లిన సమయంలో బాలికను బెదిరించి ఓ వ్యక్తి పలుమార్లు లైంగికదాడి చేసిన దారుణ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. సిఐ కె.క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మహిళ కొద్ది సంవత్సరాల కిందట భర్తతో గొడవపడి ఇంట్లో నుంచి బయటకు వచ్చి హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలో అడుక్కుంటూ ఒంటరిగా జీవించేది. ఇదిలా ఉండగా 2018లో చంద్రశేఖర్ అలియాస్ సిద్దు ఆమెకు పరిచయమయ్యాడు. తనను భర్త వదిలేసాడని, ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని అతనికి చెప్పింది. దాంతో పని చూపిస్తానంటూ ఆమెను తీసుకొచ్చి కూకట్‌పల్లి సమీపంలోని ఆల్విన్ కాలనీలో రూమ్ అద్దెకి తీసుకొని ఉంచాడు. ఆమె పిల్లలు భర్త దగ్గరే ఉండటంతో సిద్దుతో సహజీవనం చేస్తోంది. 2023లో దసరా పండుగకు ఆ మహిళ తన 13 ఏండ్ల పెద్ద కుమార్తెను వెంట తీసుకొచ్చింది. అయితే డబ్బు సంపాదించాలని దురాశతో సిద్దు ఆ మహిళను వ్యభిచార వృత్తిలోకి మళ్లించాడు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో ఆమెను బయటకు పంపించి.. బాలికపై పలుమార్లు లైంగికదాడి చేశాడు.

కరెంట్ డిమాండ్ పెరిగింది

సరఫరాలో వెనక్కితగ్గం

- దుష్ప్రచారాలు నమ్మొద్దు
- గృహజ్యోతి నిరంతర ప్రక్రియ
- దీనికోసం ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారి నియామకం
- 'జీరో' బిల్ రానివారు అక్కడే ఆన్‌లైన్ చేయించుకోవచ్చు : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కరెంటు డిమాండ్ రికార్డు స్థాయిలో పెరిగిందనీ, అయినా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేస్తామని డిప్యూటీ ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కరెంటు కోతలు అంటూ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చేలా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023 మార్చి 30న గరిష్టంగా 15,497 మెగావాట్లు నమోదుకాగా, ఈనెల 8వ తేదీ అంతకు మించి రికార్డు స్థాయిలో 15,623 మెగావాట్లకు పెరిగిందని వివరించారు. అయినా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేయగలిగామన్నారు. కేవలం నోటిమాటలుగా తాము ఈ విషయాలు చెప్పదలుచుకోలేదనీ, రోజువారీ విద్యుత్ సరఫరా గణాంకాలనే ప్రజల ముందు ఉంచుతున్నామని చెప్పారు. విద్యుత్ పీక్ డిమాండ్ 16,500 మెగావాట్లకు చేరినా సరఫరా చేయగల సామర్థ్యం విద్యుత్ పంపిణీ సంస్థలు, ట్రాన్స్‌కోకు ఉన్నాయని వివరించారు. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడిచెర్ల కోల్‌బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. త్వరలో పవర్ పాలసీని ప్రకటిస్తామనీ, గ్రీన్ ఎనర్జీని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం రోల్ మోడల్‌గా నిలిచేలా ఈ పాలసీ ఉంటుందని తెలిపారు. సింగరేణి కాలరీస్ వినియోగించిన ఓపెన్‌కాస్ట్ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోని మధ్య, భారీ తరహా ప్రాజెక్టులపైనా ఫ్లోటింగ్ సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికోసం సర్వే చేయిస్తున్నామనీ, ఆ నివేదిక వచ్చాక నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

గృహజ్యోతిపై అపోహలు వద్దు

రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ గృహజ్యోతి స్కీం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. దీనిపై ప్రజల్లో ఎలాంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. అర్హులై ఉండి, 200 యూనిట్లలోపు కరెంటు వినియోగం జరిగినా జీరో బిల్లులు రాకుంటే ఎవరూ గందరగోళ పడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎమ్‌పీడీఓ కేంద్రాల్లో ప్రత్యేకంగా ప్రజాపాలన అధికారుల్ని నియమించామనీ, దరఖాస్తులు పరిశీలించి వారు అక్కడికక్కడే సమాచారాన్ని అప్‌డేట్ చేసి, జీరో బిల్లులు ఇస్తారని వివరించారు. ఇటీవల వారం రోజులు జరిగిన ప్రజాపాలనలో అనేకమంది కరెంటు సర్వీసు నెంబర్లు లేదా రేషన్‌కార్డు నెంబర్లు తప్పుగా రాయడం వల్ల వారికి జీరో బిల్లులు రాలేదని వివరణ ఇచ్చారు. అలాంటి వారంతా ఎమ్‌పీడీఓ కార్యాలయాల్లో మరోసారి రీ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 40,33,702 మందికి జీరో బిల్లులు ఇచ్చామని తెలిపారు.

కరెంటు కొనుగోళ్లపై కమిటీ

కరెంటు కొనుగోళ్లపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం అధిక ధరలకు కరెంటు కొనుగోళ్లు చేసిందనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఇప్పుడు కూడా పాత విధానం ప్రకారమే కరెంటు కొనుగోళు చేస్తున్నారా...లేక విధివిధానాల్లో ఏమైనా మార్పులు చేశారా అని 'నవతెలంగాణ' ప్రశ్నించినప్పుడు మంత్రి పై విధంగా స్పందించారు. కమిటీ రిపోర్టు వచ్చాక పరిశీలించి దానిపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

ఐదెకరాల వరకే రైతుబంధు

అర్హులైనవారికే ప్రభుత్వ పథకాలు అందాలనే సదుద్దేశ్యంతోనే తమ ప్రజాపాలన సాగుతున్నదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వం మాదిరి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయబోమన్నారు. గత ప్రభుత్వం వందల ఎకరాలు ఉన్నవారికీ, వ్యవసాయ చేయని వారికీ, కొండలు, గుట్టలకు కూడా రైతు బీమా ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఒక ఎకరం ఉన్నవారిని తొలి ప్రాధాన్యతగా గుర్తించి వారికి రైతుబంధు మొదటగా ఖాతాల్లో జమచేశామనీ, ఆ తర్వాత రెండు, మూడు ఎకరాలు ఉన్నవారికి ఇచ్చామనీ, ఇప్పుడు నాలుగు ఎకరాలు ఉన్నవారికి ఇస్తున్నామనీ, త్వరలోనే ఐదెకరాలు ఉన్నవారికి ఇస్తామని వివరించారు. ప్రజలసొమ్ము ప్రతిపైసా ప్రజలకే ఉపయోగపడాలని తాము భావిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం యాసంగి సీజన్లో 5 నెలల వరకు రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేసిందని గుర్తుచేశారు.

12న వడ్డీలేని రుణాలు

మహిళల స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) ఈనెల 12 నుంచి వడ్డీలేని రుణాలు అందచేస్తామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఆరోజు హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ స్కీంను ప్రారంభిస్తారన్నారు. ఐదేండ్లలో రూ.లక్ష కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఎస్‌హెచ్‌జీలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని వివరించారు.

ఆశాలు, అంగన్‌వాడీలు


తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండోనెలలోనే 3,69,200 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లకు 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు ఖాతాల్లో వేశామని తెలిపారు. అదే విధంగా అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్‌ఎమ్‌లు వంటి వారికి ప్రాధాన్యత క్రమంలో ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తామని చెప్పారు.

11న ఇందిరమ్మ ఇండ్లు

ఈనెల 11న భద్రాచలంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇండ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఎమ్మెల్యేలంతా దీనిలో భాగస్వాములు అవుతారని చెప్పారు.

పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ 'వేడి' షురూ

- క్రాస్ ఓటింగ్‌పైనే 'కాంగ్రెస్' ఆశలు
- ఇప్పటికీ బీఆర్‌ఎస్ వైపే మెజార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీలు
- ఒక్కొక్కరుగా 'కారు' దిగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు
- అభ్యర్థులను ప్రకటించిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మారనున్న రాజకీయ పరిణామాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నుంచి అభ్యర్థుల ప్రకటన వెలువడింది. ప్రచారం కూడా ముమ్మరమైంది. అయితే, రాజకీయ పార్టీల బలాబలాలు చూస్తే.. ఇప్పటికీ బీఆర్‌ఎస్‌కే మెజార్టీ స్థానిక ప్రజాప్రతినిధులున్నారు.కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచిన సమయంలో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికార పార్టీగా ఉన్నది.ఇప్పుడు ప్రతిపక్షస్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీఆర్‌ఎస్ నుంచి జంపింగ్‌ల పర్వం మొదలైంది. పోలింగ్ నాటికి ఎంతమంది కారు దిగుతారోనన్న ఉత్కంఠ నెలకొంది. అయితే, ఇప్పటి కే కొంతమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నా ఇంకా మెజార్టీ స్థానిక ప్రతినిధులు బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని చెప్పొచ్చు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే.. అధికార కాంగ్రెస్‌కు క్రాస్ ఓటింగ్ అయ్యే అవకాశాలున్నాయి. బీఆర్‌ఎస్ నుంచి నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్‌రెడ్డికి టికెట్లను కేటాయించారు. వీరిలో ఒకరు తమకు అధిక స్థానాలు ఉన్నాయనే ఆశ పెట్టు కున్నారు. మరొకరు క్రాస్ ఓటింగ్‌పై భరోసాతో ఉన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానిక ప్రజాప్రతినిధుల కోటాలో కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీకి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి ఇప్పుడు ఎన్నిక జరగనుంది. ఉమ్మడి జిల్లాలో 779 ఎంపీటీసీలు, 71 మంది జడ్పీటీసీలున్నారు. 374 మంది కౌన్సిలర్లు, 14 మంది ఎమ్మెల్యేలున్నారు. జడ్పీటీసీలలో మెజార్టీ సభ్యులు ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్‌లో చేరారు. మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు పార్టీ మారడంతో మున్సిపాల్టీని కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. అధికార పార్టీ కాంగ్రెస్ కావడంతో మెజార్టీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయి. 14 మంది ఎమ్మెల్యేలలో 12 మంది కాంగ్రెస్ సభ్యులున్నారు.

పెండింగ్ బిల్లులతోపాటు మరో ఐదేండ్లపాటు పాలనాపరంగా అధికార పార్టీతో అనేక అవసరాలు ఉంటాయి. అందుకే చాలా మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపే అవకాశాలున్నాయి. బీఆర్‌ఎస్ నుంచి ఓట్లు క్రాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్న భరోసాతో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అదే జరిగితే మన్నె జీవన్‌రెడ్డి గెలుపు సులభమే. రేపటితో నామినేషన్ గడువు ముగుస్తుంది. 12న పరిశీలన, 14న నామినేషన్ల విత్‌డ్రా ఉంటుంది. 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలు

- కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు
- రూ.2700 కోట్ల ఖర్చుతో ఏర్పాటు
- టాటా టెక్నాలజీస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ
- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభానికి సన్నాహాలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాటా కంపెనీ ప్రతినిధుల భేటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దనున్నట్టు ముఖ్యంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆ సంస్థతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. అనంతరం సీఎం మాట్లాడుతూ వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందన్నారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో రూ.2,700 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు తెలిపారు. వర్క్‌షాప్‌ల నిర్మాణం, యంత్రపరికరాల సామగ్రి, శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా సంస్థ చేపడుతుందని చెప్పారు. ఐటీఐలలో కొత్తగా 9లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. ప్రతి ఏడాది 9,000 మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించడంతో పాటు దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తామని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని సీఎం టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణ నివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్ మెంట్లపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను స్కిల్ డెవెలప్‌మెంట్ హబ్‌గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ అధ్యక్షులు పవన్ బగేరియా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై హరీశ్‌రావు వ్యాఖ్యలు దుర్మార్గం

- వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి : టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగుల వేతనాల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఆ వ్యాఖ్యలు దుర్మార్గమనీ, వెంటనే వాటిని ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. శనివారం హైదరాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శించి హరీశ్‌రావు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 తర్వాత ఉద్యోగులు, ఉపాధ్యాయులు మొదటి తేదీన జీతాలు తీసుకోవడం మరిచిపోయారని అన్నారు. ప్రతినెలా రెండు నుంచి 15వ తేదీ వరకు ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నాలుగేండ్ల తర్వాత ఇప్పుడు మొదటి తేదీన జీతాలు తీసుకోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంతోషం కలిగిందన్నారు. ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా మెజార్టీ ఉద్యోగులకు మొదటి తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు వేసిందని చెప్పారు. ఇంకోవైపు మూడెకరాల్లోపు రైతులకు రైతుబంధు ఇచ్చారని వివరించారు. మిగిలిన వారికి ఈనెలాఖరులోపు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని అన్నారు. రైతుబంధును ఆపి ఏసీ గదుల్లో ఉండే ఉద్యోగులకు జీతాలిచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఉద్యోగులంతా ఏసీ గదుల్లో ఉండేవారు కాదనీ, క్షేత్రస్థాయిలో ఉండి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తారని గుర్తు చేశారు. బడుల్లో విద్యాబోధన చేస్తారని చెప్పారు. ఏ బడిలో, ఏ ప్రభుత్వ కార్యాలయంలో ఏసీ లేదన్నారు. కలెక్టర్లు, గ్రూప్-1 అధికారులకు ఏసీ గదులుండొచ్చని అన్నారు. అయితే ఈ అంశం ఆధారంగా రైతులను రెచ్చగొట్టడం హరీశ్‌రావుకు తగదని హెచ్చరించారు. ఇది ఉపాధ్యాయులు, రైతులను విడగొట్టడమే అవుతుందన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పిన బీఆర్‌ఎస్ గత పదేండ్ల కాలంలో ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభించిందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించి సకాలంలో జీతాలు, పెండింగ్ బిల్లులు, డీఏ, పీఆర్సీ బకాయిలు, జీపీఎఫ్ రుణాలు, టీఎస్‌జీఎల్ఐ చెల్లించలేదని విమర్శించారు. అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఓట్లేశారన్న ఆందోళనతోనే హరీశ్‌రావు అలాంటి వ్యాఖ్యలు చేసినట్టుగా కనిపిస్తున్నదని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు మొదటితేదీన జీతాలివ్వడాన్ని ఓర్వలేక రైతుబంధుతో ముడిపెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కొందరు ఉద్యోగులను బానిసల్లా వెంట తిప్పుకున్న బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు ఇలా వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. ఇప్పుడు ఇచ్చిన మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని సూచించారు. బాధ్యతారహితమైన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, సిహెచ్ దుర్గాభవాని, రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ప్రధాన సంపాదకులు పి మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె సోమశేఖర్, ఎ వెంకటి, ఎం రాజశేఖర్‌రెడ్డి, ఈ గాలయ్య, ఎస్ మల్లారెడ్డి, డి సత్యానంద్, వి శాంతికుమారి, జి నాగమణి, కె రవికుమార్, ఎస్ రవిప్రసాద్‌గౌడ్, ఎ సింహాచలం, వై జ్ఞానమంజరి, ఎస్‌కే మహబూబ్ అలీ వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

మరోసారి బీజేపీ గెలిస్తే రాజ్యాంగానికే ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

బాలుడు గణేష్ మంటపంలోకి చొరబడ్డారని అతన్ని చితక బాదుతారు. ఎక్కడికి పోతోంది ఈ దేశం? మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ఓ వర్గంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజల మద్దతు సైతం ఇందుకు కూడగడతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం వారి మెదళ్లలో మతం అనే డ్రగ్‌ను జొప్పిస్తోందని అన్నారు. కాషాయ దళం మరోసారి గద్దెనెక్కితే రాజ్యాంగం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలనుంచి తొలగించి దాన్ని కోరలు లేని పాములా మారుస్తున్నారు. దేశ విభజన సందర్భంగా పాకిస్తాన్ ముస్లిం దేశంగా మారితే గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి పరిణితి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు భిన్నత్వంలో ఏకత్వం పరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రూపొందించి భారత్‌ను ప్రపంచం మెచ్చే ప్రజాస్వామ్య దేశంగా మార్చారని గుర్తు చేశారు. ఈ రకంగా లౌకిక స్ఫూర్తితో ఏర్పడ్డ ప్రజాస్వామ్యానికి మోడీ సర్కార్ వల్ల ప్రమాదం ఏర్పడ్డ నేపథ్యంలో ప్రజలందరూ ఐక్యంగా పోరాడలని హర్షమందర్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని గుప్పిట్లో ఉంచుకునేందుకు పెట్టుబడిదారి వర్గానికి చెందిన మార్కెట్ శక్తులు పాలకులను తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారని ఆరోపించారు. వారిని ఎదిరించి పాలకులు ఏం చేయలేని పరిస్థితి ఈ దేశంలో నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. అదాని లాంటి గుత్తా పెట్టుబడిదారులకు కేంద్రం అందిస్తున్న ప్రోత్సాహమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. వాటిని ప్రశ్నించే మేధావి వర్గాన్ని ఎన్ఐఏ లాంటి దర్యాప్తు సంస్థలతో అణచి వేస్తోందని గుర్తు చేశారు. ఊపా చట్టాన్ని ప్రయోగించి ప్రొఫెసర్ సాయిబాబా లాంటి హక్కుల ఉద్యమ కారులను పదేండ్లు నిర్బంధించారని విమర్శించారు. తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు బుల్డోజర్ జస్టిస్ అనే కొత్త ఆటవిక న్యాయాన్ని తెరపైకి తెచ్చి దానికి ప్రజామోదం ఉందని చెప్పే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదమని హెచ్చరించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రజా హక్కులకై పోరాడుతున్న వ్యక్తులపై రాజ్య నిర్బంధం గత కొన్నేండ్లుగా మరింత పెరిగిందని చెప్పారు. ప్రజల కోసం పని చేసే వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చైతన్య మహిళా సంఘం నేతలను అరెస్ట్ చేయడం, పౌరహక్కుల సంఘం ర్యాలీకి అనుమతివ్వక పోవడం లాంటి చర్యలు ఇందుకు అద్దం పడుతున్నాయని చెప్పారు. పౌర హక్కులను కాపాడుతానని అధికారంలోకి రాక ముందు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం పాత సర్కార్ బాటలో నడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైర్ సీనియర్ జర్నలిస్ట్ హర్ఫాఖానుం షేర్వాని మాట్లాడుతూ ఒక వర్గాన్ని టార్గెట్ చేసి వారి హక్కులను కాలరాసేందుకు కామన్ సివిల్ కోడ్‌ను బీజేపీ ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని విమర్శించారు. వారిని మెజార్టీ ప్రజలకు శత్రువులుగా చూపేందుకు కుట్ర సాగుతోందని చెప్పారు. దేశంలో మోడీ సర్కార్ అనుసరిస్తున్న ఫాసిస్ట్ దోరణులను ప్రశ్నించే వారిపై హిందూ వ్యతిరేకి, దేశ ద్రోహి అనే ముద్ర వేస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలకు దేశంలోని మెజార్టీ మీడియా సైతం వత్తాసు పలుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ "ఒక సైకిల్ దొంగ తనం చేసిన కేసులో ఓ వ్యక్తి పద్నాగేళ్లుగా జైల్లో మగ్గాడు. అతను ఎందుకు జైలు కెళ్లాడో జైలు అధికారులు, చట్టం, సర్కార్ మర్చి పోయింది. ఓ సామాజిక వేత్త పిల్ వేస్తే గాని బయటకు రాలేదు. తీవ్ర చర్చలు వాదోప వాదనల తర్వాత కోర్టు బాధితునికి రూ. 30 వేల నష్ట పరిహారం ఇచ్చి విడుదల చేసింది. ఇది ఈ దేశంలోని పోలీస్ వ్యవస్థ తీరు" అని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు ఎందుకు పెడుతున్నారో కూడా తెలియని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయనడానికి ఈ కేసు ఉదహరణ అని చెప్పారు.

దేశ వ్యాప్తంగా ఇలాంటి కేసుల్లో ఎంతో మంది జైల్లో మగ్గుతున్నారని అన్నారు. ప్రజలు తమ హక్కులను కాపాడుకునేందుకు స్వయంగా పోరాడాలని కోరారు. ప్రొఫెసర్ కాత్యయని విద్మహే మాట్లాడుతూ రామనాథం, పురుషోత్తం లాంటి ఎందరో నాయకులను రాజ్యం కాల్చి చంపినా మడమ తిప్పక 50 ఏండ్లుగా హక్కుల కోసం పోరాడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా సంఘటితంగా హక్కుల ఉద్యమంలో బాగస్వామ్యములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం నాయకులు లక్ష్మన్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలి

- మంత్రి జూపల్లికి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) ద్వారా వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కోరాయి. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి ఆయా సంఘాల రాష్ట్ర నాయకులు బి. వెంకట్, టి.సాగర్, ఆర్.వెంకట్‌రాములు, యం.డి. జబ్బార్ తదితరుల బృందం మంత్రికి వినతిపత్రం సమర్పించింది. ఈ అంశంపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ... వరి, మామిడి తోటల రైతులను ఆదుకునేందుకు వీలుగా నీటిని విడుదల చేసేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సిటీ కాలేజీలో బయోటెక్నాలజీ పోస్టుల ఖాళీలు..

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రభుత్వ సిటీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో తాత్కాలిక ప్రాతిపదికన బయోటెక్నాలజీ పీజీ తరగతులకు బోధించటానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పోస్టు గ్రాడ్యుయేషన్ లో 55శాతం ఉత్తీర్ణతతో పాటు అభ్యర్థులు పిహెచ్ డి, ఎం.ఫిల్, నెట్, స్లెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోడానికి అర్హులు అని తెలిపారు. అధ్యాపకులుగా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కళాశాల విద్య జారీ చేసిన నియమ నిబంధనలను అనుసరించి ఎంపికైనవారికి వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మార్చి 11వ తేది మధ్యాహ్నం 3 గంటలలోపు వారి ధృవ పత్రాలతో బయోటెక్నాలజీ శాఖాధిపతిని సంప్రదించాలన్నారు.

13న బీసీ మహిళ సాధికారత సదస్సు



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ కిరణం మాసపత్రిక ప్రధాన సంపాదకులు వంగాల బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఈనెల 13న బీసీ మహిళల సాధికారత సదస్సు నిర్వహిస్తున్నట్టు బాలరాజ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఆర్ కృష్ణయ్య, మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామి గౌడ్, చెక్కిళ్ళ రాజేంద్ర కుమార్, కళా జనార్ధన మూర్తి,వంగాల సుజాత, పైడిపల్లి స్వామి గౌడ్, కందగట్ల స్వామి, మడిపడిగె రాజు, పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, బద్దం ధనంజయ గౌడ్, అమత, గడ్డమీద అనురాధ గౌడ్, చిక్క రామదాస్, నీల శ్రీధర్, ముద్దగాని రామ్మోహన్ గౌడ్ హాజరవుతున్నారన్నారు. వంగ రాములు స్మారక సేవా అవార్డు ఆదర్శ సంస్థల పక్షాన బహుకరణ ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ప్రకటనలో కోరారు.

మహిళా శక్తిని గుర్తించి గౌరవించాలి

- అప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకెళ్తుంది
- సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ ఉపాధ్యాయ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకెళ్తుందని సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ ఉపాధ్యాయ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాది ఉపాధ్యాయ మాట్లాడుతూ మహిళలు విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం హైకోర్టు న్యాయవాది నవీన్ రాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను ఎదుర్కొనేందుకు ప్రతీ బాలిక తప్పని సరిగా కరాటే, కర్ర సాము, పలు విద్యల్లో శిక్షణ తీసుకోవాలని సూచించారు.సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షులు సుధా నాగేందర్ మాట్లాడుతూ ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలను కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహిస్తున్నారని, ఇది మహిళలు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుందన్నారు.తమ సంస్థ సుప్రీంకోర్టు బెంచ్‌ను హైదరాబాద్ తరలించేందుకు కృషి చేస్తుందని, త్వరలోనే ఇది ఫలిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రముఖ ఎన్.సీ.సీ ఆఫీసర్, కస్తూర్బా గాంధీ డిగ్రీ, పీజీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మేజర్ డి.జయసుధ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో సమాజం పట్ల అంతే శ్రద్ధ వహించాలని కోరారు.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు.ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్య సలహాలను పాటించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాదులు శ్రీధర్, ఫ్రాంక్లి వెంకటేశ్వర్లు, పి.సతీష్ తో పాటు హైకోర్టు, సుప్రీంకోర్టు, జిల్లా కోర్టు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు ప్రసంగించి మహిళా హక్కుల పట్ల జాగృతి పరిచారు.మహిళా రత్న అవార్డు 2024 అందుకున్న వారిలో మేజర్ డాక్టర్ డి.జయసుధ చౌదరి, డాక్టర్ రుమిలా సీతారాం కుమార్, పరమేశ్వరి జగారిలను ముఖ్య అతిథులు శాలువా, మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వర్షిత, మానస, నందిత, సహస్రి, వైష్ణవి, వాణి చందన, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ స్వామి ఆలోచనలు ముందుకు తీసుకెళ్తున్న వివేక్, వెంకట్

- మంత్రి పొన్నం ప్రభాకర్
- కాకా వెంకట్ స్వామి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాకా వెంకట్ స్వామి ఆలోచనలు వారి కుమారుడు వివేక్ వెంకట్ స్వామి ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్బీ స్టేడియంలో కాకా వెంకట్ స్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం క్రికెట్ టీ - 20 టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకట స్వామి , గడ్డం వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ కాక వారసత్వం లో పేద



వర్గాలకు న్యాయం చేయాలని కార్యక్రమాలు చేస్తూ పారిశ్రామికవేత్త గా , రాజకీయ వేత్త గా వివేక్ వెంకట్ స్వామి ముందుకు వెళ్తున్నారన్నారు. పార్లమెంట్ స్థాయిలో క్రీడా పోటీ లు నిర్వహించి ఫైనల్‌ను హైదరాబాద్ లో నిర్వహించారని చెప్పారు. సొంత కొడుకు కాకపోయినా కాకా రాజకీయ వారసత్వానికి తాను శిష్యుడిని అన్నారు. తాను ఎక్కడికి వెళ్లిన గర్వంగా చెబుతానని.. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వెంకట్ స్వామి , చొక్కారావు ,సత్యనారాయణ రావు వద్ద రాజకీయం నేర్చుకున్నానని తెలిపారు.అటువంటి పెద్ద మనిషి పేరు మీద జరిగిన టోర్నెంట్ లో బహుమతుల ప్రదానానికి పిలిచిన వంశీకి ధన్యవాదాలు తెలిపారు. క్రీడలను మరింత ప్రోత్సాహిస్తూ రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని కోరుతున్నానన్నారు.

కామ్రేడ్ రవన్న స్ఫూర్తితో ఐక్య విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం



- భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్

నవతెలంగాణ - ముషీరాబాద్

బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ రవన్న స్ఫూర్తితో బలమైన ఐక్య విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్ అన్నారు. ప్రతిఘటన పోరాట యోధుడు, సుదీర్ఘకాలం సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా ఉద్యమ బాధ్యతలు చేపట్టిన రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి సందర్భంగా విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు) జాతీయ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ పి.ప్రసాద్ (పి.పి) మాట్లాడుతూ రవన్న తన జీవితకాలమంత రహస్యంగా ఉంటూ విప్లవోద్యమానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు, గిరిజనులు, పేదలకు లక్షల ఎకరాల పోడు భూములు పంచిపెట్టారన్నారు. అనేక ఆదివాసి గూడేలను, గ్రామాలను నిర్మించి వారికి విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించారని తెలిపారు. నిత్యం ప్రజల తలలో నాలుక వలె అంటిపెట్టుకొని ఉంటూ ఆదివాసి ప్రజలకు గుండె ధైర్యాన్నిచ్చేవాడు అన్నారు. తన నాయకత్వంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అనేక పోరాటాలను నిర్మించిందన్నారు. పార్టీ ఐక్యత కోసం విప్లవోద్యమ నిర్మాణం కోసం నిరంతరం కషి చేసేవారని తెలిపారు. దేశం ప్రమాదంలో పడిందని ఇలాంటి విపత్కర కాలంలో కామ్రేడ్ రవన్న లాంటి వీరుల అవసరం ఎంత ఉందని ఆయన స్ఫూర్తితో ముందు కెళ్లడమే తనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఐఎఫ్‌టీయూ సీనియర్ నాయకులు బి.ప్రదీప్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, సత్య నారాయణ, పీడీఎస్‌యూ నాయకులు మహేష్,గడ్డం శ్యామ్,కంచనపల్లి శ్రీనివాస్, గౌతమ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ అమ్మకాల పెరుగుదలతో ఆర్థికంగా అభివద్ధి చెందిన వృత్తిదారులు



- కేవీఐసీ చైర్మెన్ మనోజ్ కుమార్
- 1234 యంత్రాలను పంపిణీ చేసిన కేవీఐసీ చైర్మెన్ మనోజ్ కుమార్

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

ఖాదీ ఉత్పత్తి, అమ్మకాల పెరుగుదలతో, గ్రామీణ భారతదేశంలోని వృత్తి దారులు ఆర్థికంగా అభివద్ధి చెందారని కేవీఐసీ చైర్మెన్ మనోజ్ కుమార్ తెలిపారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో టూల్‌కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కుమ్మరి , తేనె టీగల పెంపకం, తోలు పరిశ్రమ, అగర్బత్తి పరిశ్రమ, పేపర్ ప్లేట్ల తయారీ, వేస్ట్ వుడ్, టర్న్ వుడ్ క్రాఫ్ట్ , ఎలక్ట్రీషియన్లు పనిముట్లను చైర్మెన్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణలో 800 తేనె టీగల బాక్స్‌లు, 100 ఎలక్ట్రిక్ కుమ్మరి సారెలు, 120 వేస్ట్ వుడ్ టూల్ కిట్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. తెలంగాణకు చెందిన 1000 మంది శిక్షణ పొందిన వత్తిదారులు గ్రామోద్యోగ్ వికాస్ యోజన వివిధ వత్తులలో 1234 యంత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేతివత్తులను ప్రోత్సహిస్తుందన్నారు.

చేతివత్తులవారు 80 టర్న్ వుడ్ మెషీన్లు, 60 చింత పండు ప్రాసెసింగ్ మెషీన్లు, 40 అగర్బత్తి యంత్రాలను పంపిణీ ద్వారా ఉపాధి పొందుతారన్నారు.9 ఏండ్ల కాలంలో 'నయా భారత్‌కు నయా ఖాదీ' 'ఆత్మనిర్భర్ భారత్ క్యాంపెయిన్'కు కొత్త దిశానిర్దేశం చేసిందన్నారు.ఈ కాలం లో ఖాదీ ఉత్పత్తుల అమ్మకాలు నాలుగు రెట్లు పెరిగాయి అన్నారు. 9 ఏండ్లలో ఖాదీ వేతనాన్ని 33 శాతానికి పైగా పెంచడం వల్ల చేతివత్తుల వారు ఖాదీ పని వైపు మళ్లారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ రూ.1.34 లక్షల కోట్లను దాటిందని చెప్పారు. 9.50 లక్షల కంటే ఎక్కువ మందికి ఉపాధి సష్టించినట్టు చెప్పారు. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద 5 ఏండ్లలో 950 ఎలక్ట్రిక్ ఆపరేటెడ్ వీల్స్‌తో పాటు కుమ్మరులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో వారి జీవన ప్రమాణాలు, ఆదాయాలు పెరిగాయి అని తెలిపారు. చేతివృత్తుల వారితో గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కింద కేవీఐసీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 27 వేల మందికి పైగా కుమ్మరి సోదరులు సోదరీమణులకు ఎలక్ట్రిక్ ఆపరేటెడ్ వీల్స్ పంపిణీ చేసిందని, తద్వారా లక్ష మందికి పైగా కుమ్మరులకు సహాయం చేశామని అన్నారు. ఇదే పథకం కింద గ్రామాల్లో నివసిస్తున్న చేతివత్తిదారులకు 6000కు పైగా టూల్‌కిట్‌లు, యంత్రాలను పంపిణీ చేయగా, హనీ మిషన్ పథకం కింద 2 లక్షలకు పైగా బీ-బాక్సులు, బీ-కాలనీలు 20,000 మందికి పైగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టూల్‌కిట్‌ల తో పాటు, సికింద్రాబాద్‌లోని లయోలా అకాడమీ, హైదరాబాద్‌లోని సరోజినాయుడు మహిళా విద్యాలయలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీలు సెమినార్‌లలో విజయం సాధించిన వారికి బహుమతులు, సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



పవర్ బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ముషీరాబాద్

భోలక్ పూర్ డివిజన్ డీఎస్ నగర్ లో పవర్ బోర్ ను ఎమ్మెల్యే ముఠా గోపాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇక నుంచి బస్తీ వాసులకు మంచినీటి సమస్య ఉండదని తెలిపారు. ఈ పవర్ బోర్‌కు వస్తున్న కరెంట్ బిల్లు గురించి కూడా బస్తీ వాసుల మీద భారం పడకుండా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, గోవిందరాజ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, మహేష్, నర్సింగ్ రావు, దస్తగిరి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



41 రోజులకు చేరిన వివేకానంద బస్తీ రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో గాంధీనగర్ డివిజన్ లో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 41 రోజులకు చేరాయి. బాధితుడు వసంత్ కుమార్ కు శనివారం బీజేపీ ముషీరాబాద్ అసెంబ్లీ కో - కన్వీనర్ ఎం.నవీన్ గౌడ్ నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ఎంటీ కృష్ణ, నరేష్, గ్యనేశ్వర్,ఆనంద్ రావు,సంపత్ కుమార్,సునీత,ఇందు,పూజా రేఖ పలువురుపాల్గొన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ఈ దీక్షలను కొనసాగిస్తామని బాధితులు హెచ్చరించారు.

రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తాం

- మాస్ లైన్ ఆధ్వర్యంలో రవన్న సంస్మరణ సభలో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

రాయల సుభాష్ చంద్ర బోస్ (రవన్న) ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు తెలిపారు. సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి వి ప్రవీణ్ అధ్యక్షతన విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఎల్. పద్మలు హాజరై కామ్రేడ్ రవన్న చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవన్న సిద్ధాంతపరంగానూ, జాతీయ, అంతర్జాతీయ విషయాలను సీరియస్‌గా సంగ్రహించేవారన్నారు. పార్టీలో తనకు సిద్ధాంత విభేదాలు ఉన్నా క్రమశిక్షణ గల కార్యకర్తగా కొనసాగారన్నారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యాల కోసం పోరాడుతూ. ఆచరణాత్మకంగా అనేక విషయాలకు ఆదర్శనీయుడన్నారు. సమయపాలన, ప్రజల పట్ల ప్రేమ, అంకితభావం, నీతి, నిజాయితీల పట్ల ఎప్పుడు క్యాడర్‌కు బోధించేవడని తెలిపారు. రవన్న ఆశయాల బాటలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ పనిచేస్తుందన్నారు. సమసమాజ మార్పు కోసం పోరాడే లక్ష్యంతో, రవన్న ఆశయాలకు అనుగు ణంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందని గుర్తు చేశారు.ఈ సభలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, పీఓడబ్ల్యు నాయకులు వరలక్ష్మీ, లక్ష్మీబాయి, పీడీఎస్‌యూ నాయకులు అనిల్, పీవైఎల్ నాయకులు కృష్ణ, రవి, కిరణ్, ఐఎఫ్‌టీయూ అబ్దుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యనే ప్రామాణికంగా తీసుకోవాలి..

- ఫేర్వెల్ డే లో వక్తలు



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులు విద్యనే ప్రామాణికంగా తీసుకోవాలని గురు నానక్ హై స్కూల్‌లో ప్రధాన వక్తలు అన్నారు. కిషన్ బాగ్‌లోని గురు నానక్ హై స్కూల్లో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. ఆటపాటలతో కేరింతలు కొడుతూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ.. విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా విద్యనే ప్రమాణంగా చేసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గురుద్వారాల అధ్యక్షుడు గురు చరణ్ సింగ్ బగ్గా. సిక్ హెరిటేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు సర్దార్ ప్రీతం సింగ్, సిక్ హెరిటేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాయకులు బందర్ సింగ్, దర్శన్ సింగ్ .ఇక్బాల్ సింగ్, డాక్టర్ సర్జన్ సింగ్ తో పాటు ప్రిన్సిపాల్ రుక్సానా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



కణిక ఆధ్వర్యంలో మేటి మహిళా పురస్కారాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ ఇంక్లూషన్ అనే థీంతో ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న 2024 మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా రంగాలలో నిష్ణాతులైనటువంటి మహిళలను ఎన్నో సంస్థలు గౌరవిస్తూ వారికి ఒక ఉన్నతమైన స్థానాన్ని జ్ఞాపికలను అందజేస్తారు.మహిళా ఉపాధ్యాయులను గుర్తించింది. ఈసారి కణిక "కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక " అనబడే సమూహం 2018లో ప్రారంభించి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు సాహితీసేవ, సామాజిక సేవ విద్యారంగంలో తమవంతు సేవలను అందిస్తూ ఉన్నామని, కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలురమాదేవి కులకర్ణి అన్నారు. మీరు కణిక లో విశిష్టమైన సేవలనందించిన మహిళా మణులకు పురస్కారాలు అందజేయడమే కాకుండా, ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను కూడా వారు ఉచిత రీతిన సన్మానించి " కణిక -మేటి మహిళా" పురస్కారాన్ని అందజేశారు.

సాహిత్య రంగంలో కణిక ద్వారా సేవలందించిన వినీలా విజయదుర్గ, సత్య నీలిమ వలిపే, విజయ కుమారి బంధు, సత్యవతి దినవహి, వకుళా వాసు, ఉదయభాను బొల్లా ప్రగడ, మద్దెల సరోజన సాహితీ రంగంలో ఎన్నికయ్యారు. ప్రయివేటు విద్యారంగంలో సేవలు అందిస్తున్న అంకితభావం గల ఉపాధ్యాయినులలో శ్రీ వన్య కటికల, సారా జోనీత, వడ్లోజు ప్రసన్న, మానస, పల్లవి చంద్రిక భార్గవి రేణుక,శ్యామల, శైలజలు, కొరియోగ్రాఫర్ మిస్ విజయ, మాతృ హృదయంతో సేవలు అందిస్తున్న ఆయాలు లలిత, శీలలు "కణిక -మేటి మహిళా" పురస్కారాన్ని అందుకున్నారు.

కొన్ని ఏండ్లుగా బీఎంఎస్ వెల్నెస్ ద్వారా తమ దైన అద్భుతమైన సేవలు.. చైతన్యం ద్వారా వేల మందికి ఆరోగ్యాన్నిస్తూ మార్గదర్శనం చేస్తున్న వెల్నెస్ కోచెస్ అఖిలా రాజేష్, సంపూర్ణ గిరిలకు కూడా కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలురమాదేవి కులకర్ణి " కణిక -మేటి మహిళా" అవార్డును ప్రదానం చేశారు. కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు రమాదేవి కులకర్ణి, ప్రధాన కార్యదర్శి మిస్ విజయకులకర్ణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము వైభవంగా జరిగింది. సమాజంలో ఇప్పటికే గుర్తింపు పొందినటువంటి మహిళలకు ప్రత్యేకమైన గుర్తింపు అవసరం ఉండదు, గుర్తింపు లేకుండా అట్టడుగున ఉన్న ప్రతిభాపాటవాలు కలిగిన మహిళలను కూడా వెలికి తీసుకురావడం కణిక చేస్తున్నటువంటి కార్యక్రమాలలో ఒక భాగం అని, ఇది ఇంకా విస్తృతం చేస్తామని విస్మృతులవుతున్న మహిళల సామర్థ్యాలను బయటకు తీయడంలో కణిక ముందుంటుందని రమాదేవి కులకర్ణి తెలియజేశారు. వీరందరికీ జ్ఞాపికలు శాలువాలు చక్కని ప్రశంసా పత్రాలతో అభినందనలు అందజేశారు

పాల్ రావాలి.. పాలన మారాలి

- ఏపీలో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు పోటీ
- అప్పుల ఊబిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.ఎ.పాల్
- వరంగల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ
- మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాల్ రావాలి పాలన మారాలి అనే నినాదంతో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.ఎ.పాల్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్‌తో కలిసి డాక్టర్ కె.ఎ.పాల్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తమ పార్టీ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని చెప్పారు. తాము ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ మేరకు తమ పార్టీ కోర్ కమిటి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలతో చర్చలు జరుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. తాను విశాఖపట్నం లోక్ సభ నియోజక వర్గం నుంచి, బాబు మోహన్ వరంగల్ లోక్ సభ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నామన్నారు.ఏపీలో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు పోటీ చేస్తున్నామని తెలిపారు. దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, గతంలో కాంగ్రెస్ పార్టీ ఏడాదికి ఒక లక్ష కోట్లు అప్పు చేస్తే, బీజేపీ, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాలు నెలకు లక్ష కోట్ల చొప్పున అప్పులు చేశాయని, దేశం, రాష్ట్రాలలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజల సంక్షేమానికి, అప్పుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని కె.ఎ.పాల్ వివరించారు. 7 దశాబ్ధాలుగా కుటుంబ పాలనకు ప్రజలు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టారని, ఇకనైనా ఒకసారి తమ పార్టీకి అధికారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.అ నంతరం బాబు మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని, వరంగల్ లో పుట్టి, పెరిగిన తాను ఆ ప్రాంతా ప్రజలకు సేవలు చేయడానికి ప్రజా శాంతి పార్టీలో చేరి వరంగల్ నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు.దేశంలో అవినీతి, అప్పులు లేని పాలన రావాలంటే కె.ఎ.పాల్ అధికారంలోకి రావాలన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రోశయ్య ప్రజా శాంతి పార్టీ ప్రధాన కార్యదర్శి మమతా వెంకట్ రెడ్డి, కోశాధికారి జ్యోతి బెగల్, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు ధనరాజ్, సుబ్బారావు, పి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకున్న బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ భవాని ప్రసాద్ మాస్ లీడర్ తదితరులు.
నవతెలంగాణ- అంబర్‌పేట



సాయిస్ ఫిట్‌నెస్ జిమ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ప్రతిభ చాటాలని సాయిస్ ఫిట్‌నెస్ జిమ్ యజమాని కంసాని యాదిరెడ్డి అన్నారు. శనివారం చక్రిపురం చౌరస్తాలోని సాయిస్ ఫిట్‌నెస్ జిమ్‌లో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలనికి అనుకూలంగా చైతన్యం కావాలన్నారు. సమానత్వం కోసం మగవారితో పోటీపడాలన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి జిమ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సాయిస్ ఫిట్‌నెస్ జిమ్ కోచ్‌లు నాగరాజు, కృష్ణ, మహిళలు సునైనా, శ్రీరాణి, నిహారిక, భావన, శరణ్యం, సాహితి, తేజు, అనంత్ లక్ష్మి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతి

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రేమ పేరుతో ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరా జు తెలిపిన వివరాల ప్రకారం.. గీతా పరిచా అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి జవహర్‌నగర్‌లోని అరుంధతీ నగర్ సీఆర్‌పీఎఫ్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటుం ది. ఆమె భర్త పూర్ణచంద్ర పరిచా అనారోగ్యానికి గురై జార్ఖండ్‌లోని రాంచిలో ఉన్న ఓ ఆస్పత్రిలో చేరడంతో ఆమె జనవరి16వ తేదీన తన భర్తను చూడడానికి వెళ్లింది. మరుసటి రోజు ఆమె చిన్న కూతురు స్వప్న పరిచా (26) ఓడిశాకు చెందిన మంటూ అనే వ్యక్తిని ప్రేమిస్తున్నానని అతడితో వెళ్లిపో తున్నానని తన తల్లికి ఫోన్ చేసి వెళ్లింది. అప్పటి నుంచి స్వప్న పరిచా తన ప్రేమికుడు మంటూ ఇద్దరూ గీతా పరిచాకు ఫోన్‌లో అందుబాటులో ఉన్నారు. వారం రోజులుగా ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. దీంతో చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతికినా వారి ఆచూకి లభించక పోవడంతో గీత పరిచా శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి



- ముందస్తు అడ్మిషన్ల పేరుతో వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఫీజుల దోపిడిని అరికట్టాలని, ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యా వ్యాపారం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఉప్పల్ డిపో పరిధిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, ఫీజుల పేరుతో లక్షలాది రూపాలయను దోపిడీ చేస్తున్నాయన్నారు. ప్రయివేట్ విద్య పేదలకు అందని ద్రాక్షగా మారిందని వాపోయారు. ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, నోట్ బుక్స్ పేరిటా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడికి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడంతో విద్యా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలు లేవని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో అధికారులకు కళాశాల యాజమన్యాలు ఇచ్చే మామూళ్లకు లొంగి అనుమతులు ఇస్తే కార్పొరేట్ యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని విమర్శించారు. ఫీజుల నియంత్రణకు ఎన్ని చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, దుర్గా ప్రసాద్, అరవింద్, సాయి, బబ్బీ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్‌లోని శాంతి యూత్ క్లబ్ వారు మహా శివరాత్రిని పురస్కరించుకుని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది చాందిని (సర్కిల్) మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 36 జట్లు పాల్గొనగా మొదటి మ్యాచ్‌ను కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్‌తో కలిసి ఎమ్మెల్యే టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1959లో స్థాపించిన శాంతి యూత్ క్లబ్ వారు 65 ఏండ్లుగా క్రీడా, సాంఘిక, సంక్షేమ కార్యక్రమలు నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి యూత్ క్లబ్ సలహాదారు ఫైళ్ల ప్రవీణ్, నిర్వాహకులు కోయలకొండ రాజేష్, రఘు, శశి, సంపత్, శ్రీనివాస్, మెహ్రాజ్ పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

రంజాన్ పండుగ ఏర్పాట్లపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం సైనిక్‌పూరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మతపెద్దలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ, జలమండలి, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ అధికారులతో మాట్లాడి రంజాన్ పండుగకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ ఇన్‌చార్జి ఎంకే. బద్రుద్దీన్, అలీమ్, ఎండీ. రహీమ్, షరీఫ్, ఇమ్రోజ్ ఖాన్, ఎండీ. రఫీక్, నయీమ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో సమీక్ష



రంజాన్ పండుగా ఏర్పాట్ల దృష్ట్యా కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్ స్థానిక మసీదులను ముస్లిం మత పెద్దలతో కలిసి శనివారం సందిర్శంచారు. అనంతరం వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరా, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, జవాన్ యాదగిరి, ఎలక్ట్రిసిటీ రాజు, డివిజన్ మైనారి టీ అధ్యక్షుడు అలీముద్దిన్, సెక్రెటరీ నిస్సార్ అహ్మద్ గోరి, మహ్మద్ అయాజుద్దీ న్, మహ్మద్ షకీల్ జమా, ఎండీ. సలీం, ఎండీ. ముజాహిద్, ఎండీ. అస్గర్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

పార్వతీ పరమేశ్వరుల కల్యాణానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీ ఫేజ్ -2లోని విఘ్నేశ్వర ఆలయంలో నిర్వహించిన శ్రీపార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ నాయుడు, ఉపాధ్యక్షులు రాజాచారి, సెక్రటరీ రమేష్, కోశాధికారి శివాజీ, జలగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే దృష్టి
- ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఎవరినీ ఉపేక్షించం
- ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో/ఉప్పల్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికలప్పుడే రాజకీయాలు..ఆ తర్వాత అభివృద్ధిపైనే మా దృష్టి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ నల్లచెరువు దగ్గర రూ.119.80 కోట్లతో సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను రాష్ట్ర మంత్రులు దిద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మంద ముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంపై, ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగహన తనకు ఉందన్నారు.హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ హయాంలోనే ముందడుగు పడిందన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే 25 ఏండ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జా విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. దీనిపై సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. హైదరాబాద్‌లోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీల్లోని మురుగును శుద్ధి చేస్తామన్నారు. ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. హైదరబాద్‌ను దేశానికే తలమానికంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లోని సమస్యలు పరిష్కరించాలి



- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే బండారి వినతి

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ ప్రాంతంలో చెరువులు కబ్జాలకు గురవడంతో పాటు అనేక చెరువుల్లో గుర్రపు డెక్క సమస్య ఉందని సీఎంకు తెలిపారు. దీనికి స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కృషితో నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు.

రూ.1580 కోట్లతో ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్

- శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయినపల్లి డైరీ ఫామ్ వరకు
- రూ.306.12 కోట్ల బ్యాంకు రుణాలను మహిళా సంఘాలకు అందజేత
- రూ.5 లక్షలున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్‌కు జీరో బిల్లు అందిస్తున్నాం
- రూ.500 సిలిండర్
- సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

బ్యాంకులు మహిళలకు రుణాలు ఇవ్వడం ఒకప్పటి మాట.. నేడు మహిళలే బ్యాంకులకు రుణాలు ఇచ్చే స్థాయికి ఎదిగారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయినపల్లి డైరీ ఫామ్ వరకు రూ.1580 కోట్లతో చేపట్టిన గ్రేటర్ సిటీకి మణిహారం ఉత్తర తెలంగాణకు ముఖద్వారం అయిన ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 24 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. రూ.5 లక్షలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచి పేదలకు భరోసా కల్పించామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లును ప్రభుత్వం అందిస్తుందన్నారు. రూ.1200 ఉన్న సిలిండర్‌ను కేవలం రూ.500 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన 7 స్టాల్స్ సందర్శించి మహిళలు తయారు చేసిన ఉత్పత్తులపై అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి ముఖా ముఖిగా మాట్లాడుతూ.. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా జీరో వడ్డీ రుణాలను అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ఆడబిడ్డల పేరు మీదే ఇస్తామని చెప్పారు. ఏప్రిల్ నుంచి విజయ డైరీ పాల విక్రయ ఖాతాదారులకు నాలుగు శాతం బోనస్ అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. లక్షాధికారులుగా ప్రగతి పథంలో దూసుకుపోతున్న మహిళలను కోటీశ్వరు లుగా చేస్తామన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామన్నారు. ఈనెల 12వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో లక్ష మంది మహిళలతో సమాజానికి మహిళా శక్తిని చాటే దిశగా సమావేశం ఏర్పాటు చేయను న్నామన్నారు. ఈ సందర్భంగా రూ.306.12 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళల కు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఐటీ శాఖమంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజన్, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్,హెచ్ఎండీఏ జాయింట్ సెక్రెటరీ ఆమ్రపాలి, జడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్..బీజేపీ గూటికి కౌకుంట్ల చంద్రారెడ్డి?



నవతెలంగాణ-కీసర

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగలనుంది. నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరనున్నారు. బీఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండటంతో పాటు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ మారుతారనే ప్రచారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కీసర మండలంలో రాజకీయ చాణిక్యుడిగా పేరొందిన కౌకుంట్ల చంద్రారెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో ఎంతో మంది ఎంపీపీలను, సర్పంచ్‌లను, ఎంపీటీసీల ను, కౌన్సిలర్‌లను, ఉప సర్పంచ్‌లను, వార్డు సభ్యుల గెలుపులో తనదైన పాత్ర పోషించారు. నాగారం మున్సిపల్‌గా ఏర్పడిన తర్వాత మున్సిపల్ చైర్మెన్‌గా ఎన్నికై మున్సిపాలిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారు. బీఆర్ఎస్‌లో ఎంతో పేరున్న కౌకుంట్ల చంద్రారెడ్డి బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలోకి చేరుతున్నారనే వార్త ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

దేశ ప్రగతికి మహిళలే ఆధారం : ఈటల జమున



నవతెలంగాణ-అల్వాల్

నవ సమాజంలో దేశ ప్రగతికి మహిళలే ఆధారమని ఈటల జమున రాజేందర్ అన్నారు. శనివారం అల్వాల్ పట్టణ పరిధిలోని అంజనాపూరి కాలనీలో బీజేపీ నాయకురాలు మోయ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ ఒక అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, అన్ని విధాల సేవలు అందిస్తూ దేశ ప్రగతికి కూడా ఆధారంగా నిలుస్తుందన్నారు.అనంతరం అంగన్వాడీ టీచర్లను, కాలనీలోని మహిళలను శాలువాలతో సత్కరించారు. అంతకుముందు ముఖ్యఅతిథిగా హాజరైన జమునను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.పద్మిని, ప్రతిభ, సుజాత, రజనీకాంత్, అంజలీదేవి, ప్రసన్న, దండుగుల వెంకటేష్, మల్లికార్జున్ యాదవ్, అజయ్‌రెడ్డి, ప్రదీప్, గోపి, స్థానిక కాలనీవాసులు గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, స్థానిక కాలనీల మహిళలు పాల్గొన్నారు.

'ఖైతలాపూర్ సర్వే నెంబర్ 975లో అక్రమ నిర్మాణం'

- 'కోర్టు ఆర్డర్‌ను లెక్క చేయని వైనం'
- నోటీసులు అంటించి బాధితులు ఆందోళన
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తమకు చెందిన భూమిలో కోర్టు ఆర్డర్‌ను లెక్క చేయకుండా నిర్మాణాలను కొనసాగిస్తున్నారంటూ గుంటి ప్రమీలతో పాటు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ స్టేటస్ కో ఆర్డర్ ఉన్నా కూడా నిర్మాణాలను ఆపడం లేదని మండిపడ్డారు. సర్వే నెంబర్ 975లో ఒక ఎకరా పదిహేనున్నర గుంటలు లేదా 6716 చదరపు గజాలు తమకు చెందిన భూమిగా బాధితులు పేర్కొన్నారు. ఖైతలాపూర్ గ్రామం కూకట్‌పల్లికి చెందిన గుంటి ప్రమీలకు సంబంధించిన భూమిలో సతీష్ అగర్వాల్‌తో పాటు ఆయన కుటుంబీకులు అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపించారు. శనివారం బాధిత కుటుంబీకులు నిర్మాణ స్థలంలో ల్యాండ్ డిస్ప్యూట్‌కు సంబంధించిన నోటీసులను అంటించి నిరసనను తెలిపా రు. కోర్టు ఆర్డర్ ఉన్న నిర్మాణాలను కొనసాగించడం పై మండిపడ్డారు. అక్రమార్కులకు అధికారులు వంత పాడుతున్నారని, వారి అండ చూసుకొని రెచ్చి పోతున్నా రంటూ వెల్లడించారు. నిషా అగర్వాల్, వేణు గోపాల్ అగర్వాల్, సతీష్ అగర్వాల్ అనే ముగ్గురు వ్యక్తులతో పాటు అభిషేక్ అగర్వాల్, ఉమేష్ అగర్వాల్, మహేష్ కుమార్ అగర్వాల్, నందిని అగర్వాల్, సునంద అగర్వాల్, ఫూల్ చంద్ అగర్వాల్ తనకు వారసత్వంగా వచ్చిన భూమిలో తన అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నట్లు గుంటి ప్రమీల తెలిపారు. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా అధికారులు హనీష్ కన్ స్ట్రక్షన్ అధినేత భక్త వచల్ రెడ్డికి సహకరిస్తూ అనుమ తులను మంజూరు చేశారని తెలిపారు. కోర్టు తమకు వారసత్వ భూమిపై హక్కులను కల్పించినా బెదిరింపులకు పాల్పడుతున్నారని వెల్లడించారు. స్థానిక జీహెచ్ఎంసీ అధికారుల అండ చూసుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్న ట్లు పేర్కొన్నారు. స్టేటస్ కో ఆర్డర్ ఐఏఎన్ 1459/2022, ఓస్ నెంబర్ 360/2022తో మూడవ అడిషనల్ జిల్లా జడ్జ్ తీర్పును ఇచ్చినా వాటిని అమలు చేయడం లేదని వాపోతు న్నారు. వెంటనే నిర్మాణాన్ని నిలుపుదల చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని గుంటి ప్రమీల కోరారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి సతీష్ అగర్వాల్ తో పాటు నిర్మాణ దారుడు భక్త వచల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు న్యాయం

- ప్రజలంతా కాంగ్రెస్ ఉన్నారు..
- రెడ్డి శెట్టి శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్
- ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి మేడ్చల్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలోని ప్రజలంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బల్లి రోజా శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జమాల్‌పూర్ నవీన్ కుమార్, అలగిరి చిత్ర సుబ్రహ్మణ్యం, మారగోని నాగరాణి వెంకటేష్ గౌడ్, కుతాడి సాయికుమార్, కారింగుల నిహారిక గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొబ్బిలి మంజుల, కల్లేపల్లి సదానంద్, కాయిత రాజు యాదవ్, మహిళ అధ్యక్షురాలు నారిశెట్టి కిరణ్, దేవేందర్ రెడ్డి, డీఎస్ఎస్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ గౌడ్, అబ్బగోని రాజుగౌడ్, దయాకర్‌చారి, లంబడి లక్ష్మణ్, కాయిత రాజు యాదవ్, అనంతలక్ష్మి, మందుల రజిత గోపాల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్-2 కాలనీలో శుక్రవారం రాత్రి మహాశివరాత్రి వేడుకలు కాంగ్రెస్ మున్సిపల్ నాయకుడు సద్ది సుదర్శన్‌రెడ్డి కుమారుడు సద్ది సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం శివ పార్వతుల కల్యాణోత్సవాని సద్ది సుదర్శన్‌రెడ్డి, సద్ది సందీప్‌రెడ్డిలు కుటుంబ సమేతంగా నిర్వహించారు. అనంతరం లక్ష దీపాలను వెలిగించారు. శివరాత్రి జాగరణలో భాగంగా డాక్టర్ అనంతలక్ష్మితో భక్తి ప్రవచనాలు, జబర్దస్త్ ఫేం గుండు మురళీ అండ్ టీంతో కామెడీ ప్రదర్శన, శివభక్తి గీతాలకు ఏర్పాటు చేసిన భాస్కర్ ఆర్కెస్ట్రా సంగీత కచేరి ఆహుతులను ఆకట్టుకున్నాయి. భక్తులు భక్తి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, భజనలు, కోలాటం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శివ పార్వతులు, గణపతి, కుమారస్వామి విగ్రహాలతో పాటు పలుదేవతా మూర్తుల విగ్రహాలతో ఏర్పాటు చేసిన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించిన సద్ది సందీప్ రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల, మున్సిపల్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన జిల్లా వైద్య ,ఆరోగ్య అధికారి డాక్టర్. టి రఘునాథస్వామి (ఎన్‌హెచ్‌ఎం) కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఇటీవల అనేక ఖాళీల గురించి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. జిల్లా కలెక్టర్ వెబ్‌సైట్‌లో తాత్కాలిక జాబితా నవీకరించబడింది. అదనంగా, మిగిలిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కోసం కాలక్రమం క్రింది విధంగా జారీ చేయబడింది: -
తాత్కాలిక మెరిట్ జాబితా ప్రదర్శన అభ్యంతరాల సమర్పించడం కోసం: 11/03/2024
అభ్యంతరాలు మరియు అభ్యర్థుల ప్రత్యుత్తరాల స్వీకరణకు చివరి తేదీ: 11/03/2024 సాయంత్రం 5:00 గంటల వరకు - తుది మెరిట్ జాబితా మరియు ఎంపిక జాబితా ప్రదర్శన: 11/03/2024
కౌన్సెలింగ్ తేదీ: 12/03/2024 అభ్యర్థులందరూ ఈ తేదీలను గమనించాలని మరియు రిక్రూట్‌మెంట్ టైమ్‌లైన్‌కు తప్పకుండా కట్టుబడి ఉండాలని డాక్టర్ టి. రఘునాథస్వామి తెలిపారు.

నవతెలంగాణ- సిటీబ్యూరో

అన్నదానంలో పాల్గొన్న పుప్పాల భాస్కర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అన్ని దానాల్లో కెల్లా అన్న దానం మిన్న అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కన్వీనర్ పుప్పాల భాస్కర్. శనివారం శ్రీ రామ లింగేశ్వర మున్నూరు కాపు సంఘం కీసరలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పుప్పాల భాస్కర్ పాల్గొన్నారు. పర మేశ్వరి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కీసర కమిటీ మామిళ్ల శ్రీనివాస్, చిన్న మహేందర్, దేవరజ్, మురారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

- దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము
- కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు



నవతెలంగాన-సిటీబ్యూరో

లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గాదేపాక మధు కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్‌ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతు వినిపించకుండా, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఆగడాలను అరికట్టేందుకు, ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం తిప్పికొట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ డా. వివి రావు, ఉభయ రాష్ట్రాల మాజీ చీఫ్ ఇంజనీర్ ఎమ్ఏ కరీం, ఆర్టిఐ కార్యకర్తలు, పిట్టల ఈదయ్య, పెరక అభిలాష్, నజీర్, లుక్మాన్, వంగాల మల్లేష్, చేడె మహేందర్, పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా పాదచారుల వంతెనలు

- రద్దీ ప్రాంతాలను వదిలేసి అవసరం లేని చోట నిర్మాణాలు
- పాదచారులు ఎక్కేవారు, దిగేవారు లేక నిరుపయోగంగా..
- జీహెచ్ఎంసీ నిధులు దుర్వినియోగం
- శోభన సెంటర్‌లో నిర్మించాలని ప్రజల కోరిక



నవతెలంగాణ-బాలానగర్

పెరిగిన రద్దీ వాహనాల సంఖ్య కారణంగా పాదచారులపై వంతెనలకు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఇవి కావాలని అనేక ప్రాంతాల్లో ప్రజల నుంచి డిమాండ్ ఉంది. కానీ ఎక్కడ అవసరమన్నది మాత్రం..అధికారులే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవసరమైతే అధ్యయనం కూడా చేయాలి. కానీ ఇదేమీ లేకుండానే వినతి పత్రం వచ్చిందని గుడ్డిగా నిధులు గుమ్మరిస్తే చివరికి దుర్వినియోగం కాకమానదు. వాస్తవంగా ఇవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవి. రూ. కోట్ల నిధులు వెచ్చిస్తేనే ఒక వంతెన అందుబాటులోకి వస్తుంది. అలాంటి ఏర్పాట్ల విషయంలో పక్కా ప్రణాళిక లేకపోవడం.. కనీసం అధ్యయనం చేయకపోవడం ఆందోళన కలిగించే అంశం... బాలానగర్ రహదారి దాటాలంటే జనం పడే అవస్థలు వర్ణనాతీతం. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన పాదచారుల వంతెనలు ప్రజలకు అందుబాటులోకి వచ్చినా అవి అలంకార ప్రాయంగా మారాయి.

ఫిరోజ్ గూడ వద్ద అలంకారప్రాయం

బాలానగర్ ప్రధాన రహదారి ఫిరోజ్గూడ వద్ద కొన్నిమాసాల క్రితం వినియోగంలోకి తీసుకొచ్చిన రూ. 3 కోట్లతో నిర్మించిన పైవంతెనను ప్రారంభం నుంచి ఒక్కరు కూడా వినియోగించుకోవడంలేదు. ఒక్కరైనా ఎక్కడకుపోతారా? అంటూ ఇక్కడ నియమించిన సెక్యూరిటీ గార్డులు ప్రతిరోజు ఎదురు చూడడమేగాని.. ఒక్కరైనా వస్తే ఒట్టంటూ వారు పేర్కొనడం గమనార్హం. వాస్తవంగా ఇదే రోడ్డులో బాలానగర్ శోభన సెంటర్ వద్ద నిత్యం వందలాది మంది జనం ఫతే నగర్ నుంచి బాలానగర్కు విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులు, ఉద్యో గులు, మహిళలు రోడ్డు దాటుతుం టారు. ఇక్కడ అవసరం ఉండగా ఎవరో వినతిపత్రం ఇచ్చారని ఫిరోజ్ గూడలో ఏర్పాటుచేసి రూ. 3 కోట్లు బూడిదలో పోశారు మన అధికారులు. మూసాపేట జంక్షన్లో తుది దశలో ఉంది. ప్రజలకు తప్పనిసరిగా ఉపయోగపడుతుంది. ఇదిలా ఉంటే కేపీహెచీకాలనీ జేఎన్టీయూ రోడ్డు మంజీరా మెజెస్టిక్ గార్డెన్ వద్ద మూడేళ్ల క్రితం ప్రారంభించినా అలంకారప్రా యంగా మార్చిన ఘనత కూడా మన అధికారులకే దక్కుతుంది.

శోభన సెంటర్లో ఏర్పాటు చేయండి

బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన బస్టాప్ వద్ద ప్రమాదాలను అరికట్టేందుకు బాలానగర్ మండలంలోని శోభన సెంటర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక చాలా ప్రమాదాలు జరుగుతు న్నాయి. ఇటీవల ముగ్గురు వ్యక్తుల వరకు చనిపోయారు. మరికొంత మంది గాయాలపాలవుతున్నారు. రోజు రోజుకు ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయని, ఇటీవల సీపీఐ (ఎం) పోరాటాలు చేస్తున్నా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఏమీ పట్టనట్లు వ్యవరిస్తున్నారు. ఫిరోజ్‌గూడలో ఉపయోగం లేని దగ్గర ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ విధులను దుర్వినియోగం చేశారని,. శోభన బస్ స్టాప్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక బాలా నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలు ఫతేనగర్, వాల్మీకినగర్, శోభన కాలనీల నుండి పలువురు విద్యార్థులు చదువుకోవడానికి అష్టకష్టాలు పడుతూ కావస్తు న్నారు. రోడ్డు దాటే క్రమంలో ఏ క్షణమైనా ప్రమాదాల బారిన పడవచ్చని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రజా ప్రతి నిధులు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



ఐలాపురం రాజశేఖర్ (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

కబ్జాకు గురైన చెరువులు, కుంటలపై కలెక్టర్ చర్యలు అభినందనీయం

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

దుండిగల్ చిన్న దామెర చెరువుపై జరిగిన అక్రమ నిర్మాణాలను కులగొట్టి, చెరువులను కాపాడటానికి పూనుకోవడం మాంచి నిర్ణయమని దాన్ని సీపీఐగా స్వాగతిస్తున్నామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా.మహేష్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెరువు కబ్జాకు గురవుతుందని స్థానిక సీపీఐ నాయకులు నాగేష్ 2010 లోనే కోర్టును ఆశ్రయిస్తే అతడిని బెదిరించి కుటుంబాన్ని ఆగం చేసారని ఇప్పుడెమో అది రాజకీయ కుట్రగా ప్రతిపక్ష నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దీన్ని కొందరు రాజకీయ ప్రేరేపిత చర్యగా అభిప్రాయ పడుతున్నారాని, అది వాస్తవం కాదని, నిజంగానే చెరువులను కాపాడటానికి తీసుకున్న నిర్ణయంగా ప్రజలు భావించాలంటే నియోజ కవర్గ పరిధిలోని కబ్జాకు గురయిన అన్ని చెరువులను కాపాడాలని సీపీఐగా పత్రిక ప్రకటనలో డిమాండ్ చేసారు. ప్రతిపక్షంలో ఉన్న, రేవంత్ రెడ్డిని గట్టిగా ఎదుర్కొంటున్న వారిపై ఇలాంటి దాడులు చేస్తున్నారనే అభిప్రాయం పోవాలంటే నియోజకవర్గంలో కబ్జాకు గురైన జగద్గిరిగుట్ట, గాజుల రామరం పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువు, గాజులరామరం చింతల్ చెరువు, బంధం చెరువు, చర్చ్ గగిలాపూర్ లోని లక్కుకుంటా కసారం చెరువు, సుభాష్ నగర్ ఫ్యాక్స్ సాగర్, నాల, సురారం లింగం చెరువు, పెద్ద చెరువు, కొత్త కుంట, ఎన్నా చెరువు, కట్టు కాలువ, వడ్డే వాని కుంట, మైబు చెరువు, చిన్న బంధం చెరువు, అంబిర్ చెరువు తదితర ఇంకా అనేక చెరువులలో నెలకొన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కాపాడితే మీకు రాజకీయం అంట కట్టారని అభిప్రాయం పడ్డారు. ఒకవేళ ఒక్క చిన్న దామెర్ చెరువు వద్ద హడావుడి చేసి తరువాత ఎటువంటి చర్యలు తీసుకోకుండా, ఇతర చెరువులను కాపాడకుండా అలాగే వదిలేస్తే మాత్రం ప్రజలు కచ్చితంగా అది రాజకీయ కుట్రగా భావించి మీకు కూడా రాజకీయం అంతకట్టు తారని అన్నారు. కేవలం చెరువులే కాకుండా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి, వేలాది కోట్ల విలువ చేసే భూమి గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతం అయ్యిందని సీపీఐగా పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కూడా అన్యాక్రాంతం అయ్యిన చెరువులు, భూములను కాపాడుకోవడానికి కృషి చేయాలని, దానికి సీపీఐగా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి కూడా బుకబ్జాదారుల పై కఠిన నిర్ణయం తీసికుంటే ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా కనిపిస్తోందని లేకపోతే దొందు దొందే అని తెలిపారు.

డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మాదారం సుజనాకర్ రెడ్డి



- నియామక పత్రాన్ని అందించిన కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు నరేష్

నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా మాదారం సుజనాకర్ రెడ్డి నియామకం అయ్యాడు. ఈ నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి ఆమోదించగా, కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు నరేష్ నియామక పత్రాన్ని మాదారం సుజనాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాదారం సుజనాకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు తనవంతు కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 2 పార్లమెంటు స్థానాలను కేటాయించాలి



- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి, గజ్జెల కాంతం, బూదాల బాబురావు

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని పిడమర్తి రవి, గజ్జెల కాంతం జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుదాల బాబురావు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు స్థాయి మాదిగల సమ్మేళనం కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన గజ్జలకాంతం మాట్లాడుతూ రిజర్వ్ స్థానాల్లో రెండు పార్లమెంటు స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని, జనరల్ స్థానంతో అటు మాదిగలకు కేటాయించాలని. గత ప్రభుత్వ హయాంలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని వారు అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మాదిగ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి డాక్టర్ పిడమర్తి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు నియోజకవర్గం స్థాయి మాదిగ సమ్మేళనం ఈ నెల 10 నుంచి ప్రారంభమవుతుందని, ఇందులో మొదటగా జహీరాబాద్ పార్లమెంటు స్థాయి మాదిగ సమ్మేళనం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదన్న, జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుదాల బాబురావు, మహా ఎంఆర్పీఎస్ అధ్యక్షులు నర్సింగరావు, జలజ దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగులయ్య, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్, చింతయ్య, సంజీవ్, రాములు విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్,పరిధి ఉమాదేవినగర్ ప్రాంతంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్థానిక సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్ష విడిచిన భక్తులు సాయంత్రం పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ సభ్యులు కూరపాటి కరుణాకర్ రాజు, ఎస్.కృష్ణమూర్తి గుప్తా, కూరపాటి శ్రీరామరాజు, పి.రాములు గౌడ్,ఎం.అశోక్ చారి, బి.సూర్యారాజు, భీమ్ సింగ్, యూత్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, శంకర్, క్రాంతి కాలనీవాసులు పాల్గొని పూజలు చేశారు.

ప్రతిభను వెలికితీస్తే ఉన్నతులుగా ఎదుగుతారు

- మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి
- బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో సందడిగా ఫుడ్ ఫెస్ట్ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు విద్యతో పాటు ఆయా రంగాలలో వారిలోని ప్రతిభ వెలికి తీస్తే ఉన్నతులుగా ఎదుగుతారని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ రంగారెడ్డినగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన "ఫుడ్ ఫెస్ట్ 2024" కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా ట్రస్మ ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. చదువుతో పాటు నోరూరించే రుచులతో (నార్త్, సౌత్)వంటకాలు తయారుచేసిన పదార్థాలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అప్పుడే వారు ఉన్నతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ వినోద్ జాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలకనుగుణంగా ప్రోత్సహిస్తూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో విద్యా బుద్ధులు, సామాజిక విలువలు నేర్పిస్తు వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు కోల వెంకటేష్ ముదిరాజ్, సిహెచ్ నర్సింహులు గౌడ్, పోరంకి శ్యాంప్రసాద్ రాజు, మధు కుమార్, పాఠశాల ఇన్‌చార్జి ఆయేషా, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగించుకోవాలి



- కార్పొరేటర్ బి. విజయశేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు,దాతలు,స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి కాపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పంచశీల కాలనీ ప్రాంతంలో (మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సూరారం) మల్లారెడ్డి సేవా ట్రస్ట్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు వరమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం నాయకులకు, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే సుమారు 150 మంది పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పెండ్లి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎమ్.ఏ.రహీం, డివిజన్ కోఆర్డినేటర్ అభిరామ్ గౌడ్, స్థానిక బస్తీ వాసులు, సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విదేశీ విద్య కోసం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్



నవతెలంగాన-సిటీబ్యూరో

విదేశాల్లో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించి, వారి సందేహాలను నివృత్తి చేసేందుకు విద్యా సలహా సంస్థ నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ శనివారం హయత్ ప్లేస్‌లో విజయవంతంగా ముగిసింది. అగ్రశ్రేణి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవప్రదమైన ప్రతినిధులు, అడ్మిషన్ ప్రతినిధులు హజరయ్యారు. విదేశాలలో చదువుతున్న వివిధ అంశాలను చర్చించడానికి విద్యార్థులతో ప్రత్యక్ష పరస్పర చర్యను ఈ వేదిక ఏకం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌ల చైర్మెన్ సిహెచ్ మల్లా రెడ్డి, సీబీఐటీ ప్రొఫెసర్ ప్లేస్‌మెంట్స్ హెడ్ ఎన్ఎల్ఎన్ రెడ్డి, సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ సీవీ నర్సింహులు హజరై ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఇంక్యుబేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెంటర్ స్థాపనకు మల్లారెడ్డి యూనివర్సిటీ, గ్లోబల్ ట్రీ మధ్య సహకారాన్ని ప్రకటించారు. 50కి పైగా విదేశీ విశ్వవిద్యాలయాలు ఆన్-ది-స్పాట్ ఆఫర్‌లు, తక్షణ స్కాలర్‌షిప్ నిర్ణయాలు, ఉచిత ఐఈఎల్‌టి ఎస్ శిక్షణ, వీసా ఫీజు మినహాయింపులతో సహా అనేక ప్రయోజనాలను అందిస్తున్న ఈ ఫెయిర్‌ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్లోబల్ ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ ఆలపాటి అతని బృందాన్ని అభినందించారు. మల్లారెడ్డి యూనివర్శిటీ, ఎంఎల్ఆర్ ఐటి, సీఎంఆర్, వర్ధమాన్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీని కలిగి ఉన్న మల్లా రెడ్డి గ్రూప్ ఆధ్వర్యంలో, ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు ఆహ్వానం పంపినందుకు మల్లా రెడ్డి, ఆలపాటికి కృతజ్ఞతలు తెలిపారు. విదేశాలలో విద్యను అభ్యసించే దిశగా వారి విద్యార్థులను నడిపించడంలో మద్దతు ఇస్తామని వివరించారు. మొత్తం 1100కి పైగా విద్యార్థులు, ఏయూఎస్, యూకె, యూఎస్ఏ, యూరోప్ వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఫెయిర్‌లో పాల్గొన్నాయి.

శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం...



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహాశివరాత్రి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ సర్కిల్ సూరారం శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శనివారం కూడా శివనామస్మరణ మార్మోగింది. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుంచే భక్తులతో శివాలయం కిక్కిరిసిపోయింది. జాగారం ఉన్న భక్తుల కోసం నిర్వాహకులు భరతనాట్యం, సంస్కృతిక కార్యక్రమాలు రాత్రంతా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు, బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించి, అభినందించారు. శ్రీ ఉమామహేశ్వర ఆలయ ఆవరణలో మహాశివరాత్రి ఉపవాస దీక్షల విరమణ, భక్తుల కోసం ఆలయ ధర్మకర్త, వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దపురం మదన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి దామోదర్, కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే వివేకానంద, రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

శివాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్‌లోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయం, అంజయ్య నగర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో, రాజీవ్ గృహకల్ప కాలనీ శివాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అంజయ్య నగర్ లోని శ్రీ మల్లికార్జున దేవాలయ ప్రాంగణంలో బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆలయ కమిటీ చైర్మెన్ నల్లగోపుల బాబుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కొలుకుల జైహింద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు,జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సరస్వతి నరేందర్ రాజు, ఆలయ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ చారి, నాయకులు రుద్ర అశోక్,రాయి విగ్నేష్, పి.వీరాచారి, మైలారం రాజు,బసవేశ్వర్,సోమేశ్వర్ గుప్తా,జయశ్రీ గుప్తా,తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పురవీధులలో స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గాజులరామారం డివిజన్ పరిధిలో...

చంద్రగిరి నగర్, లెనిన్ నగర్ ప్రాంతాల్లో గల శివాలయాలలో స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చందు, జె.శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బీఎస్ మక్త, సోమాజిగూడ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు షేక్ ఇబ్రహీం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దాహార్తుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంత గానో ఉపయోగ పడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమాజి గూడ డివిజన్ అధ్యక్షులు నరేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

శతక పద్యాలు తెలుగు భాషకు వన్నె



నవతెలంగాణ-కల్చరల్

శతక పద్యాలు తెలుగు భాషకు వన్నె తెస్తాయనీ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా దీక్షితులు కళావేదిక్‌పై నోరి రఘురామ మూర్తి రచించిన వనితా శతకం ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ నరసింహా రెడ్డి పాల్గొని సంపుటిని ఆవిష్కరించు మాట్లాడారు. వనిత ప్రాధాన్యత గురించి రఘురామ మూర్తి సులువైన పదాలతో భావ గంభీరం చెప్పారని అభినందించారు. తొలి ప్రతిని నిర్మాత రామ సత్యనారాయణకు కవి అందించారు.వేదిక పై అవధాని డాక్టర్ మలుగు అంజయ్య రాధా కుసుమ కుమారి శిరీష కల్యాణి తదితరులు పాల్గొన్నారు. గిడుగు కాంతి కృష్ణకు రఘురామమూర్తి లాంఛనంగా తన సంపుటిని అంకితమిచ్చారు.సుధా కొలచల శతకం సమీక్షిం చారు. కార్యక్రమానికి తొలుత కురువాడవల్లి కుమారి, సాయికుమార్, హేమ కల్యాణి రఘురామ మూర్తి వీనుల విందుగా పాటలు ఆలపించారు.

భువనగిరి కాంగ్రెస్ పార్లమెంటు టికెట్‌ను చామల కిరణ్ కుమార్‌రెడ్డికి కేటాయించాలి



- ఓయూ జేఏసీ నేత నరేందర్ పవార్

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను పీసీసీ ఉపాధ్యక్షులు, యువ నాయకులు చామల కిరణ్ కుమార్‌రెడ్డికి కేటా యించాలని ఓయూ జేఏసీ నేత నరేందర్ పవార్ కోరారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేందర్ పవార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేసిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డిని, ఆయన చేసిన కృషికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తించి భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కేటాయిస్తే, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ తరఫున ఏడు నియోజకవర్గాల్లో కష్టపడి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కిరణ్ కుమార్‌రెడ్డి ఎల్లప్పుడూ కష్ట పడుతూ పార్లమెంట్ పరిధిలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం ఇస్తూ రాబోయే రోజుల్లో యువ నాయకులకు పెద్దపీట వేయాలని కోరారు.

'కొమరయ్యకు గాలం వేస్తున్న బీఆర్ఎస్'

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్‌పార్టీ అధిష్టానం మల్కాజ్‌గిరి పార్లమెంట్ కొత్త అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా పల్లవి ఎడ్యు కేషనల్ గ్రూప్స్ చైర్మెన్ మల్కా కొమరయ్యపై దృష్టి పెట్టినట్టు స్థానిక నేతలు తెలియజేశారు. మల్కా జిగిరి నుంచి పోటీ చేసేందుకు మాజీమంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రరెడ్డి విముఖత చూపడని వార్తలు వస్తుండగా బీఆర్ఎస్ పార్టీ వర్గాలు మల్కాజిగిరి స్థానం కోసం కొమరయ్యను బీఆర్ఎస్‌లో రప్పించే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కొమరయ్య ప్రస్తుతం బీజేపీలో ఉన్నట్టు, మాజీ మంత్రి ఒకరు తమ పార్టీలోకి రావాలని కొమరయ్యను ఆహ్వానం పంపించినట్టు సమాచారం. కాగా కొమ రయ్య గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీలో ఉండి మ ల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ ఆశించారని, బీజేపీ అధిష్టానం నియోజకవర్గం ఈటెల రాజేందర్‌కు కేటాయించడంతో కొమరయ్య నిరుత్సాహంలో ఉండటాన్ని బీఆర్ఎస్ అవకాశంగా తీసుకుంటుందని సమాచారం. తమకు మల్కాజిగిరి నుంచి ఇంతకన్నా గట్టి అభ్యర్థి దొరకదని కొమరయ్యపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. కొమురయ్య త్వరలో త్వరలో బీజేపీ పార్టీకి గుడ్‌బాయ్ చెప్పి కారు ఎక్కాలన్న యోచనలో కూడా ఉన్నట్టు కొమురయ్య వర్గీయులు చెబుతున్నారు. మల్కా కొమరయ్య ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తి ఉన్నప్పటికీ మల్లారెడ్డి కొవకు చెందిన వారేఅని ఒక ఆరోపణలు ఉండటం కొసమెరుపు.

గోపాలపురం నూతన ట్రాఫిక్ సీఐకు సీఐటీయు నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-బేగంపేట్

గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన వెంకట్రావుని భగత్ సింగ్ ఆటో యూనియన్ (సీఐటీయూ) నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు అజయ్ బాబు, సికింద్రాబాద్ సీఐటీయూజోన్ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడటంతో పాటు పేదల, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సానుకులంగా ఉండాలని కోరారు, పోలీస్ స్టేషన్లు అంటే పేదలు ఇంకా భయపడుతు న్నారని, ఫ్రెండ్లిపోలీసింగ్‌ను ప్రజల్లో ఇంకా అవగాహన తీసుకురావా లని కోరారు. స్టేషన్ పరిధిలో పేద కుటుంబాల నుండి వచ్చి ఆటోలు నడుపుకుంటూ, అనేక ఇబ్బందులను ఎదుర్కుంటూ కుటుంబాలను పోషించుకుం టున్నారని, వారిని కొంత మంది పోలీసులు అకారణంగా చలనాల పేరుతో వేధించి, పిట్టి కేసు లు వేసి వేధిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్‌లను నడపకుండ ఇబ్బందులు పెట్ట కుండా చూడాలని కోరారు. నూ తన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రావు స్పందించి ఆటో డ్రైవర్స్ క్రమశిక్షణ లేకుండా న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారని, దానివలన ఇబ్బందులు వస్తున్నాయ న్నారు. క్రమశిక్షణతో ఉండాలని, డ్రైవర్లు తాగి ఆటోలు నడపకూడదు ,డ్రైవర్స్ యూనిఫామ్స్ వేసుకొని గౌరవంగా ఉండాలని అన్నారు, మీమీద మీకుటుంబాలు ఆధారపడి ఉంటాయని, జాగ్రత్తగా డ్రైవింగ్ చె య్యాలని సూచనలు చేశారు.క్రమశిక్షణతో ఉంటే సహరి స్తామని సానుకూ లంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షులు చిన్న, ఆర్గనై జింగ్ సెక్రటరీ మచ్చె ందేర్, ఉపాధ్యక్షులు శివకైలాస్, శ్యామ్, షబ్బీర్, సందీప్, సఫి, సునీల్, సోయా,అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఉద్యోగి సత్యరాజ్ మృతి.. పలువురు నివాళులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిపాలనాభవన్‌లో ఎఫ్ఓ పేషీలోదాపేదర్(అటెండర్)గా పని చేస్తున్న సత్యరాజ్ (53), శుక్రవారం రాత్రి గుండెపోటు ఆస్పత్రిలో మృతి చెందినట్టు తెలిపారు. సత్యరాజ్ ఎంతో క్రమశిక్షణ కలిగిన ఉద్యోగి అని వృత్తి పట్ల అంకితభావంతో పాటుగా సమయ పాలన ఉన్న వ్యక్తి అని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల.లక్ష్మీ నారాయణ అన్నారు. రిజిస్ట్రార్ శనివారం అంబర్‌పేట్ లోని తిలక్ నగర్‌లో సత్యరాజ్ నివాసంలో అయిన మృతదేహానికి నివాళులు అర్పించారు. పలువురు సహ ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు నేతలు అయినకు నివాళులు అర్పించారు. ఓయూ ఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు బియాని జ్ఞానే శ్వర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరేందర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బోయా కుమార్, ప్రధాన కార్యదర్శి అక్బర్ బేగ్, అబ్దుల్ బేగ్, యూసఫ్ పాషా, మహెత్‌బ్‌తో పాటు పాటుగా పలువురు ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

శివ భక్తులకు అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలో ముగించుకున్న భక్తులకు న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మెన్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేసారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రతిఏడు మహాశివరాత్రి పండుగ మరుసటి రోజున ఉపవాసం ఉన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం ఆనవాయితీగా చేస్తున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ భాటి యా ఆలయ కమిటీ నిర్వాహకులు అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, రామారావు, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, పుట్టి నర్సింహా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్సిటీల పాలక మండళ్ల సభ్యుల పదవీకాలం

- నూతన పాలక మండళ్ల ఏర్పాటుకు ముమ్మరంగా ప్రయత్నాలు
- యాక్టుల, చట్టాలపై అవగాహనతో హుందాగా ఉండే వారినే నియమించాలి
- బోధనేతర ఉద్యోగులకు అవకాశం కల్పించాలి : అధ్యక్షుడు జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటుగా రాష్ట్రంలో పలు యూనివర్సిటీల పాలక మండలిసభ్యుల(ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ,ఈసీ) పదవీకాలం ఫిబ్రవరి 28తో ముగిసింది. దీనితో పలువురు వీసీలు పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.

నూతన పాలక మండళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నాలు

రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలక మండలి ఏర్పాటు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోనట్టు సమాచారం. ఇప్పటికే యూనివర్సిటీల నుండి నూతన పాలక మండలి ఏర్పాటు కోసం పేర్లు ఇవ్వాలని కోరడంతో సదరు పేర్లు ఇప్పటికే యూని వర్సిటీలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్టు తెలిసింది. ప్రిన్సిపాల్ సెక్రటరీ హైయ్యర్ ఎడ్యుకేషన్, ఫైనాన్స్ సెక్రటరీ, కమి షనర్ కాలేజ్ ఎడ్యుకేషన్, ఈ ముగ్గురుని ఎక్స్ అఫిషియోలు సభ్యులు పిలుస్తారు. ఇక యూనివర్సిటీ కాలేజ్ నుండి క్లాస్ 2 క్రింద, 1 సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ కాలేజ్ నుండి 1 ప్రిన్సిపాల్, ఆప్లయిడ్ కాలేజీ నుండి 1 ప్రిన్సిపాల్, అఫ్లైటెడ్ కాలేజ్ నుండి 1 టీచర్, యూనివర్సిటీలు రాష్ట్ర ప్రభుత్వనికి పేర్లు పంపిస్తే టీచర్ వీరిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. వీరితో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను (ఎమినెంట్ పర్సన్స్), క్లాస్ 3కింద రాష్ట్ర ప్రభుత్వం 4మందిని నామినేట్ చేస్తుంది. ఇక సదరు విశ్వవిద్యాలయలకు చెందిన వైస్ ఛాన్సలర్స్ (వీసీ)గా పనిచేస్తున్న వారు ఆ వర్సిటీ పాలక మండలికి చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. వర్సిటీ రిజిస్ట్రార్ పనిచేస్తున్న వారు ఈసీ సెక్రటరీగా వ్యహరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

హుందాతనం, అవగాహనతో పాటుగా విషయ పరిజ్ఞానం ఉన్న వారినే నియమించాలి.

రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ చేసే ముందు యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి,యూనివర్సిటీల చట్టాలు, యాక్ట్, పట్ల, కనీసం అవగాహన ఉన్న వారిని, ప్రశ్నించే హుందాతనంగా వ్యహరిస్తు, కాస్త ప్రశ్నించే వారినే పాలక మండలి సభ్యులుగా నియమిస్తే యూనివర్సిటీలు వికసించడంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఔన్నత్యం పెరిగి పోతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇంతమంది సభ్యులు ఉన్న కూడా ఈసీలో 3ఐఏఎస్‌తో పాటుగా వీసీలదే ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఓయూ ఈసీ సమావేశంలో ఒక ఐఏఎస్ సమావేశం నుండి ఆకస్మికంగా వెళ్ళితే మొత్తం ఈసీ సమావేశాన్ని ఏకంగా సమావేశాన్ని ముంగించడమె దీనికి ఉదాహరణ. మరొక వైపు ఈసీ సమావేశాలు గతంలో మాదిరిగా ఎలాంటి లోతైన చర్చలు లేకుండా తూతుమంత్రంగా నడపిస్తున్నట్టు, సమస్యలు నిబంధనల పేరిట దాటవేస్తున్నట్టు బహిరంగంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు ఆశవహుల్లో ఈసీ సమావేశం జరుగుతుంది అంటే మా సమస్యలు చర్చకు వస్తాయి అని ఎదురు చూస్తుంటారు కానీ ఇక్కడ ఈసీల్లో వీసీలు, ఐఏఎస్‌లు ముఖ్య భూమిక పోషిస్తున్నట్టు వారు ఎలా అనుకుంటే అలా వ్యహరిస్తారన్న అపవాదులు వినిపిస్తున్నాయి. ఇక సభ్యులు అవ గాహన లేక కొందరు, మరికొందరేమో అవసరాల నిమిత్తం ఉత్సవ విగ్రహాలుగా ఉంటూ వీసీలు అంటే తాన అంటే తందనా లాగా మారారు అని, ఈసీ సభ్యులు ఉన్నట్టు ప్రొఫెసర్స్, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఆరోపిస్తున్నట్టు తెలిపారు.

నాన్ టీచింగ్ వారికి ఈసీ లో ప్రాతినిధ్యం కల్పించాలి : ఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్



రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతనంగా నియమించే పాలక మండలిలో యూనివర్సిటీల్లో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులకు (నాన్ టీచింగ్ ఉద్యోగులు) ఒకరిని సభ్యులుగా నియమించాలని, మొత్తం పాలక మండలిలో ప్రొఫెసర్స్, ఇటు వీసీలు, ఐఏఎస్‌లు మా సమ స్యలు, ప్రస్తావించక పొగ కొన్ని పరిష్కరించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మా ఉద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. సీఎం చొరవతో ఈ మారు సభ్యులుగా మాకు అవకాశం కల్పించాలని, బియాని జ్ఞానేశ్వర్ కోరారు.

జీహెచ్ఎంసీ మహిళా కార్మికులను సన్మానించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసిద్దిన్ సతీమణి హబీబా సుల్తానా శనివారం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా కార్మికులను గిఫ్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడే ప్రతి మహిళా కార్మికులకు, మహిళా ఉద్యోగులకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి కృషి చేస్తుందన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం




నవతెలంగాణ-ఓయూ

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి నాచారంలోని సెంట్ పీయూస్ ఎక్స్‌డిగ్రీ, పీజీ ఉమెన్స్ కాలేజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహిళల ప్రాధాన్యత చాలా అవసరమని, దేశ నిర్మాణంలో మహిళల పాత్ర చాలా కీలమని, అనేక రంగాల్లో మహిళలు తిరుగులేని నాయకత్వాన్ని పోషిస్తున్నారని కొనియాడారు. అలాగే ప్రతి ఒక్కరికి విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ అల్ఫోన్స్, ప్రిన్సిపల్ డాక్టర్ వేలంగిని కుమారి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

14 నుంచి 17 వరకు 'గ్లోబల్ స్పిరిచువల్ మహెూత్సవ్

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,వక్తల

నవతెలంగాణ-బంజారాహిల్స్



సంస్కృతి, ఆధ్యాత్మికత లు భారతదేశ సాఫ్ట్ పవర్స్‌గా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. శనివారం బంజారా హిల్స్ తాజ్ కృష్ణ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణ మఠ నుంచి బోధమయానందజీ, రామచంద్ర మిషన్ నుంచి కమలేష్ పటేల్,సమత విగ్రహ ఏర్పాటుతో ప్రపంచశాంతిని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ త్రిదిండి చిన్న జీయర్ స్వామిలు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ మన కల్చరల్, స్పిరిచువల్ గైడెన్స్ ద్వారా యావత్ ప్రపంచాన్ని మనం ప్రభావితం చేస్తున్నమనీ ఓ సానుకూల మార్గం వైపు ప్రపంచాన్ని తీసు కెళ్తున్న వారిలో స్వామి వివేకానంద మొదలుకుని అనేకమంది మహాను భావులు మన గొప్పతనాన్ని,మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెబుతు న్నా రని తెలిపారు.అందుకే యావత్ ప్రపంచం ఇవాళ భారతదేశం వైపు గౌరవ భావంతో చూస్తోందన్నారు. మార్చ్ 14 నుంచి 17వ తేదీ వరకు కేంద్ర సాంస్కృతిక శాఖ, 'వరల్డ్ హెడ్ క్వార్టర్స్ ఆఫ్ హార్ట్‌ఫుల్ నెస్' సంయుక్త ఆధ్వర్యంలో షాద్‌నగర్ సమీపంలోని కాన్హా శాంతి వనంలో 'గ్లోబల్ స్పిరిచువల్ మహెూత్సవ్' నిర్వహించబోతున్నమనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

శ్రీచైతన్య ఈస్ట్ మారేడ్‌పల్లి పాఠశాలలో ఘనంగా స్మార్ట్ లివింగ్





నేటి తరంలో కుటుంబ విలువలు పెరగాలి

నవతెలంగాణ-బేగంపేట్

శ్రీ చైతన్య ఈస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్ సాబర్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ ఫీస్ట్ అనే కార్యక్రమం అత్యంత ఘనంగా తల్లిదండ్రుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు, గురువులకు పాదుపూజ చేసి పాధాభివందనం చేశారు.ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సమాజంలో ఇటు ఇటువంటి విలువలతో కూడిన ప్రోగ్రాంచాలా గొప్పగా ఉందని ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్ర మంలో పిన్సిపాల్ రమ్య మాట్లాడుతూ సెల్‌ఫోన్‌తో కాకుండా కుటుంబంతో ప్రతిరోజు తగినంత సమయం కేటా యించాలని విద్యా ర్థులలో స్ఫూర్తిని కలిగించాలన్నారు. నేటి బాలలే రేపు పౌరులని, వారికి చక్కటి వినయ విధే యతలు, క్రమశిక్షణతో కూడిన సమాచాన్ని నిర్మించడం కుటుంబం బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో మెహిదిపట్నం చీస్ఏజీఎం కృష్ణ, రీజినల్ ఇన్‌చార్జి హరి కృష్ణ, జోనల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ రవికుమార్, పాఠశాల డీన్ బిక్షపతి, సి.బ్యాచ్ ఇన్‌చార్జి స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ భబిత, తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

'బస్తీ నూతన కమిటీ చెల్లుబాటు కాదు'



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ పరిధి మధురానాగర్‌లోని బస్తీనూతన కమిటీ చెల్లదని, పేపర్ ప్రకటనలు చూసిన ఆ బస్తీ వాసులు ప్రస్తుత అధ్యక్షుడుకు తెలియకుండా, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాకుండా కొత్త కమిటీ చెల్లదని, తదుపరి బస్తీ ఎన్నికలు జరిగే వరకు ప్రజల మద్దతు ఉన్న ఆనంద్ కొనసాగుతారని బస్తీవాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆఫీసులో శనివారం బోరబండ డివిజన్ మధుర నగర్ బస్తీవాసులు కలిసి ఈ విషయాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం బోరబండ డివిజన్ మధురానగర్‌లో ఎమ్మెల్యే పర్యటించ నున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు విజయ్ కుమార్, కో ఆర్డినేటర్ విజయసింహారెడ్డి, బస్తీ అధ్యక్షుడు ఎం.ఆనంద్‌కుమార్, బస్తీ వాసులు ఫకృద్దీన్, నరసింహగౌడ్, తిరుపతయ్య, నసీర్, హనీఫ్, యూనస్, శివకుమార్, జావీద్, యూసుఫ్,ప్రేమానందం, లక్ష్మణ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర యువజన వ్యవహారాలు, హెూంశాఖ ఆధ్వర్యంలో "ఆపదమిత్ర"

జాతీయ యువజన అవార్డు గ్రహీత సామాజిక సేవ భగవాన్ దాస్

నవతెలంగాణ-బంజారాహిల్స్

కేంద్ర యువజన వ్యవహారాలు,హెూంశాఖ ఆధ్వర్యంలో "ఆపదమిత్ర"పథకన్ని సిటీ లెవెల్ డిజాస్టర్ ట్రైనింగ్ ఇవ్వనున్నట్టు భారత ప్రభుత్వం జాతీయ యువ జన అవార్డు గ్రహీత సామాజిక సేవ భగవాన్ దాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ చతుర్వదంతో నిస్వార్థంగా సమాజ సేవ అందించడానికి ఈ క్రింది విధానాలతో (1) 18 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు (స్త్రీ/ పురుషులు) అర్హులు.(2) కనీస విద్యార్హత 7వ తరగతి(పాస్ ఫెయిల్) (3) ఆధార్ కార్డు (4) రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (5) ప్రభుత్వ మెడికల్ సర్టిఫికెట్ (ఫిట్నెస్),శిక్షణ తరగతుల కాలవ్యవధి 12 రోజులు ఉంటుందన్నారు. శిక్షణ ప్రాంతం నాగోల్ ఫైర్ సేఫ్టీ కార్యాలయం ఉప్పల్, ప్రతిరోజు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు కొనసాగుతుందని, శిక్షణ కాలంలో 300 రూపాయలు స్టైఫండ్,శిక్షణ పూర్తయిన తర్వాత 10 వేల రూపాయల డిజాస్టర్ ఫస్ట్ ఎయిడ్ కిట్, అభ్యర్థులకు షుస్,డ్రెస్ మెటీరియల్, పురుషులకు ఒక్కడే నివాస ప్రాంతం. రెండు పూటలా భోజనం, స్త్రీలకు పురుషులకు రాను,పోను టీఏ డీఏలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అదే విధంగా అభ్యర్థులకు రూ.3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం సంబంధిత ప్రాంతాల పోలీస్ స్టేషన్లకు శిక్షణ తీసుకున్న వారి వివరాలు ఇవ్వనున్నట్టు, ప్రభుత్వం చేత గుర్తింపు సర్టిఫికేట్ ఐడెంటి కార్డు అందజేయనున్నట్టు తెలిపారు. మరింత సమాచారం కోసం ఈ నెంబరును 9848044052 సంప్రదించాలని తెలిపారు.



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని గుండ్లపోచంపల్లిలో కాంగ్రెస్ ప్రజా దీవెన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని గుండ్లపోచంపల్లిలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ ప్రజా దీవెన సభకు భారీ హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

డ్రగ్స్ నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- షహీద్ భగత్ సింగ్ యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయి మాదకద్రవ్యాలు నియంత్రించడంలో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో మార్చి 1 నుండి 24 వరకు నిర్వహిస్తున్న షహీద్ భగత్ సింగ్ యువజన ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సే నో టు డ్రగ్స్ స్లోగన్ తో నిర్వహించడం అభినందనీయం అన్నారు. యువత, విద్యార్థులు చెడుదారుల కెళ్లకుండా జీవితాలను ఆగం చేసుకోకుండా సమాజానికి మంచి పౌరులుగా ఉండాలని తాను కోరుకుంటున్నా అన్నారు. విద్యార్థులు , యువతకి చైతన్య పరుస్తున్నటువంటి సెమినార్స్, వ్యాసరచన, చిత్రలేఖనం ,క్రీడలు , ఉపన్యాసం, రక్తదాన శిబిరాలు డీవైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోష కరమైనవన్నారు. విద్యా ర్థులని యువతని ఇటువంటి ప్రజా సంఘాలు చైతనవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ అశోక్ రెడ్డి, డీవైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు హక్మీ బాబు, జావిద్‌లు మాట్లాడుతూ యువజన ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు.



బహుళ పాత్రలు పోషిస్తున్న మహిళలు

- ప్రముఖ నటి, డ్యాన్సర్ నయని పావని
- వృత్తిపరంగా ఎదగడం పైన దృష్టి పెడుతున్న మహిళలు : సీహెచ్ గోపాల్ రెడ్డి
- సీఎంఆర్ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఆదివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నటి డ్యాన్సర్ నయని పావని విచ్చేసి కళాశాలలోని విద్యార్థులతో అధ్యాపకులతో కోలాహలంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళ తల్లిగా సోదరిగా భార్యగా గృహిణిగా బహుళ పాత్రలు పోషిస్తూ ఎంచుకున్న రంగంలో రాణిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు అమ్మాయి పుడితే భారంగా భావించే వారిని ఇప్పుడు అమ్మాయి పుడితే మహాలక్ష్మి పుట్టిందనుకునే రోజులు వచ్చాయన్నారు. వ్యక్తిగత జీవితం ముఖ్యమైన వృత్తిపరంగా ఎదగాలని ఆకాంక్షతో చాలామంది మహిళలు ఉన్నారని తెలిపారు. అనంతరం కళాశాల కార్యదర్శి డా. సీహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ మహిళ ఇంటిలోని కుటుంబ సభ్యులను ఆలనా పాలనా చూసుకుంటున్నారని చెప్పారు. వృత్తిపరంగా ఎదగడం పైన దృష్టి పెడుతున్న మహిళల సంఖ్య పెరిగిందని ,గతంతో పోలిస్తే వృత్తి,వ్యక్తిగత జీవితానికి ఇస్తున్న ప్రాముఖ్యత పెరిగిందని తెలి పారు. మహిళలు వైద్యులుగా, ఉపాధ్యాయులుగా న్యాయవాదులుగా, పోలీస్ అధికారులుగా ,సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారని ఇదే నిష్పత్తిలో శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ డా. వివి,నారాయణ,కల్చరల్ హెడ్, రోహిణి రెడ్డి పెద్ద అంబర్‌పేట్ కౌన్సిలర్, డా.కేఎల్ ఎస్ సౌజన్య,డీన్ ఎఫ్ఎస్ఎ,డా.శాంతి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త,డా. శృతి,మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సోపానం అంటే ఎప్పుడు రగిలి పోవడమే కాదు, వైఫల్యాన్ని నిబ్బరంగా తీసుకుని మళ్లీ ప్రయత్నించడం కూడా.

ఇప్పటివరకూ వచ్చిన మంచి పుస్తకాలన్నీ చదువుతుంటే.. గత తరాల్లాలు చెందిన మహనీయులందరితో ముఖాముఖీ మాట్లాడటం.

మహిళలు వారి ఆధిక్యాన్ని గుర్తించటం లేదు



- కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

నవతెలంగాణ-కల్చరల్

మహిళలు తరతరాలుగా పురుషులకన్నా ఆధిక్యంగా ఉన్నా కానీ వారికి వారు గుర్తించుకోవటం లేదని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. మహిళా నాయకత్వం అన్ని రంగాల్లో విజయం సాధిస్తుందని అయన పేర్కొన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై కళా దర్బార్ ప్రముఖ సాంస్కృతిక సంస్థ నిర్వహణ లో భిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళలకు ఝాన్సీ లక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాలు ప్రదనోత్సవ్ సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ వేణుగోపాలాచారి పాల్గొని సంగీత రంగం లో పర్ణిక,సినీ రంగం లో సబిత, సాహిత్య రంగం లో శశి బాల,ఆరోగ్య రంగం లోసాయి సుధ, ఐ.టీ.రంగంలో నాగ జ్యోతి, వైద్య రంగంలో డాక్టర్ అనురాధ వ్యాపార రంగంలో సౌమ్య చంద లకు పురస్కారాలు బహూకరించి మాట్లాడారు అక్కడ అక్కడ మహిళల పై అకృత్యాలు జరుగుతున్నాయని వాటిని మహిళా సంఘాలు దీటుగా ఎదుర్కొంటున్నాయి అన్నారు. మహిళలు మరింత సంఘటితం కావాల్సి ఉందన్నారు.

ప్రముఖ నాట్య గురువు స్వాతి సోమనాథ్ , సినీ నిర్మాత అర్.వేంకటేశ్వర రావు , కళ రఫీ,తదితరులు పాల్గొన్నసభకు సంస్థ స్థాపకుడు పొత్తూరి రంగారావు స్వాగతం పలుకుతూ నలభై తొమ్మిది ఏండ్ల క్రితం విఖ్యాత గాయకుడు మంగళంపల్లి బాలమురళీ తమ సంస్థ ప్రారంభించారని తెలిపారు.

ముందు తరాలకు సందేశం నా ఊహా లోకం కథలు

- సాహితీ వేత్త డాక్టర్ నందిని సిధారెడ్డి



నవతెలంగాణ-కల్చరల్

బంధుత్వాలలో తప్పు లను గుర్తుంచుకుంటే అనుబంధాలు మిగలవనీ మనుషులుగా కూడా గుర్తింపు కోల్పోతారని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. ఈ నేపథ్యం లో విధ్యులత నా ఊహాలోకం కథలు ముందు తరాలకు సందేశం గా అందించారని అయన పేర్కొన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై తపస్వి మనోహరం , మయూఖ అంతర్జాతీయ పత్రిక నిర్వహణ లో కట్టెకోల విధ్యులత రచించిన నా ఊహా లోకం కథా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ సిద్ధ రెడ్డి పాల్గొని సంపుటిని అవిస్కరించి మాట్లాడారు.అనుబంధాలు ఆత్మీయతలు మరుగు పడుతున్న నేటి తరాలకు మార్గదర్శనం ఈ సంపుటి లోని కథలు అని వివ రించారు. కవయిత్రి డాక్టర్ కొండపల్లి నీహారిక అధ్యక్షత వహించిన సభలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాలేశ్వరం శంకరం, అవధానులు విజయ లక్ష్మి జగన్నాథ రావు సంస్థ స్థాపకుడు కార్తిక్ నిమ్మగడ్డ గేయ రచయిత గోపాల్ ఆచార్య తదితరులు పాల్గొన్న సభలో విధ్యులత తన సంపుటిని తల్లి తండ్రులు కట్టెకోల యాదగిరి రావు దంపతులకు అంకిత మిచ్చారు

ఆమె గురించి చిన్నతనంలోనే పిల్లలకు చెప్పాలి

- డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆమె(మహిళ) గురించి చిన్నతనంలోనే పిల్లలకు చెప్పడం వల్ల మహిళల సమస్యలు తగ్గటానికి అవకాశం ఉందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లి రామకృష్ణ మఠంలో యోగా నంద రఘుమహారాజు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బాలల సేవా విభాగంలో మహిళలు సమస్యలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణవేణీ డా.హిప్నో పద్మా కమలాకర్, పిల్లలకు మహిళా ఫ్రీడం ఫైటర్స్ పుస్తకాలు , పండ్లు , పోషకాహారం అందజేశారు. వారు మాట్లాడుతూ మహిళల వెనకబాటుతనం ఇంకా తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆహారం, ఆరోగ్యం విషయాల్లో మగ పిల్లలకి అవగాహన ఉంటే బాగుంటుందని చెప్పారు. ఆమె ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధించవచ్చున్నారు. 2030 నాటికి 342 కోట్ల కంటే ఎక్కువ మంది మహిళలు, బాలికలు అత్యంత పేదరికంలో జీవించే పరిస్థితి ఉంటుం దని ఐక్యరాజ్య సమితి నివేదికలు చెబుతున్నాయన్నారు. దీన్ని రూపుమాపాలంటే మహిళల ఆరోగ్యం,సంక్షేమం,అభివృద్ధి, సామాజిక భద్రతకు మరిన్ని వనరులను సమకూర్చాలని తెలిపారు. మహిళలు, బాలికల ప్రతిభను గుర్తించి నైపుణ్యాలను మెరుగుప రచడంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు.వ్యవసాయంతో పాటు వ్యాపార, సాంకేతిక రంగాల్లోనూ వారి భాగస్వా మ్యాన్ని పెంచడం ఎంతో అవసరమన్నారు. అన్ని చోట్ల మహిళలు, బాలిక లకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని కోరారు. సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటం కేవలం స్త్రీవాదులు, సంస్థలకు సంబంధిం చినది కాదన్నారు. మానవ హక్కుల గురించి శ్రద్ధ వహించే అందరి సమష్టి కృషికి సంబందించిందని తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు శారీరకంగా, మానసికంగా సన్నిహితుల నుంచి హింసను ఎదుర్కొంటున్నారన్నారు. యువతులలో 16 శాతం ఇటువంటి హింసను ఎదుర్కొన్నట్లు చెప్పారు .అమ్మాయికి ధైర్యమే అందం, ఆరోగ్యం మని తెలిపారు. ధైర్యం గా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొ వచ్చున్నారు. హింసను ఎదుర్కొంటున్న మహిళల్లో బయటకువచ్చి తమ గోడు వెళ్ళబోసుకుంటున్నవారు 40శాతమైనా ఉండటంలేదన్నారు. కుటుంబ సభ్యుల సహకారం కొరవ డటం, ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడం, న్యాయ వ్యవస్థల మీద పూర్తిస్థాయిలో విశ్వాసం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణాలని తెలిపారు. ఆకాశంలో సగం అని సగర్వంగా చెప్పుకొంటున్న మహిళలకు వాస్త వంలో మాత్రం అడుగడుగునా అనేక సమస్యలు ఎదుంవుతునే ఉన్నాయన్నారు . సమస్యలపట్ల అవగాహన పెంపొందిస్తూ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలను ప్రోత్సహించడానికి మహిళా దినోత్సవం మంచి సందర్భమని చెప్పారు . ఈరోజు ఆడపిల్ల వద్దనుకుంటే రేపటి సమాజం అమ్మ లేని అనాధ అవుతుందన్నారు. మహిళా సాధికారత అందరి సమిష్టి కృషిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జీ ఆరతి, జి.కృష్ణవేణీ, బాలబాలికలు పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కండ్లకోయలో ప్రజాదివెన సభలో పాల్గొన్నారు.





మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ - సంతోష్ నగర్

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను పీసీసీ జనరల్ సెక్రెటరీ బొల్లు కిషన్, మలక్‌పేట్ ఏ బ్లాక్ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ గాంధీభవన్‌లో శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్ల మెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పని చేసి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'స్త్రీ హస్తిన' ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవ తెలంగాణ - చైతన్యపురి

స్త్రీ హస్తిన మహిళా మండలి ఆధ్వర్యంలో నేడు లులు మాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు స్త్రీ హస్తిన మహిళా మండలి ఫౌండర్ చైర్‌పర్సన్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా తెలిపారు. ఈ మేరకు ఆర్కేపురంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విభిన్న రంగాలలో అత్యున్నత సేవలు అందించిన మహిళలకు 'వండర్ ఉమెన్ అవార్డులు' అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం, గమనం లేదన్నారు. అంతేకాదు స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని చెప్పారు. మనల్ని కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తిని గౌరవించుకోవడం అందరీ బాధ్యత అని అన్నారు.

ఎమ్మెల్యే బలాల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -మలక్ పేట్

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కమల్‌నగర్, ఫరత్ నగర్, చంచల్ గూడ, అజంపురా, శంకర్ నగర్, వాహేద్ నగర్, ఓల్డ్ మలక్ పేట్, అక్బర్ బాగ్, అమీన్ కాలనీ, సైదాబాద్, సపాట్ బాగ్, ముంతాజ్ కాలనీ వాసులైన 251 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరైనట్టు తెలిపారు. ఏఐఎమ్ఐఎమ్ మలక్ పేట్ క్యాంప్ ఆఫీస్ పంజాషా నందు లబ్దిదారులకు రూ. 2,51,129,116 విలువ గల చెక్కులను అందజేసినట్టు తెలిపారు.

' ఫిజియో థెరపీ క్యాంప్‌నకు అనూహ్య స్పందన'



ఫిజియో థెరపీ క్యాంప్‌నకు అనూహ్య స్పందన వచ్చిందని ఎమ్మెల్యే అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఆనంద్ నగర్‌లోని జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో ఫిజియో థెరపీ డాక్టర్స్, స్టాఫ్ పేషెంట్స్‌కు ఫిజియో థెరపీ చేశారు. స్థానికులు ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఏఐఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

రూరల్, రీజనల్, అర్బన్ తెలంగాణగా విభజిస్తాం

రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మాణం

లండన్‌లో మాదిరిగా మూసీని అభివృద్ధి పరుస్తాం

ఒకే గొడుగు కిందికి అన్ని మున్సిపాలిటీలు



తీసుకురాబోతున్నాం...

మెగా మాస్టర్ ప్లాన్

నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్రంలో మెగా మాస్టర్ ప్లాన్‌ను తీసుకురాబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బైరమల్ గూడ ఫ్లైఓవర్‌ను సీఎం శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాన్ని మరింత విస్తరించి, అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డును 354 కిలోమీటర్ల పొడవునా తీసుకొచ్చి నగరాన్ని మరింత విస్తరింపజేస్తామన్నారు. రూరల్ తెలంగాణ, రీజనల్ తెలంగాణ, అర్బన్ తెలంగాణగా మూడు విభాగాలుగా విభజించి, తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మెగా మాస్టర్ ప్లాన్ విడుదల చేసిన అనంతరం ప్రజల అభిప్రాయం కూడా తీసుకొని ఆ ప్లాన్‌ను తీసుకొస్తామని పేర్కొన్నారు. ఫ్లై ఓవర్‌ను రూ.194కోట్లతో 1.8 కిలోమీటర్ల ఫ్లైఓవర్ నిర్మించి బైరమల్‌గూడ చౌరస్తాను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మహానగరంలో రోడ్ల, మెట్రో రైలు విస్తరణ చేయబోతున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకొచ్చి నగరాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.

మెట్రో రైలు విస్తరణ...

నాగోల్ నుండి ఎల్బీనగర్ వరకు, ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైల్ విస్తరణ చేపడతామని తెలిపారు. ఓవైసీ హాస్పిటల్ నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో రైలు చేపడతామని అన్నారు. అదే విధంగా రామచంద్రపురం వరకు కూడా మెట్రో రైలు పొడిగిస్తామన్నారు. రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మాణాన్ని చేపట్టబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు మూసీ రివర్ ఒక వరం లాంటిదని, 55 కిలోమీటర్లు మూసీ విస్తరించి ఉన్నదని, 50 వేల కోట్లతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. లండన్‌లో ఏ విధంగా అయితే అభివృద్ధి చేశారో అదేవిధంగా మూసీని అభివృద్ధి పరుస్తామన్నారు.



తెలంగాణకు 70 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే...

ఔటర్ రింగ్ రోడ్ ఎయిర్‌పోర్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రానికి 70శాతం ఆదాయం హైదరాబాద్ నుండి వస్తుందన్నారు. అన్ని మున్సిపాలిటీలను ఒకే గొడుగు కిందకి తీసుకొస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే 24 కోట్ల మంది బస్సుల్లో ప్రయాణం చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ కింద రూ.పది లక్షల వరకు వైద్య సౌకర్యాలు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 11న భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల స్కీంను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.



ట్రాఫిక్ సమస్యను తొలగించడానికి ఫ్లైఓవర్ నిర్మాణం..

ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ సమస్యను తొలగించడానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు పట్టం కట్టారని గుర్తుచేశారు. ప్రజల్లో కూడా మార్పు తీసుకొచ్చి, అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ఎల్బీనగర్‌లో ఫ్లై ఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యను తగ్గించగలిగామన్నారు. ఎల్బీనగర్‌లో ఉన్న సమస్యలను తానే స్వయంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్, జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రియల్ మీ
12 సిరీస్ 5జీ హ్యాండ్ సెట్ విడుదల



నవతెలంగాన-సిటీబ్యూరో

స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్ మీ గ్లోబల్ తమ సరికొత్త రియల్ మీ 12 సిరీస్ 5జి స్మార్ట్ హ్యాండ్ సెట్‌ను హైదరాబాద్ మార్కెట్ లో విడుదల చేసింది. నగరంలోని సుచిత్ర సర్కిల్‌లో గల మల్టీ బ్రాండ్ మొబైల్స్ రిటైల్ చైన్ హ్యాపీ మొబైల్స్ వేదికగా దక్షిణాది నటి సంయుక్త మీనన్ శనివారం హ్యాపీ మొబైల్స్ మల్టీ బ్రాండ్ సంస్థ సి.యం.డి క్రిష్ణ పవన్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్, ఉపాధ్యక్షులు శరణ్ శ్రీహర్ష్, రియల్ మీ సేల్స్ డైరెక్టర్- తరిని ప్రసాద్, నరసింహ-కె ఏ ఎం ఎల్ ఎఫ్ ఆర్ సౌత్ తో కలిసి ఈ సిరీస్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మీనన్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న హ్యాపీ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్ ద్వారా రియల్ మీ 12.5జి సిరీస్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ వ్యవస్థ మానవ సంబంధాలకు చేరువలో ఉంచుతోందన్నారు.

హ్యాపీ మొబైల్స్ సంస్థ సి.యం.డి క్రిష్ణ పవన్ మాట్లాడుతూ వినియోగదారుల ఆధరాభిమానాలతో తెలంగాణలో తమ సేవలను విస్తరిస్తూ వస్తుందని, త్వరలో మరిన్ని స్టోర్‌లను లాంచ్ చేయనున్నట్లు వివరించారు. రియల్ మీ 12 ప్లస్ 5జి లో 8 ఎంపీ పెరిస్కోప్ లెన్స్ ప్లస్ 2 ఎంపీ, 6.67" ఆమోల్డ్ 120 హెచ్ జెడ్స్ ప్లే, 5000ఎంఏహెచ్ బ్యాటరీ, హైపర్ ఛార్జ్ టెక్నాలజీ పరికరాన్ని కేవలం 19 నిమిషాల్లో 50% చార్జింగ్, ఇతర సరికొత్త ఫీచర్స్ ను వివరించారు. 20,999 8జీబీ ప్లస్ 128జీబీ, ఐఎస్ఆర్ 21,999 8జీబీ ప్లస్ 256జీబీ రియల్ మీ 12ప్లస్ మొబైల్ కొనుగోలు పై 4000/- రూ విలువ గల రియల్ మీ బడ్స్ టీ300 ఉచితంగా ఇవ్వడంతో పాటు మరికొన్ని ఆఫర్లను తెలిపారు.

ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లప్పుడూ వినియోగదారులకు ఎప్పటికప్పుడు సరికొత్త మొబైల్ ప్రొడక్ట్స్ తో పాటు యాక్సెసరీస్ ను అందిస్తుందన్నారు. రియల్ మీ 12 సిరీస్ అబ్బుర పరిచే అధునాతన ఫీచర్లు ఉన్నాయని, ఇప్పటికే వినియోగదారులు వీటి కొనుగోలు కోసం హ్యాపీకి తరలి వస్తున్నారని అన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ - బడంగ్‌పేట్

ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం చిత్ర కోట్‌కు చెందిన జ్యోతి భర్త సరోజ లాల్(21). వీరిద్దరు తుక్కుగూడలోని కే.ఎల్.ఆర్. ఫాం హౌజ్‌లో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి సరోజ లాల్ తన ఇంటిలో మత్తు మందు తాగి, తాళం వేసుకొని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

విద్యార్థిని అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ సాయి నగర్‌లో శ్రీను కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆయన పెద్ద కూతురు ప్రవల్లిక పదో తరగతి. రామాంజాపూర్, శంషాబాద్‌లో అక్క ఇంటి వద్ద ఉండి చదువుకుంటుంది. మూడు రోజులు సెలవులు ఉండడంతో ఈ నెల 7వ తేదీన రాత్రి భోజనం చేసిన తర్వాత ఇంటి నుండి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం బంధువులను, స్నేహితులను సంప్రదించారు. ఎలాంటి సమాచారం అందక పోవటంతో తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడే నివాసం ఉండే కురుకుల రాజేష్ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు తెలిపారు.

సొంత వ్యాపారంతో ఉజ్వల భవిష్యత్తు



• ఫ్రాంచైజ్ బ్రిగేడ్ సీఈవో ప్రవీణ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉజ్వల భవిష్యత్ కోసం కలలు కనే వారికి సొంత వ్యాపారంతో అది సాధ్యమవుతుందని ఫ్రాంచైజ్ బ్రిగేడ్ సీఈవో ప్రవీణ్ తెలిపారు. హైదరాబాద్ తాజ్ కృష్ణలో శనివారం భారతదేశపు ప్రీమియర్ మల్టీసిటీ ఫ్రాంచైజ్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ ఫ్రాంచైజ్ బిజినెస్ కన్సల్టేషన్ సంస్థ ఫ్రాంచైజ్ బ్రిగేడ్ అన్నారు. ఫ్రాంచైజీ విస్తరణ, ఫ్రాంచైజ్ కన్సల్టింగ్, మార్కెటింగ్ వ్యూహాలు, విభిన్న పరిశ్రమలలో బ్రాండ్ బిల్డింగ్‌లో దశాబ్ద కాలంగా ముందంజలో ఉందన్నారు. దేశ, విదేశాలలో 1500 పైగా ఫ్రాంచైజీలను విజయవంతంగా నియమించామన్నారు. క్రోమా, చాయ్ పాయింట్, వీవోసీ, బిగ్గీస్ బర్గర్, డోనర్ అండ్ గైరోస్, బారిస్టా, గ్రిల్ ఇండియా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఫ్రోజెన్ బాటిల్ తదితర ప్రముఖ బ్రాండ్‌లతో భాగస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల చూశామన్నారు. తమ వ్యాపారాలు విస్తరించాలని చూస్తున్న వారు ప్రముఖ బ్రాండ్‌లతో నిమగ్నమయ్యే అవకాశాలను వెతుకుతున్నారని చెప్పారు. మా లక్ష్యం దేశ, విదేశీ బ్రాండ్‌ల నుంచి ఫ్రాంచైజ్ వ్యాపారాలు కొనుగోలు, అమ్మకాలను సులభతరం చేయడం ద్వారా కొత్త యుగం వ్యవస్థాపకులను ప్రేరేపించడమేనన్నారు. తద్వారా దేశంలో ఆశాజనకమైన వ్యాపార అవకాశాలను కనుగొనడం, సహకరించడం, పెట్టుబడి పెట్టడం మా ఉద్దేశం అన్నారు. ఫ్రాంచైజ్ బ్రిగేడ్‌తో కనెక్ట్ అవ్వడం అంటే సొంత యజమానిగా మారడమేనన్నారు. మీ నగరంలో మీ సొంత వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా మీ భవిష్యత్తుకు బాధ్యత వహించవచ్చని తెలిపారు.

ఘనంగా శివపార్వతులకు కళ్యాణం, అభిషేకం





నవతెలంగాణ - చైతన్యపురి

శివరాత్రి పర్వదినం సందర్భంగా వాసవి కాలనీలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్ఫటిక లింగంకు అభిషేకం, శివపార్వతుల కళ్యాణం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త, కార్యదర్శి అయిత అంజయ్య, కోశాధికారి టీ.కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న అల్మాస్‌గూడ ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా సీఎంకు కృతజ్ఞత సభ

నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటపాట వరంగల్ కళాబృందం జాగారంలో ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ కందాల బల్దేవ్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, కొత్త కురుమ శివకుమార్, బోడ నరసింహ, వస్పరి బలరాం, గుండె రవీందర్, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



పేద పద్మశ్రీలను ఆదరించండి


ముఖ్యమంత్రికి దాసు సురేష్ విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదవర్గాల నుండి వికసించిన పద్మశ్రీ గ్రహీతలను తెలంగాణ ప్రభుత్వం 50 వేల రూపాయల పెన్షన్, రాష్ట్రమంతా ఉచితంగా పర్యటించే ఆర్టీసీ రవాణా సౌకర్యంతో బాటు 10 లక్షల రూపాయల విలువైన హెల్త్ కార్డులను ఇచ్చి అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ కోరారు. ఇటీవల తెలంగాణ నుండి ఎంపికైన పద్మశ్రీలకు 25 లక్షల రూపాయల నగదు పారితోషకం, 25 వేల రూపాయల పెన్షన్ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి తన మానవత్వాన్ని చాటడాన్ని తెలుగు సమాజం అంతా హర్షిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటివరకు పద్మశ్రీ గా ఎంపికైన 28 మంది పద్మశ్రీలకు పెన్షన్, ఇతర సౌకర్యాలను కల్పించి కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు, స్వచ్ఛందసేవా కార్యక్రమ నివాహకులకు ముఖ్యమంత్రి ప్రేరణగా నిలవాలన్నారు. పద్మశ్రీగా ఎన్నికైన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రైల్వే ప్రయాణంలో ఫస్ట్ క్లాస్ ప్రయాణాన్ని ఉచితంగా కల్పిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సత్వరమే సానుకూలంగా స్పందించి పద్మశ్రీలకు అండగా నిలవాలన్నారు.

నిన్న కాక మొన్ననే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా మహిళల ఆలోచనలు, ఆ ఆలోచనల పురోగతి గురించి చర్చించుకునే రోజే ఈ మహిళా దినోత్సవం. అలా చర్చించుకోవాలంటే సరైన జ్ఞానం ఉండాలి. ఆ జ్ఞానాన్ని అందించడంలో పుస్తకాలు మొదటి స్థానంలో ఉంటాయి. పుస్తకాలు ఎవరికైనా మంచి నేస్తాలే. ఎన్నో విషయాలు నేర్పుతాయి. మనతో మాట్లాడతాయి. మనకు ఓదార్పునిస్తాయి. కొన్ని సమస్యలకు పరిష్కారాన్ని చూపుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు కచ్చితంగా పుస్తకాలు చదవాలి. ఈ సందర్భంగా భారతీయ మహిళా రచయిత్రులు కొందరు తమ అపార అనుభవం నుండి ఒక ఆలోచనను వెలికితీసి పుస్తక పాఠకులతో పంచుకుంటున్నారు. అవేంటో మనమూ తెలుసుకుందాం...


ప్రియమైన పుస్తక పాఠకులకు...



సహకరించుకోవాలి

పితృస్వామ్య సమాజాన్ని, మూస పద్ధతులను సవాలు చేస్తూ యువతులు సాధికారతను సాధించాలి. లింగ సమానత్వం, సామాజిక న్యాయం కోసం స్వేచ్ఛగా మాట్లాడాలి. రాజకీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు మహిళలు ముందుకు రావాలి. అందులో మీ ప్రత్యేక దృక్పథం, అనుభవాలను ఉపయోగించుకోవాలి. ఇతర అన్ని రంగాలలోని మహిళలతో కలిసి తమ సమస్యలపై గొంతు విప్పాలి. యువతులందరూ కలిసి ఒకరి జీవితాన్ని ఒకరు మెరుగుపరుచుకునేందుకు సహకరించుకోవాలి. అప్పుడే మనల్ని శక్తివంతం చేసే మెరుగైన సమాజాన్ని సృష్టించగలరు.


- హరిత సావిత్రి, జిన్ రచయిత



గాఢంగా ప్రేమించుకోండి

మహిళలు అపారమైన శక్తి కలిగిన వారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా శక్తిమంతంగా ఉండగలరు. మనల్ని మనం అంగీకరించినట్లయితే అంటే మనం చేయగలం అనే నమ్మకం మనకు ఉంటే మన కలలు, మన ఆశలను కచ్చితంగా సాధించగలం. కాబట్టి ముందు మిమ్మల్ని మీరు గాఢంగా ప్రేమించుకోండి. సమాజంతో సంబంధాలు మెరుగుపరుచుకోండి. మీ తెలివితేటలను పూర్తి స్థాయిలో ఉపయోగించి ఓ మంచి స్థాయికి ఎదగండి.


- గీతాంజలి పండిట్, బుద్ధ ఇన్ లవ్ రచయిత



మీకోసం మీరు

ప్రతి విషయానికీ ఇతరులపై ఆధారపడకండి. మీకు సహాయం చేయడానికి, మీ పరిస్థితిని మెరుగుపరచడానికి ఎవరో వస్తారని ఎదురు చూడకండి. మీ అంతట మీరే మంచి స్నేహితులను, నెట్‌వర్క్‌ను సృష్టించండి. నేర్చుకునేందుకు సమాజంలో మంచి అవకాశాలు ఉన్నాయి. కనుక కొత్త విషయాలు నేర్చుకునేందుకు ప్రయత్నించండి. ముఖ్యంగా మీకోసం మీరు సమయాన్ని వెచ్చించండి. మీపై విషం చల్లేందుకు ప్రయత్నించే వ్యక్తుల గురించి పట్టించుకోకండి.


- గార్గి రావత్, టైగర్ సీజన్ రచయిత



అదే నిజమైన ప్రేమ

ప్రేమ అనేది సాధారణంగా అధికారంలో ఉన్నవారి ప్రయోజనం కోసం పని చేసే ఒక ఉత్పత్తి సాధనం అని అర్థం చేసుకోవాలని నేను యువతులను కోరుతున్నాను. ఇది అర్థం చేసుకుంటే మహిళలు తమను తాము శాశ్వతంగా రక్షించుకోవచ్చు. మిమ్మల్ని అర్థం చేసుకునే భాగస్వామిని పొందడం గొప్ప విషయం. ఇంట్లో, సంఘంలో మీరు చేస్తున్న శ్రమలో 50 శాతం భాగం పంచుకుంటే అప్పుడు అతనిది నిజమైన ప్రేమని తెలుసుకోండి.

- ఐషా సర్వరీ, హార్ట్ టాంట్రమ్స్ రచయిత



మీతో మీరు


సాధారణంగా మీపై ఇతరుల అంచనాలు మీ నిర్ణయాలను, జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అయితే ఆ ప్రయాణంలో మిమ్మల్ని మీరు కోల్పోకండి. మీ జీవితంలో అత్యంత ముఖ్యమైన సంబంధం మీతో మీరు కలిగి ఉన్న సంబంధం. దానికి కూడా మీరు కచ్చితంగా ప్రాధాన్యం ఇవ్వండి. ఒక వేళ ఇప్పటి వరకు మీతో మీకు మంచి సంబంధం లేకపోతే వెంటనే పెంచుకోండి.

- మాలినీ గోయల్, అన్‌బాక్సింగ్ రచయిత

తీర్చిదిద్దుకోవాలి

యువతులకు నా సలహా ఏమిటంటే వారు రెక్కలు విప్పి ఆకాశంలో స్వేచ్ఛగా విహరించాలి. తమను తాము విలువైనవారిగా తీర్చిదిద్దుకోవాలి. వారి సొంత కలలను నెరవేర్చుకోవడానికి కృషి చేయాలి. అప్పుడే సామాజిక నిబంధనలు, ప్రతికూల ప్రభావాలు ప్రకాశవంతంగా ప్రకాశించే వారి సామర్థ్యానికి ఆటంకం కలిగించకుండా ఉండటాయి.


- తబిందా జలీల్ బర్నీ, కథా రచయిత



ఇతరులకు అవకాశం ఇవ్వొద్దు

మీ గురించి మీరు పూర్తిగా తెలుసుకోండి. మీ కలలు అనుసరించండి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయండి. మీరు ఏం చేయాలి, ఎలా కనిపించాలి అనే విషయాలపై ఇతరులకు అవకాశం ఇవ్వొద్దు. మీరు చేస్తున్నది మంచి అయినప్పుడు సమాజానికి భయపడొద్దు.

- మిచెల్ మెండోన్సా బంబావాలే, బికమింగ్ గోవాన్ రచయిత



శాస్త్రీయ ఆలోచనల్లేని నూతన విద్యావిధానం

(మొదటిపేజీ తరువాయి)

తొలగించి.. నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి కొమ్ముకాసిన సావర్కర్ వంటి వారి జీవిత చరిత్రలను జొప్పించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. వైస్ ఛాన్సలర్ల నియామకాలలో అర్హులకు అవకాశం కల్పించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఈ కన్వెన్షన్‌లో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం అవుతామన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ రిటైర్డ్ ప్రిన్సిపల్ రామ్మోహన్‌రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి రమేష్ బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్, అజయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి రవి నాయక్, తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంధ్య రెడ్డి, దీపిక, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించొద్దు

న్యూఢిల్లీ : తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలను అందచేయాల్సిందిగా ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐని ఆదేశించాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు దాదాపు 80మంది మాజీ ప్రభుత్వ ఉద్యోగులు బహిరంగ లేఖ రాశారు. ఎస్‌బీఐ ఈ సమాచారాన్నంతా అందచేసేంతవరకు 2024 సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించేది లేదని కూడా స్పష్టం చేయాలని వారు ఆ లేఖలో కోరారు. సుప్రీం ఇచ్చిన గడువును ఎస్‌బీఐ ఉల్లంఘించిన నేపథ్యంలో ఈ లేఖ వెలువడింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ వాటిని సుప్రీం రద్దు చేసిన 17రోజుల తర్వాత ఎస్‌బీఐ తమకు జూన్ 30వరకు గడువు కావాలంటూ కోరుతూ కోర్టును ఆశ్రయించింది.

కాగా ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో ఐఏఎస్ (రిటైర్డ్) అనితా అగ్నిహోత్రి, సామాజిక న్యాయం, సాధికారతా శాఖ మాజీ కార్యదర్శి జి.బాలచంద్రన్, పశ్చిమ బెంగాల్ మాజీ అదనపు చీఫ్ సెక్రెటరీ గోపాలన్ బాలగోపాల్, బొగ్గు శాఖ మాజీ కార్యదర్శి రాణా బెనర్జీ ప్రభృతులు పలువురు ఆ లేఖపై సంతకాలు చేశారు.

"48కోట్ల ఖాతాలు కలిగిన, ఉన్నత స్థాయిలో డిజిటలైజేషన్ జరిగిన, దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బీఐ, రికార్డులు రాతపూర్వకంగా భద్రపరిచామనే పేలవమైన సాకు చెబుతూ గడువు పొడిగించమని కోరింది." అని ఆ లేఖ పేర్కొంది. అసలు ఈ మొత్తం ప్రక్రియకు పది నిముషాల కన్నా ఎక్కువపట్టదని థామస్ ఫ్రాంకో వంటి బ్యాంకింగ్ రంగ నిపుణులు, మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ గార్గ్‌లు చెబుతున్నారని ఆ లేఖ పేర్కొంది.

కానిస్టిట్యూషనల్ కండక్ట్ గ్రూప్ (సీసీజీ)లో భాగమైన రిటైరైన సివిల్ సర్వెంట్లు ఈ లేఖ రాశారు. సార్వత్రిక ఎన్నికల్లోగా తాము సమాచారం అందించలేమని ఎస్‌బీఐ చెప్పడం చూస్తుంటే అధికారంలో వున్న ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు ఎస్‌బీఐ కవచంలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆ లేఖ పేర్కొంది.

తమకు అనుకూలంగా లేని కార్పొరేట్లపై ఒత్తిడి తెచ్చేందుకు దాడులు, బెదిరింపులు పేరుతో కొన్ని సంస్థలపై ఒత్తిడి తెచ్చారని పేర్కొంది. విరాళాలు ఇచ్చిన వారికి ప్రభుత్వం చేసి పెట్టిన పనులను కూడా తెలియచేయాల్సిందిగా ఆ లేఖ కోరింది.

రాజ్యాంగంలోని 324వ అధికరణ కింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించడం ద్వారా తన పేరు ప్రతిష్టలను, సమగ్రతను ఎన్నికల్ కమిషన్ తిరిగి నిలబెట్టుకోవాలని అందుకు ఇదొక అవకాశమని ఎన్నికల కమిషన్‌కు వారు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

(మొదటిపేజీ తరువాయి)

చెల్లిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ ఆర్టీసీ బస్‌భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 జనవరి 1వ తేదీ నాటి 31.1 శాతం కరువు భత్యాన్ని 2017 ఏప్రిల్ 1 నుంచి పే స్థిరీకరణలో విలీనం చేస్తామన్నారు. ఈ వేతన సవరణ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.418.11 కోట్ల ఆర్థికభారం పడుతుందని చెప్పారు. పేస్కేల్-2017తో సర్వీసులో ఉన్న 42,057 మంది ఉద్యోగులు, 2017 ఏప్రిల్ 1 నుంచి పదవీ విరమణ చేసిన 11,014 మంది ఉద్యోగులు...మొత్తంగా 53,071 మందికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ప్రతిపక్షాలు ఆర్టీసీపై విష ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామనీ, ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల రంగులు వేసి నడుపుతున్నారనే అవాస్తవ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందనీ, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆటో కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కానీ తమను మాత్రం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా 3 నెలల్లో 25 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని తెలిపారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారనీ, బాండ్స్ విషయంలోనూ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ సంస్థను నష్టాల నుంచి ప్రాఫిట్ ఓరియెంటేషన్ వైపుగా తీసుకెళ్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రయాణికుల సంఖ్య దాదాపు 50 శాతం పెరిగిందని.. రద్దీకి అనుగుణంగా త్వరలోనే నూతన బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాపే చర్చ కాదు...పాఠశాలపై చర్చించాలి




(మొదటిపేజీ తరువాయి)

ఉండే మౌలిక వసతులు, సరిపోయినంత మంది ఉపాధ్యాయులున్నారా? లేదా చూడాలి. స్కావెంజర్లను నియమించాలి. పాఠ్యపుస్తకాలు సకాలంలో వస్తున్నాయా? లేదా చూడాలి. విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని పరిష్కరించాలి. అధికారులూ మోడీ చెప్పినట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరిలో పరీక్షల సన్నద్ధతపై చర్చించి మంచి ఫలితాలు రావాలనడం ఎంత వరకు సమంజసం. జూన్‌లో బడుల్లో ఉండే సమస్యలను పరిష్కరిస్తే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి.'అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. రెండురోజులపాటు జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర విస్తృత సమావేశాలు శనివారం హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పతాకాన్ని రమణయ్య శాస్త్రి, టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని నరహరి ఆవిష్కరించారు. ఆ సంఘం సీనియర్ నాయకులు ఎంఎకె దత్ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, సిహెచ్ దుర్గాభవాని అధ్యక్షవర్గంగా సమావేశాన్ని నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశ పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని విమర్శించారు. దీంతో ప్రజాస్వామ్యం, దేశ సమైక్యత ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఫాసిస్టు పాలన వస్తుందన్నారు. ఎవరికీ ప్రజాస్వామిక హక్కులుండబోవని చెప్పారు. ప్రీప్రైమరీ విద్య పెద్ద వ్యాపారంగా మారిందన్నారు. దాన్ని చట్టబద్ధం చేసేందుకే కేంద్రం నూతన జాతీయ విద్యావిధానాన్ని (ఎన్ఈపీ-2020) తెచ్చిందని చెప్పారు. విద్యారంగాన్ని ధ్వంసం చేయడానికే 5+3+3+4 నమూనాను తెచ్చిందన్నారు. దాని వల్ల ప్రయివేటు, కార్పొరేట్ విద్యావ్యాపారం మరింత పెరుగుతుందని అన్నారు. విద్యను వ్యాపారమయం చేయడమే వికసిత్ భారతా?అని ప్రశ్నించారు. ఉన్నోళ్లకు నాణ్యమైన చదువులు, లేనోళ్లకు నాసిరకమైన చదువులు అందించడమే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్ఈపీని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అందరికీ సమానమైన, నాణ్యమైన విద్యనందించాలని కోరారు. బీజేపీ విధానాలతో విద్యారంగంలో అంతరాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఇది సామాజిక అంతరాలు పెరగడానికి దోహదపడుతుందని అన్నారు. ఉన్నత విద్యలో 75 శాతం, పాఠశాల విద్యలో 46 శాతం మంది విద్యార్థులు ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్నారని వివరించారు. ప్రాథమిక విద్యలో 40 శాతం పిల్లలు ప్రయివేటుకు వెళ్తున్నారని చెప్పారు. ప్రీప్రైమరీ తరగతులకు చట్టబద్ధత కల్పించడం వల్ల ప్రయివేటులోనే ఎక్కువ మంది విద్యార్థులు చదువుతారని అన్నారు. అప్పుడు ప్రభుత్వ బడులు ప్రశ్నార్థకంగా మారతాయన్నారు. అందువల్ల ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన అవసరముందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావం తో, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందనీ, ఉపాధ్యాయులు వాటిని అలవర్చుకోవాలని సూచించారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మహిళా సాధికారతకు కేంద్రం కృషి చేయడం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా ప్రయోజనం లేదని చెప్పారు. మహిళా మల్ల యోధులపై వేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టాప్ర) ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షన్ బిక్షకాదనీ, ఉద్యోగుల హక్కు అని చెప్పారు. సీపీఎస్‌ను అమలు చేయబోమంటూ కేంద్రం స్పష్టం చేసిందన్నారు. రాబోయే కాలంలో పెన్షన్ ఉండబోదని చెప్పారు. వాటిని సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. యూటీఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు రమణయ్య శాస్త్రి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇప్పుడున్న సౌకర్యాలు పోరాటాల ద్వారా సాధించుకున్నామని గుర్తు చేశారు. వాటిని నిలుపుకోవడమే లక్ష్యమన్నారు. సంఘ కార్యకలాపాల నివేదికను టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, ఆర్థిక నివేదికను కోశాధికారి టి లక్ష్మారెడ్డి, పత్రిక నివేదికను సంపాదకులు పి మాణిక్‌రెడ్డి, ఆడిట్ నివేదికను మహబూబ్‌అలీ, కుటుంబ సంక్షేమ నిధి నివేదికను రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్‌రెడ్డి, క్రీడలు, సాంస్కృతిక, మహిళా నివేదికలను షేక్‌రంజన్, ఎం వెంకటి, శాంతికుమారి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నర్సింహారావు, రాష్ట్ర కార్యదర్శులు కె సోమశేఖర్, ఈ గాలయ్య, ఎస్ మల్లారెడ్డి, డి సత్యానంద్, జి నాగమణి, కె రవికుమార్, ఎస్ రవిప్రసాద్‌గౌడ్, ఎ సింహాచలం, వై జ్ఞానమంజరి తదితరులు పాల్గొన్నారు.

జడ్జీల 'పాలి'ట్రిక్స్

(మొదటిపేజీ తరువాయి)



తెచ్చుకున్నారు. అటు తృణమూల్ కాంగ్రెస్ కూడా కోర్టులు, ప్రభుత్వానికి సంబంధించి గత సంప్రదాయాలకు భిన్నంగా గణోపాధ్యాయపై ఆరోపణలు సంధించింది. ఆయన ఓ న్యాయమూర్తిగా కాకుండా బీజేపీ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని మండిపడింది. ఈ నేపథ్యంలో గణోపాధ్యాయ తన పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. పత్రికా సమావేశంలో ప్రధాని మోడీని పొగడ్తలతో ముంచెత్తారు. వాస్తవానికి ఆయన పదవీకాలం ఆగస్టుతో ముగుస్తుంది. దానికి ముందే ఆయన ఎందుకు రాజీనామా చేశారు? లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్ పొందేందుకా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన పోటీపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెబుతుండడం గమనార్హం.పాలకుల పట్ల న్యాయమూర్తులు విధేయత ప్రకటించడం, తదనంతర కాలంలో పదవులు పొందడం ఇది మొదటిసారి కాదు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీకాలం పూర్తయిన తర్వాత బీజేపీ తరఫున రాజ్యసభ సభ్యుడయ్యారు. అయోధ్య కేసులో గొగోయ్ ఇచ్చిన తీర్పుకు ప్రతిఫలంగా ఆయనకు ఎంపీ పదవి లభించిందన్న విమర్శలు వచ్చాయి. ఇందులో నిజం ఎంత అనే విషయాన్ని పక్కన పెడితే న్యాయ మూర్తులు తమ పదవీకాలంలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చి, పదవీవిరమణ చేసిన తర్వాత పదవులు పొందడంపై సందేహాలు వ్యక్తం కావడం సహజమే. దీనివల్ల న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉంది.

మరోసారి కేంద్రం మోకాలడ్డు

(మొదటిపేజీ తరువాయి)

ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వేణు తెలిపారు. మరోసారి సమావేశమై ఆ రాష్ట్ర ఆర్థిక బకాయిల సమస్యకు పరిష్కారం కనుక్కోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కేరళ చీఫ్ సెక్రటరీ నేతృత్వంలోని అధికారులు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర రుణ పరిమితిపై కేంద్రం చర్యలను వ్యతిరేకిస్తూ కేరళ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

"రాష్ట్రానికి దాని రుణ పరిమితిలో అర్హత ఉన్నా ఉపయోగించని ఆర్థిక అంశాల గురించి మేము కేంద్రానికి, సుప్రీంకోర్టుకు తెలియజేశాము. మేము కేంద్రంతో జరిపిన చర్చల్లో సాధ్యమైన తాత్కాలిక ఏర్పాటు కోసం ప్రయత్నించాము. కుదరదని కేంద్రం తేల్చి చెప్పింది. రూ.13,608 కోట్ల కంటే అదనంగా రూ.19,370 కోట్లు ఇవ్వాలన్న మా అభ్యర్థనను వారు అంగీకరించలేదు" అని వేణు అన్నారు. కేరళ తిరిగి సుప్రీంకోర్టుకు వెళ్లి కేంద్రంతో చర్చల స్థితిగతులను తెలియజేస్తుందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. "మేము కోర్టు నుండి తీర్పు పొందడానికి ప్రయత్నిస్తాము" అని ఆయన అన్నారు.రాష్ట్రం అంగీకరించిన రూ.13,608 కోట్ల రుణం తీసుకునేందుకు రాష్ట్రానికి ప్రస్తుతం అనుమతిస్తామని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలు జరపాలని న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదనంగా రుణాలు తీసుకోవడానికి కేరళ దాఖలు చేసిన దావా ఉపసంహరణను ముందస్తు షరతుగా పెట్టవద్దని కేంద్రానికి తెలిపింది.

వంద రోజులే..

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ ప్రాంతాల గ్రామాల్లోకి వచ్చారా అని ప్రశ్నించారు. పైగా ధర్మం కోసం పనిచేస్తున్నట్టు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దేవుని ఫొటోలతో, దేవుని పేరు చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్నారన్నారు. ఈసారి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్, టెస్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు తుల ఉమ, ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అందె సుభాష్, ఎలుసాని మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

జయం మనదే!

- 4-1తో టెస్టు సిరీస్ మన సొంతం
- ధర్మశాల టెస్టులో భారత్ ఘన విజయం
- ఇంగ్లాండ్‌పై ఇన్నింగ్స్ 64 పరుగులతో గెలుపు
- అశ్విన్ మాయకు ఇంగ్లాండ్ 195/10

జయం మనదే. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను టీమ్ ఇండియా 4-1తో సొంతం చేసుకుంది. ధర్మశాల టెస్టులో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన ఆతిథ్య భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కెరీర్ వందో టెస్టు మాయగాడు అశ్విన్ (5/77) ఐదు వికెట్ల మాయకు ఇంగ్లాండ్ కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో బెన్‌స్టోక్స్ సేన 195 పరుగులకే ఆలౌటైంది. మూడు రోజుల్లోనే లాంఛనం ముగించిన రోహిత్‌సేన.. 4-1తో టెస్టు సిరీస్‌ను, ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకుంది.

బజ్‌బాల్ వచ్చింది. బజ్‌బాల్ మెరిసింది. కానీ స్పిన్‌బాల్ ముంగిట చివరకు బజ్‌బాల్ చిత్తుగా ఓడింది!. హైదరాబాద్ టెస్టులో విజయంతో బజ్‌బాల్ మేనియా కనిపించగా.. ఆ తర్వాత వరుసగా నాలుగు టెస్టుల్లో విజయాలు సాధించిన భారత్ సొంతగడ్డపై తిరుగులేని రికార్డును నిలుపుకుంది. కీలక ఆటగాళ్ల సేవలు దూరమైనా.. బలమైన ఇంగ్లాండ్ మెడలు వంచింది. 4-1తో టెస్టు సిరీస్‌ను సాధించింది. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా, యువ సంచలనం యశస్వి జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు.



నవతెలంగాణ-ధర్మశాల

ఐదు మ్యాచుల మహా టెస్టు సిరీస్‌లో భారత్ విజయం సాధించింది. ధర్మశాల టెస్టులో ఇంగ్లాండ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో చిత్తు చేసిన టీమ్ ఇండియా.. 4-1తో టెస్టు సిరీస్‌ను సాధించింది. ట్రంప్‌కార్డ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కెరీర్ వందో టెస్టులో తనదైన మాయ చూపించాడు. అశ్విన్ ఐదు వికెట్ల మాయజాలంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 195 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగుల లోటుతో రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లాండ్ 48.1 ఓవర్లలోనే చేతులెత్తేసింది. ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (84, 128 బంతుల్లో 12 ఫోర్లు) అర్థ సెంచరీతో ఓ ఎండ్‌లో నిలబడినా.. సహచర బ్యాటర్ల నుంచి మద్దతు లభించలేదు. జానీ బెయిర్‌స్టో (39, 31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), టామ్ హర్ట్‌లీ (20, 24 బంతుల్లో 4 ఫోర్లు) ఇంగ్లాండ్ ఓటమి అంతరాన్ని కుదించగలిగారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా (2/38), చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (2/40) సైతం వికెట్ల వేటలో మెరువటంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లోటును సైతం అధిగమించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 477 పరుగుల భారీ స్కోరు నమోదు చేయగా.. రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110), దేవదత్ పడిక్కల్ (65), యశస్వి జైస్వాల్ (57), సర్ఫరాజ్ ఖాన్ (56) రాణించారు. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 4-1తో గెల్చుకున్న భారత్.. ఆంటోనీ డి మెల్లో ట్రోఫీని అందుకుంది. సిరీస్‌లో 712 పరుగులు బాదిన యశస్వి జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలువగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకున్నాడు.

అశ్విన్ మ్యాజిక్ : 259 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ మొదలెట్టిన ఇంగ్లాండ్‌కు ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే వికెట్ల వేటకు తెరతీశాడు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు బెన్ డకెట్ (2), జాక్ క్రాలీ (0) అశ్విన్ మాయకు తలొగ్గారు. డకెట్‌ను బౌల్డ్ చేసిన అశ్విన్.. క్రాలీని షార్ట్ లెగ్‌లో సర్ఫరాజ్ క్యాచ్‌తో సాగనంపాడు. నం.3 బ్యాటర్ ఒలీ పోప్ (19) సైతం అశ్విన్ మాయలో చిత్తయ్యాడు. మూడు ఫోర్లతో ఎదురుదాడి ప్రయత్నం చేసిన పోప్ స్వీప్ షాట్‌తో వికెట్ కోల్పోయాడు. 36/3తో ఇంగ్లాండ్ వందలోపే కుప్పకూలేలా కనిపించింది. టాప్-3 వికెట్లను పడగొట్టిన అశ్విన్‌కు కుల్దీప్ యాదవ్ తోడయ్యాడు. వందో టెస్టు బ్యాటర్ జానీ బెయిర్‌స్టో (39) ధనాధన్‌కు కుల్దీప్ తెరదించాడు. మూడు ఫోర్లు, సిక్సర్లతో దూకుడుగా ఆడిన బెయిర్‌స్టోను కుల్దీప్ యాదవ్ ఎల్బీగా సాగనంపాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (2)ను అశ్విన్ మ్యాజిక్ బంతితో క్లీన్‌బౌల్డ్ చేయగా ఇంగ్లాండ్ 103/5తో ఓటమి కోరల్లో కూరుకుంది. లంచ్ విరామ సమయానికి ఇంగ్లాండ్ ఐదు వికెట్లు చేజార్చుకోగా.. ఓ ఎండ్‌లో జో రూట్ నిలబడ్డాడు.

రూట్ విసిగించినా..! : సహచర బ్యాటర్లు స్పిన్‌కు విలవిల్లాడుతూ పెవిలియన్‌కు చేరగా.. ఓ ఎండ్‌లో జో రూట్ (84) నిలబడ్డాడు. పోప్, బెయిర్‌స్టోలతో భాగస్వామ్యాలు నమోదు చేసేందుకు ప్రయత్నించినా.. సాధ్యపడలేదు. ఆ తర్వాత టెయిలెండర్లతో కలిసి ఆశలు ఆవిరైన మ్యాచ్‌లో ఆఖరు వరకు నిలిచాడు. బెన్ ఫోక్స్ (2) వికెట్‌తో అశ్విన్ ఐదు వికెట్ల ఘనత సాధించగా.. మార్క్‌వుడ్ (0), టామ్ హర్ట్‌లీ (20)లను జశ్‌ప్రీత్ బుమ్రా ఒకే ఓవర్లో అవుట్ చేశాడు. షోయబ్ బషీర్ (13) కథ జడేజా ముగించగా.. జో రూట్ వికెట్‌తో కుల్దీప్ యాదవ్ సిరీస్ విజయాన్ని అందించాడు. 48.1 ఓవర్లలో ఇంగ్లాండ్ 195 పరుగులకే కుప్పకూలింది. ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది.

అండర్సన్... 700 : అంతకుముందు టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్ వేగంగానే ముగిసింది. ఓవర్‌నైట్ స్కోరు 473/8తో బ్యాటింగ్‌కు వచ్చిన కుల్దీప్ యాదవ్ (30, 69 బంతుల్లో 2 ఫోర్లు), జశ్‌ప్రీత్ బుమ్రా (20, 64 బంతుల్లో 2 ఫోర్లు) ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. కుల్దీప్ యాదవ్‌ను అవుట్ చేసిన జేమ్స్ అండర్సన్ టెస్టుల్లో 700వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. సిరీస్ ఓటమి, ధర్మశాలలో ఇన్నింగ్స్ పరాజయం నైరాశ్యంలో ఉన్న ఇంగ్లాండ్ అభిమానులకు అండర్సన్ అద్వితీయ రికార్డు ఓ ఊరట. ఓవర్‌నైట్ స్కోరుకు 4 పరుగులు జోడించిన భారత్ 477 పరుగులకు ఆలౌటైంది. బుమ్రాను బషీర్ అవుట్ చేయటంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 259 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ (5/173) ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. జేమ్స్ అండర్సన్ (2/60), టామ్ హర్ట్‌లీ (2/126), బెన్ స్టోక్స్ (1/17) రాణించారు.

స్కోరు వివరాలు

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 218/10
భారత్ తొలి ఇన్నింగ్స్ : 477/10
ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ : జాక్ క్రాలీ (సి) సర్ఫరాజ్ (బి) అశ్విన్ 0, బెన్ డకెట్ (బి) అశ్విన్ 2, ఒలీ పోప్ (సి) యశస్వి (బి) అశ్విన్ 19, జో రూట్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 84, జానీ బెయిర్‌స్టో (ఎల్బీ) కుల్దీప్ 39, బెన్ స్టోక్స్ (బి) అశ్విన్ 2, బెన్ ఫోక్స్ (బి) అశ్విన్ 8, టామ్ హర్ట్‌లీ (బి) బుమ్రా 20, మార్క్‌వుడ్ (ఎల్బీ) బుమ్రా 0, షోయబ్ బషీర్ (బి) జడేజా 13, జేమ్స్ అండర్సన్ నాటౌట్ 0,ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం : (48.1 ఓవర్లలో ఆలౌట్) 195.**
వికెట్ల పతనం : 1-2, 2-21, 3-36, 4-92, 5-103, 6-113, 7-141, 8-141, 9-189, 10-195.
బౌలింగ్ : జశ్‌ప్రీత్ బుమ్రా 10-2-38-2, రవిచంద్రన్ అశ్విన్ 14-0-77-5, రవీంద్ర జడేజా 9-1-25-1, కుల్దీప్ యాదవ్ 14.1-0-40-2, మహ్మద్ సిరాజ్ 1-0-8-0.

178-178
టెస్టు క్రికెట్‌లో భారత్ గెలుపోటముల రికార్డు 178-178. చరిత్రలో తొలిసారి భారత్ టెస్టు విజయాలు, ఓటములు సమానంగా ఉన్నాయి. గతంలో భారత్ విజయాల కంటే ఓటములే ఎక్కువగా ఉండేవి. ఆస్ట్రేలియా (1.780), ఇంగ్లాండ్ (1.209), దక్షిణాఫ్రికా (1.105), పాకిస్థాన్ (1.042) మాత్రమే పాజిటివ్ గెలుపోటముల రికార్డుతో ఉన్నాయి.

700
టెస్టు క్రికెట్ చరిత్రలో 700 వికెట్లు పడగొట్టిన ఏకైక పేసర్‌గా జేమ్స్ అండర్సన్ నిలిచాడు. అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల జాబితాలో ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) మాత్రమే అండర్సన్ ముంగిట ఉన్నారు. మురళీధరన్, షేన్ వార్నర్ ఇద్దరూ స్పిన్నర్లు కాగా.. అండర్సన్ ఒక్కడే పేస్ బౌలర్.

36
టెస్టుల్లో అశ్విన్ ఐదు వికెట్ల ప్రదర్శనలు 36. భారత బౌలర్లలో అనిల్ కుంబ్లేను (35)ను అశ్విన్ అధిగమించాడు. ఓవరాల్‌గా రిచర్డ్ హాడ్లీ (36)తో కలిసి మూడో స్థానంలో ఉన్నాడు. ముత్తయ్య మురళీధరన్ (67), షేన్ వార్న్ (37) ముందున్నారు.

9/128
కెరీర్ వందో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లలో అశ్విన్ అగ్రస్థానంలో నిలిచాడు. ముత్తయ్య మురళీధరన్ 2006 బంగ్లాదేశ్‌తో టెస్టులో 9/141 గణాంకాలు నమోదు చేయగా.. అశ్విన్ ఆ గణాంకాలను దాటాడు. వందో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో 4 ప్లస్ వికెట్లు పడగొట్టిన ఏకైక బౌలర్‌గానూ అశ్విన్ నిలిచాడు.

9/128
100 : స్వదేశంలో ఇంగ్లాండ్ అశ్విన్ పడగొట్టిన వికెట్లు వంద. ఈ జాబితాలో అశ్విన్ మూడో స్థానంలో నిలిచాడు. స్వదేశంలో స్టువర్ట్ బ్రాడ్ (106) ఆస్ట్రేలియాపై, జేమ్స్ అండర్సన్ (105) భారత్‌పై వందకు పైగా వికెట్లు పడగొట్టిన బౌలర్లలో ఉన్నారు.

టెస్టు క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు

- భారత క్రికెట్ బోర్డు సరికొత్త పథకం

ముంబయి : దేశవాళీ రంజీ ట్రోఫీలో ఆడేందుకు నిరాకరించిన ఇద్దరు స్టార్ క్రికెటర్లను వార్షిక కేంద్ర కాంట్రాక్టు జాబితా నుంచి తొలగించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. కొద్దిరోజుల్లోనే టెస్టు క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకు సరికొత్త ప్రణాళిక తయారు చేసింది. టెస్టు క్రికెట్ ప్రాధాన్యత, టెస్టు క్రికెటర్ల శ్రమకు గుర్తింపు అందించేందుకు బీసీసీఐ ఇక నుంచి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించనుంది. ఓ సీజన్‌లో భారత్ ఆడే మొత్తం టెస్టు మ్యాచుల్లో కనీసం 50 శాతానికి పైగా మ్యాచుల్లో ఆడిన క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం టెస్టు మ్యాచ్‌కు అందిస్తున్న మ్యాచ్ ఫీజు రూ.15 లక్షలకు ఇది అదనం. 75 శాతం కంటే ఎక్కువ టెస్టుల్లో ఆడిన క్రికెటర్లు ప్రతి టెస్టుకు రూ. 45 లక్షల చొప్పున అందుకోనుండగా, 50 శాతం కంటే ఎక్కువ మ్యాచుల్లో ప్రాతినిథ్యం వహించిన క్రికెటర్లు రూ.30 లక్షలు దక్కించుకోనున్నారు. ఇదే విధంగా బెంచ్‌కు పరిమితమైన ఆటగాళ్లకు సైతం గరిష్ఠంగా ప్రతి మ్యాచ్‌కు రూ.22.50 లక్షలు, రూ.15 లక్షల చొప్పున ఇవ్వనున్నట్టు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

ఓటమితో నిష్క్రమణ

- కోచి చేతిలో హైదరాబాద్ ఓటమి
- ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



చెన్నై : హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఏడో ఓటమి చవిచూసింది. ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024 సీజన్ నుంచి ఓటమితో నిష్క్రమించింది. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో కోచి బ్లూ స్ట్రైకర్స్ చేతిలో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ 0-3తో ఓటమి పాలైంది. వరుసగా మూడు గేముల్లో 12-15, 12-15, 11-15తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ నిరాశపరిచింది. గ్రూప్ దశలో ఎనిమిది మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఓటమితో సీజన్‌ను ముగించింది. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఆటగాళ్లలో సాహిల్ కుమార్ ఆరు పాయింట్లు సాధించగా, అషమత్ ఐదు, స్టెఫాన్ నాలుగు పాయింట్లు సాధించారు. కోచి బ్లూ స్ట్రైకర్స్ నుంచి సెబాస్టియన్ 11 పాయింట్లు, కుమార్ ఆమన్ 10 పాయింట్లు, వసంత్ ఓమ్ 5 పాయింట్లతో మెరిశారు. సెబాస్టియన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఎనిమిది మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించిన కోచి బ్లూ స్ట్రైకర్స్ సైతం హైదరాబాద్ బ్లాక్‌హాక్స్‌తో పాటు సూపర్5 రేసు నుంచి నిష్క్రమించింది.

పరిశ్రమల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు

మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ

- వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారం ప్రారంభం
- రూ.104 కోట్లతో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో నిర్మాణం



నవతెలంగాణ - పటాన్‌చెరు

తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుతో పాటు కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో రూ.104.24 కోట్లతో ప్రభుత్వ, ప్రయివేట్ భాగ స్వామ్యంతో నిర్మించిన వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారం (జీరో లిక్విడ్ డిశ్చార్జ్ కామన్ ఇంఫ్లిమెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను శనివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావే శంలో మంత్రులు మాట్లాడుతూ..పారిశ్రామిక రంగం లో ప్రభుత్వం, యాజమాన్యాలు తోడ్పాటు అందించుకుంటేనే అభివృద్ధి సాధ్యపడు తుందన్నారు. పాశమైలారం పారిశ్రామికవాడలో పారిశ్రామికవేత్తలు సొంతంగా ఏర్పాటు చేసిన 3 ఫైర్ స్టేషన్‌లను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని అదనపు సిబ్బందిని నియమించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్న వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ పరిశ్రమల సహకారం, కాలుష్య నియంత్రణ మండలితో ఒప్పందం కుదుర్చు కుని వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్‌ను రాంకీ సంస్థ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పారిశ్రామిక వాడలో మొట్టమొదటి ఇలాంటి ట్రీట్మెంట్ ప్లాంట్ నెలకొ ల్పడం గర్వకారణమని, మ్యాన్ పవర్ స్కిల్ డెవలప్ మెంట్ చేసి అందిస్తామన్నారు. కాలుష్య నియంత్రణ ను సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పరిశ్రమలకు కేటాయిం చిన స్థలాల్లో కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ పట్ల తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న పారిశ్రా మికవేత్తలను అభినందించారు. ఈ పారిశ్రామిక జోన్‌లో కీలకమైన శ్రామిక శక్తి సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని, పారిశ్రా మిక రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం తరఫున తోడ్పాటు ఉంటుందని చెప్పారు. పాశమైలారం హైలా చైర్మెన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభు త్వం, పారిశ్రామిక రంగం భాగస్వామ్యంతో రాంకీ సంస్థ ఈ ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేసినట్టు చెప్పా రు. ఒక చుక్క వ్యర్థ జలాలను కూడా భూమి లోకి వదలకుండా శుద్ధిచేసి మళ్లీ పారిశ్రామిక వినియోగం కోసం వాడటం ఈ ప్లాంట్ ప్రత్యేకత అన్నారు. సు మారు 70 పరిశ్రమల నుంచి వ్యర్థ జలాల శుద్ధీకరణ కోసం ఈ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు వస్తాయన్నారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, టీఎస్ ఐఐసీ సీఈవో మధుసూదన్, చీఫ్ ఇంజినీర్ శ్యాం సుందర్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, రాంకీ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ రెడ్డి, వైస్ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఐలా ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరం

- మతోన్మాద పార్టీని గద్దె దించేందుకు అందరూ ఏకం కండి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

బీజేపీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఆ పార్టీని గద్దె దించేందుకు అందరూ ఏకం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం సీపీఐ(ఎం) నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంపదను పెట్టుబడిదారులకు దోచి పెట్టారని, మతవిద్వేషాలు రగిల్చి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎలక్షన్ కమిషనర్ రిజైన్

- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- చర్చనీయాంశంగా మారిన అంశం
- గతనెలే మరో కమిషనర్ అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ
- ముగ్గురు సభ్యుల ఈసీఐలో ప్రస్తుతమున్నది సీఈసీ రాజీవ్ కుమార్ ఒక్కరే
- దగ్గరపడుతున్న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన తన పదవి నుంచి తప్పుకోవటం సంచలనం రేపింది. ఆయన పదవీ కాలం మరో మూడేండ్లు ఉన్నది. అయినప్పటికీ.. ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆయన రాజీ నామా వెనక గల కారణం ఏమిటో మాత్రం తెలియరాలేదు. కాగా, అరుణ్ గోయెల్ రాజీనామాను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023లోని సెక్షన్ 11 క్లాజ్ 1 కింద అరుణ్ గోయెల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్టు అందులో వివరించింది.

అరుణ్ గోయెల్ 1962, డిసెంబర్ 7న పాటియాలలో జన్మించారు. 2022, నవంబర్ 18న ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు నిర్ణయించుకు న్నారు. అయితే, అదే నెల 21న ఆయన భారత ఎన్నికల కమిషనర్‌గా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టటం గమనార్హం. అప్పట్లో ఆయన నియామకాన్ని సుప్రీంకోర్టు సైతం ప్రశ్నించింది. ఆయన పంజాబ్ క్యాడర్‌కు చెందిన 1985వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 37 ఏండ్లకు పైగా ఆయన సేవల ందించారు. 18వ లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించటం కోసం దేశవ్యాప్తంగా ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే ఆయన పదవి నుంచి తప్పుకోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది.

ముగ్గురు సభ్యుల భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) లో ఇప్పటికే గతనెల14న మరో కమిషనర్ అనుప్ చంద్ర పాండే(65) పదవీ విరమణ చేశారు. అనుప్ స్థానమే భర్తీ కాకుండా.. ఇప్పుడు అరుణ్ గోయెల్ సైతం తప్పుకోవటంతో ఈసీఐపై భారం పడనున్నదని నిపుణుల అంచన. ప్రస్తుతం ఇద్దరు కమిషనర్లు లేకపోవటంతో ఈసీఐలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) రాజీవ్ కుమార్ ఒక్కరే సభ్యుడిగా ఉండటం గమనార్హం.

ఇప్పటికీ సమావేశం కాని ప్రధాని నేతృత్వంలోని సెలక్షన్ ప్యానెల్

వచ్చే వారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్న ట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషనర్లు లేకపోవటం ఈసీఐకి పెద్ద భారమేనని విశ్లేషకులు అంటున్నారు. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషన ర్ల (నియామకం, సేవానిబంధనలు,పదవీకాలం) బిల్లు, 2023, పార్లమెంటు ఆమోదించినప్పటి నుంచి ఎన్నికల కమిషనర్‌ను ఎన్నుకునే ఎంపిక ప్యానెల్ ఇంకా సమావేశం కాకపోవటం గమనార్హం.

దీంతో అనుప్ చంద్ర స్థానం ఖాళీగా ఉన్నది. దీనికి అరుణ్ గోయల్ రాజీనామా కూడో తోడయ్యింది. భార త ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) స్థానంలో ప్రధాన మంత్రి ఎంపిక ప్యానెల్‌లో కేంద్ర క్యాబినెట్ మంత్రిని చేర్చటానికి కొత్త చట్టం సులభతరం చేసింది. ఈ చర్య ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలకు దారితీసింది. మోడీ, క్యాబినెట్ మిని స్టర్‌తో పాటు లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి కూడా ప్యానెల్‌లో సభ్యుడిగా ఉంటారు. కాగా, ఇంత తక్కువ సమయంలోనే ఇద్దరు కమిషనర్లు రాజీనామా చేయటంతో ఎలక్షన్ కమిషనర్లు లేకుండానే ఎన్నికలు జరుగుతాయో లేదో వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు.

సీఈసీ, ఈసీల ఎన్నిక ఇలా..

ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) చట్టం ప్రకారం, ప్రధానమంత్రి నేతత్వంలోని ఎంపిక కమిటీ పరిశీలన కోసం.. న్యాయ మంత్రి నేతృత్వంలోని ఇద్దరు కేంద్ర కార్యదర్శులతో కూడిన సెర్చ్ కమిటీ ఐదుగురు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఫిబ్రవరి 7న సెర్చ్ కమిటీ సమావేశం కావాల్సి ఉన్నది. అయితే, సమావేశం వాయిదా పడిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సెర్చ్ కమిటీలో యూనియన్ హెూం సెక్రెటరీ, పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగంలో సెక్రెటరీ సభ్యులుగా ఉన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

మహిళ స్టార్టప్‌లకు నిధుల కరువు

- 75 శాతం సంస్థలకు ఫండింగ్ కష్టాలు
- ఒత్తిడిలో 6వేల మంది ఔత్సాహికవేత్తలు



న్యూఢిల్లీ : భారతదేశంలో మహిళ ఔత్సాహికవేత్తలు తమ వ్యాపారాలను కొనసాగించడానికి నిధుల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దేశంలో దాదాపు 8,000 మహిళల స్టార్టప్‌ల ఉన్నాయి. ఇప్పటి వరకు ఆ సంస్థలు 23 బిలియన్ డాలర్ల (రూ.1.90 లక్షల కోట్లు)ను సమీకరించాయని ట్రాక్సన్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. అయితే 6,000 వేల స్టార్టప్‌లకు నిధులు అందలేదు. ఇందులో 590 సంస్థలు 30,000 డాలర్ల (రూ.24 లక్షలు)పైగా రెవెన్యూ సాధిస్తున్నవి ఉన్నాయి. ఆర్థిక స్వేచ్ఛ, సాధికారతల కోసం పోరాడుతున్న మహిళలు అన్ని రంగాల్లోనూ ఆంత్రప్రెన్యూర్స్‌గా దిగుతున్నారు. అయితే ఇప్పుడు వీరందరికీ నగదు లభ్యత ఓ ప్రధాన సవాల్‌గా ఎదురవుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) గణంకాల ప్రకారం దేశంలో 1,17,254 స్టార్టప్‌లు ఉన్నాయి. గడిచిన మూడేళ్లలో నిధుల సమీకరణ అడ్డంకులను ఎదుర్కొంటున్నామని 75 శాతం మహిళా ఔత్సాహికవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణ సవాల్‌గా పరిణమిస్తున్నదని పేర్కొన్నారు. 2021లో 6.5 బిలియన్ డాలర్ల (రూ.53వేల కోట్లు) నిధులు సమకూరగా.. 2023లో కేవలం 1.1 బిలియన్ డాలర్ల (రూ.9వేల కోట్లు)నిధులు మాత్రమే పొందగలిగారు. ప్రస్తుత ఏడాది తొలి రెండు మాసాల్లో 112 మిలియన్ డాలర్ల నిధులు అందగా.. గతేడాది ఇదే కాలంలో 123 మిలియన్ డాలర్లను సమీకరించారు.

'అత్యుత్తమ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 2021తో పోల్చితే 2023లో 21 నుంచి 26 శాతానికి పెరిగిందని మరో పరిశోధనలో పిక్‌మైవర్క్ సహ వ్యవస్థాకురాలు కాజల్ మాలిక్ తెలిపారు. సామాజిక, ఆర్థికపరమైన అవరోధాలను అధిగమించేలా మరింత చేయూతనందిస్తే మహిళా ఉద్యోగులు మరెన్నో విజయాలను సాధించగలరని అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సిఇఒ యశస్వినీ రామస్వామి అన్నారు. మహిళా ఉద్యోగులను కంపెనీలు కూడా ప్రోత్సహించాలని యెస్‌మేడమ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆంకాక్ష వైష్ణోయ్ పేర్కొన్నారు. మరోవైపు గడిచిన ఐదేళ్లలో దేశంలోని ఆయా కంపెనీల్లోని బోర్డుల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య క్రమేణా పెరిగిందని డెలాయిట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గత ఏడాది 18.3 శాతానికి వచ్చినట్టు తెలిపింది. 2018లో ఇది 13.8 శాతంగానే ఉందని తెలిపింది. అనేక మంది మహిళ ఔత్సాహికవేత్తలు మదుపరుల విశ్వాసాన్ని చూరగొనడం, వారి నుంచి నిధుల సమీకరణ పొందడంలో అనేక అడ్డంకుల్ని చవి చూస్తున్నారు. దీంతో పోటీ వ్యాపార ప్రపంచంలో మహిళా ఔత్సాహికవేత్తల సాధికారతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

పాలిక్యాబ్ కొత్త క్యాంపెయిన్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా కొత్త ప్రచార క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ప్రత్యేకంగా దక్షిణాది మార్కెట్ కోసం రూపొందించిన పాలిక్యాబ్‌మాక్సిమాం గ్రీన్ వైర్ ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొంది. వినియోగదారులను వారి గృహాల శ్రేయస్సు కోసం ప్రాధాన్యతనివ్వడానికి, సమాచార నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తుందని ప్యాలిక్యాబ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఇష్విందర్‌స ఇంగ్ ఖురానా పేర్కొన్నారు.

ఎఐతో ఐటిలో 70% ఉద్యోగాలపై ప్రభావం

హెచ్‌సిఎల్ మాజీ బాస్ హెచ్చరిక



న్యూఢిల్లీ : కృత్రిమ మేధ (ఎఐ)తో ఐటి పరిశ్రమలో ఉద్యోగాలకు ప్రమాదం నెలకొందని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐ టూల్స్‌తో 70 శాతం ఉద్యోగాలు తగ్గొచ్చని ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు. ఆటోమేషన్‌తో భారీ మొత్తంలో ఉద్వాసనలు ఉండనున్నాయని హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టికెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఎఐ చేపట్టడంతో ఆయా విభాగాల్లో ఎక్కువ ఉద్యోగాలు పోవచ్చన్నారు.

హోగర్ కంట్రోల్స్ ట్రేడ్‌మార్క్‌పై విష్ణు రెడ్డికి రిలీఫ్

HOGAR
Live the future

హైదరాబాద్ : స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్‌లకు చెందిన ఐఓటి కంపెనీ హోగర్ కంట్రోల్స్ ట్రేడ్‌మార్క్ విషయంలో తమకు ఉపశమనం లభించిందని ఆ సంస్థ సిఇఒ విష్ణు రెడ్డి తెలిపారు. హోగర్ కంట్రోల్స్ మాజీ డైరెక్టర్లు విజయ్ కుమార్ అనదాసు (యశ్), కరుణ్ కుమార్ అనదాసు (కరణ్ కుమార్), ఇతరులపై ట్రేడ్‌మార్క్ కేసులో ఢిల్లీ హైకోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఇచ్చిందని పేర్కొన్నారు. సినిమాటోగ్రఫిక్ ఫిల్మ్ కాపీరైట్‌పై చౌరబాటు ఉండేలా డిజిటల్, ప్రింట్‌తో సహా ఏ రూపం మాధ్యమం ప్రకటనలలోనైనా వ్యాపార చిహ్నాలు, అనుబంధిత మెటీరియల్‌లను ఉపయోగించడం నుంచి మాజీ డైరెక్టర్లు, సంబంధిత మూడో పక్షాలను నిషేధించిందన్నారు.

ఛాయ్ పెట్టి.. లక్ష గెలిచారు..

వేడుకగా హైబిజ్ టివి టీ ఛాంపియన్‌షిప్



నవ తెలంగాణ - హైదరాబాద్

విభిన్న కార్యక్రమాల నిర్వహించే హైబిజ్ టివి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ టీ ఛాంపియన్‌షిప్ - 2024ను ఏర్పాటు చేసింది. నగరంలోని హెచ్‌ఐసిసిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది మహిళలు పాల్గొన్నారు. రుచికరమైన ఛాయ్ పెట్టేందుకు ఒకరితో ఒకరు పోటీ పడ్డారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి రూ. 50 వేలు, మూడో బహుమతి రూ. 25 వేలు చొప్పున అందజేశారు. తరువాతి 5 స్థానాల్లో నిలిచిన వారికి తలో రూ. 10 వేలు ఇచ్చారు. తొలి బహుమతి కె జ్యోత్స్న, రెండో బహుమతి కె వరలక్ష్మి, మూడో బహుమతిని పి జ్యోత్స్న దక్కించుకున్నారు. తర్వాత ఐదు స్థానాల్లో ప్రియాంకా పాండే, షైలీ మానియర్, ఎం. గీత, రూపా బాల్, ఎన్. రాణి నిలిచారు. ఈ కార్యక్రమంలో హైబిజ్ టివి ఎండి ఎం రాజ్ గోపాల్, సిఇఒ జె సంధ్యారాణి, నటీ సుమయా రెడ్డి, చక్రమిల్క్ సిఇఒ పి బ్రహ్మయ్య, క్రెడాయ్ నేషనల్ జనరల్ సెక్రటరీ జి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాష్ నుంచి కొత్త రిఫ్రిజిరేటర్లు

న్యూఢిల్లీ : గృహోపకరణాల తయారీదారు బాస్ హోమ్ అప్లయిన్సెస్ కొత్తగా సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్లను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇవి 187 లీటర్లు, 226 లీటర్ల వరకు సామర్థ్యాలను కలిగి ఉంటాయని పేర్కొంది. ఇవి 18 గంటల పాటు శీతలీకరణను అందిస్తాయని తెలిపింది. 10 ఏళ్ల కంప్రెసర్ వారంటీతో అందుబాటులోకి తెచ్చినట్లు బిఎస్‌హెచ్ గృహోపకరణాల ఎండి, సిఇఒ సైఫ్ ఖాన్ తెలిపారు. కాగా.. వీటి ధరలను ఆ సంస్థ వెల్లడించలేదు.

తమిళనాడులో సీట్ల సర్దుబాటు ఖరారు

- పుదుచ్చేరి సహా 10 స్థానాలు కాంగ్రెస్‌కు
- సీపీఐ(ఎం), సీపీఐ, విసికె రెండేసి స్థానాలు
- 'ఇండియా' ఫోరానికి కమల్ పార్టీ మద్దతు



చెన్నయ్ : బిజెపిని ఓడించేందుకు ఏర్పాటైన 'ఇండియా' ఫోరం పక్షాలు రాష్ట్రాల వారీగా సయోధ్య పెంపొందించుకుంటూ దూసుకుపోతున్నాయి. తాజాగా తమిళనాడులో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పుదుచ్చేరితో పాటు తమిళనాడులో 9 స్థానాలు కలిపి మొత్తం 10 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయనుంది. ఈ మేరకు తమిళనాడులోని అధికార డిఎంకెతో తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టిఎన్‌సిసి) మధ్య శనివారం సాయంత్రం ఒప్పందం కుదిరింది. ఒప్పంద పత్రాలపై డిఎంకె అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, టిఎన్‌సిసి అధ్యక్షులు సెల్వపెరుంథాగై సంతకాలు చేశారు. సీట్ల కేటాయింపు పట్ల తమకెంతో ఆనందంగా ఉందని సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సెల్వపెరుంథాగై చెప్పారు. ఫోరంలోని అన్ని పక్షాల అభ్యర్థుల విజయం కోసం తమ పార్టీ అధినేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రచారం చేస్తారని ఆయన తెలిపారు. కాగా 2019లోనూ కాంగ్రెస్‌కు 10 స్థానాలు కేటాయించగా.. నాటి టిఎన్‌సిసి అధ్యక్షులు ఇవికెఎస్ ఎలన్‌గోవన్ పోటీ చేసిన థెని నియోజకవర్గం మినహా అన్ని స్థానాల్లోనూ విజయం సాధించింది. ఇండియా ఫోరంలో కీలకమైన సిపిఎం, సిపిఐకి రెండేసి స్థానాలు చొప్పున కేటాయించారు. అలాగే ఎండిఎంకె పార్టీకి ఒక స్థానం, రెండు రిజర్వుస్థానాలైన విల్లుపురం, చిదంబరం నియోజకవర్గాలను విసికె పార్టీకి కేటాయించారు. రామనాథపురం స్థానాన్ని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్)కు, నమక్కల్ స్థానాన్ని కొంగునాడు మక్కళ్ దేశియ కట్చి (కెఎండికె)కు కేటాయించారు.

ప్రఖ్యాత నటుడు, మక్కల్ నీధి మయం (ఎంఎన్‌ఎం) అధినేత కమల హాసన్ 'ఇండియా' ఫోరానికి మద్దతు ప్రకటించారు. ఈ దఫా లోక్‌సభ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని ముఖ్యమంత్రి స్టాలిన్‌తో భేటీ అనంతరం కమల్ ప్రకటించారు. 'నేను పోటీ చేయడం లేదు. డిఎంకె నేతృత్వంలోని ఫోరానికి సంపూర్ణ మద్దతు ఉంటుంది. ఇది పదవులకు సంబంధించిన అంశం కాదు.. దేశానికి సంబంధించిన అంశం' అని ఆయన అన్నారు. కాగా ఎంఎన్‌ఎంకు ఒక రాజ్యసభ సీటు కేటాయించేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలిసింది.

సమానత్వం నెలకొనాలంటే పరస్పర సోదర భావం అవసరం

ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్

జైపూర్ : దేశంలో సమానత్వం నెలకొనాలన్నా, కొనసాగాలన్నా ప్రజల మధ్య పరస్పర సోదర భావం నెలకొనడం చాలా అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. బికనీర్‌లో రాష్ట్ర స్థాయిలో "హమారా సంవిధాన్, హమారా సమ్మాన్" ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఒకరితో ఒకరు పోట్లాడుకుంటుంటే దేశం ఏ రీతిన పురోగతి సాధిస్తుందని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా మనం ఒకరినొకరం గౌరవించుకోవాలన్నారు. వ్యక్తి పరువు, ప్రతిష్టలకు మన రాజ్యాంగ రూపకర్తల మనస్సుల్లో అత్యధిక ప్రాముఖ్యత ఇచ్చారని అన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తి హుందాతనం, సోదరభావం వంటి విలువలకు మన రాజ్యాంగం హామీ కల్పించిందన్నారు.

జిల్లా కోర్టుల్లో పరిస్థితులను మెరుగుపరిచేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సున్నితమైన పరిస్థితులు, కష్టసుఖాలు వంటి వాటికి జిల్లా కోర్టులు ముందుగా స్పందించాలని, ఎందుకంటే న్యాయం కల్పించే దిశగా ఇవే మొదటి అడుగు అని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల పరిస్థితులను మెరుగుపరిచేందుకు చాలా చర్యలు తీసుకోవాలనుకుంటున్నట్లు చెప్పారు.

ఇన్నేళ్ల కాలంలో సాంకేతికరంగం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, చట్టపరమైన చైతన్యం తీసుకురావడానికి, సేవలందించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్నామన్నారు. కొన్నేళ్ల క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగేదని, ఈనాడు అనేకమంది న్యాయవాదులు ఆ పద్ధతిని అనుసరిస్తున్నారని అన్నారు. న్యాయ స్థానాలిచ్చే తీర్పులను మరిన్ని ప్రాంతీయ భాషల్లో తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒకేషనల్ స్పాట్ క్యాంపులు అధ్యాపకులకు అనుకూలంగా ఉండాలి

ఇంటర్ బోర్డు కార్యదర్శికి టీజీజేఎల్‌ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ఒకేషనల్ జవాబు పత్రాల మూల్యాంకన క్యాంపులను అధ్యాపకులకు అనుకూలంగా ఉండేటట్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్ ఆన్‌లైన్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈనెల 16 నుంచి ఇంటర్ ఒకేషనల్ కోర్సుల జవాబు పత్రాల మూల్యాంకనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. 23 కోర్సుల్లో సుమారు 40 వేల మంది విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను, సుమారు వెయ్యి మందికిపైగా అధ్యాపకులు మూల్యాంకనం చేస్తారని పేర్కొన్నారు. గతేడాది హైదరాబాద్, వరంగల్, నల్లగొండ, నిజామాబాద్ పట్టణాల్లో ఒకేషనల్ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఏడాది అధ్యాపకులందరికీ అనుకూలంగా ఉండేటట్టు ఒకేషనల్ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ పట్టణంలో ఒకేషనల్‌లోని అన్ని కోర్సులతో క్యాంపు ఏర్పాటు చేయాలనీ, కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని ఒకేషనల్ అధ్యాపకులకు వరంగల్ పట్టణంలోని ఒకేషనల్ క్యాంపులో పాల్గొనేటట్టు అనుమతించాలని కోరారు.

నూతన అధ్యాపకులకు మూల్యాంకనం విధులు కేటాయించాలి

ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం కేంద్రాల్లో నూతన అధ్యాపకుల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని విధులను కేటాయించాలని టీజీజేఎల్ఏ-475 రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతేడాది మే నాలుగున సుమారు మూడు వేల మందికిపైగా కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించారని తెలిపారు. 23 ఏండ్లుగా వారు ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనంలో సబ్జెక్టు నిపుణులుగా, చీఫ్ ఎగ్జామినర్లుగా, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా ఎంతో అనుభవాన్ని సాధించారని పేర్కొన్నారు. వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన అధ్యాపకులకు ఇంటర్ బోర్డు స్పష్టమైన విధులుతో మూల్యాంకనంలో పాల్గొనేలా ఉత్తర్వులివ్వాలని కోరారు.

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు :కమల్‌హాసన్



చెన్నై : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్‌ఎం) పోటీ చేయడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ ప్రకటించారు. ఈరోజు ఉదయం కమల్‌హాసన్ తన పార్టీ ముఖ్యనేతలతో కలిసి చెన్నైలోని డిఎంకె ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్, ఆ రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా రానున్న లోక్‌సభ ఎన్నికల గురించే ఇరుపార్టీ నేతలు చర్చించారు. ఈ భేటీ అనంతరం కమల్‌హాసన్ మీడియాతో మాట్లాడుతూ.. '2025లో మా పార్టీకి ఒక రాజ్యసభసీటు ఇస్తామని డిఎంకె హామీ ఇచ్చింది. డిఎంకె కూటమికి నా పూర్తి మద్దతు తెలియజేస్తున్నాను. దేశ సంక్షేమం కోసమే డిఎంకె నేతృత్వంలోని కూటమిలో చేరాము. ఏ పదవి కోసం కాదు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేయడం లేదు.' అని ఆయన అన్నారు.తమిళనాడులోని 39, పుదుచ్చేరిలో ఒక్క సీటుకు డిఎంకె కూటమి తరపున మక్కల్‌నీది మయ్యమ్ పార్టీ ప్రచారం చేయనుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

బీజేపీలోకి చేరిన కాంగ్రెస్ మాజీ ఎంపీ

భోపాల్ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సీనియర్ నేతలు కాంగ్రెస్‌కి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, మాజీ ఎంపీలు బీజేపీలోకి చేరారు. తాజాగా మధ్యప్రదేశ్‌లోని పలువురు సీనియర్ నేతలు బీజేపీ లోకి చేరారు. కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి సురేష్ పచౌరి, మాజీ ఎంపీ గజేంద్రసింగ్ రాజుఖేడి, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు సహా పలువురు ఈరోజు బీజేపీ లోకి చేరారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విడి శర్మ, మాజీ సీఎం శిరాజ్‌సింగ్ చౌహాన్ సమక్షంలో భోపాల్‌లో బీజేపీ పార్టీ కార్యాలయంలో వీరంతా బీజేపీ లోకి చేరి ఆ పార్టీ కండువాను కప్పుకున్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు అయిన సంజయ్ శుక్లా, అర్జున్ పాలియా, విశాల్ పటేల్‌లు కూడా బీజేపీలోకి చేరిన వారిలో ఉన్నారు.

కాగా, పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి (డిఫెన్స్ ప్రొడక్షన్ అండ్ సప్లైస్)గా పనిచేశారు. కాంగ్రెస్ నుంచి నాలుగు సార్లు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. అలాగే కాంగ్రెస్‌లో కీలక పదవుల్లోనూ పచౌరి పనిచేశారు. మధ్యప్రదేశ్ యూనిట్ ప్రెసిడెంట్‌గా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

మాజీ ఎంపీ రాజుఖేడి గిరిజన నాయకుడిగా పేరొందారు. కాంగ్రెస్ టికెట్‌పై మూడుసార్లు ఎంపీగా 1998, 1999, 2009లో మూడు పర్యాయాలు ధర్ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. అయితే ఈయన కాంగ్రెస్‌లో చేరకుముందు 1990లో బిజెపి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

బీజేపీకి ఐదు ఎంపీ, ఆరు ఎమ్మెల్యే స్థానాలు

అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు, పవన్ రెండో దఫా చర్చలు

- మోడీ నాయకత్వంలో టీడీపీ, జనసేన పనిచేస్తాయి
- ఉమ్మడి ప్రకటనను విడుదల చేసిన బీజేపీ కేంద్ర కార్యాలయం
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలిసి పనిచేస్తాం: నడ్డా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ ఐదు లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలు కేటాయించినట్టు సమాచారం. అయితే సీట్ల పంపకాలపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి. శనివారం నాడిక్కడ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు 50 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో సీట్ల సర్దుబాటుపై చర్చ జరిగింది. జనసేన, బీజేపీకి కలిపి 8 పార్లమెంట్, 30 అసెంబ్లీ స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ అంగీకరించినట్లు సమాచారం. మిగిలిన 17 లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది. అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూపూర్, రాజంపేట లోక్‌సభ స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నట్లు సమాచారం. అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడింటిలో రెండు చోట్ల జనసేన పోటీ చేసే అవకాశం ఉంది.

అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధ్యక్షుడు ఎన్. చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా పత్రికా ప్రకటనను బీజేపీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చైతన్యవంతమైన దూరదృష్టి గల నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన పార్టీ (జేఎస్‌పీ) దేశ పురోగతి, అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాయి. త్వరలో జరగబోయే లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత పదేండ్లుగా దేశ అభివృద్ధి, ప్రగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. టీడీపీ, జనసేనలతో కలిసి పోటీ చేయడం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను చేరుకోవడంలో దోహదపడుతుంది.

సీట్ల పంపకాలపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం

"బీజేపీ, టీడీపీల మధ్య పాత సంబంధాలున్నాయి. టీడీపీ 1996లో ఎన్డీఏలో చేరి, అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కలిసి విజయవంతంగా పనిచేసింది. 2014లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. జనసేన ఆంధ్రప్రదేశ్‌లో 2014 సాధారణ, అసెంబ్లీ ఎన్నికలకు మద్దతిచ్చింది. సీట్ల పంపకానికి సంబంధించి విధివిధానాలను ఒకటి రెండు రోజుల్లో చర్చించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల నిరీక్షణకు తగ్గట్టుగానే కూటమి ప్రజల సంపూర్ణ మద్దతుతో వస్తుందని మేము ఆశిస్తున్నాము" అని ప్రకటనలో తెలిపింది.

టీడీపీ, జనసేతో కలిసి పోటీ చేస్తాం: నడ్డా

ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి టీడీపీ, జనసేతో కలిసి పోటీ చేస్తామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. "ఎన్డీఏలో చేరాలని నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. దేశాభివద్ధికి మూడు పార్టీలు కట్టుబడి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల మేలు కోసం కలిసి పనిచేస్తాం" అని ట్విట్టర్ వేదికగా నడ్డా ప్రకటించారు.

రఘురామకు చేదు అనుభవం

ఇదిలా ఉండగా.. ఎంపీ రఘురామ కృష్ణరాజుకు చేదు అనుభం ఎదురైంది. చంద్రబాబు, పవన్ తమ వెంట రఘురామను అమిత్ షా వద్దకు తీసుకువెళ్లలేదు. దీంతో, సిబ్బంది కూడా ఆయనను అడ్డుకున్నారు. ఈ క్రమంలో తనను లోపలికి అనుమతించాలని ఫోన్ కాల్స్ మీద కాల్స్ చేశారు. అయినా కూడా రఘురామను లోపలికి అనుమతించలేదు. ఇక చేసేదేమీ లేక వారు బయటకు వచ్చేంత వరకు రఘురామ గేటు బయటే నిలబడ్డారు.

రామేశ్వరం కేఫ్ రీ ఓపెన్..

- పేలుడు తర్వాత 8 రోజులకు

బెంగళూరు : బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ రీ ఓపెన్ అయ్యింది. పేలుడు జరిగిన తర్వాత 8 రోజులకు కేఫ్ తెరుచుంది. ఈ కేసుని ఎన్ఐఏకు అప్పగించిన తర్వాత.. కేఫ్‌లో దెబ్బతిన్న భాగాలకు మరమ్మతులు చేసి ప్రారంభించినట్లు కేఫ్ హెచ్‌ఆర్ హెడ్ తెలిపారు. పేలుడు తర్వాత మరింత బలంగా, ప్రకాశవంతంగా తిరిగి తెరుస్తున్నాం అని ఆయన అన్నారు. మరోవైపు కేఫ్ దగ్గర భద్రత కట్టుదిట్టం చేశారు అధికారులు. కేఫ్‌కు వచ్చే అందర్నీ తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. మెటల్ డిటెక్టర్లనూ కూడా ఏర్పాటు చేశారు. రామేశ్వరం కేఫ్‌లో మార్చి 1వ తేదీన మధ్యాహ్నం పేలుడు జరిగింది. ఈ ఘటనలో 10 మంది గాయపడ్డారు. కాగా.. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. బాంబ్ బ్లాస్ట్ కు కారణమైన వ్యక్తి ఫొటోను రిలీజ్ చేశారు అధికారులు. నిందితుడి ఆచూకీ తెలిసిన వారికి రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు.

రామేశ్వరం పేలుడు ఘటన అనుమానితుని ఫొటోలను రిలీజ్ చేసిన ఎన్ఐఏ

బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో మార్చి 1వ తేదీన మధ్యాహ్నం బాంబ్ బ్లాస్ట్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ కేఫ్‌లో సిసిటివి ఫుటేజ్ ఆధారంగా అనుమానితుడు ముఖానికి మాస్క్ ధరించి, తలకు టోపీ పెట్టుకుని బస్సు నుంచి దిగి కేఫ్‌లోకి వచ్చాడని పోలీసులు తెలిపారు. తాజాగా ఈ ఘటనకు పాల్పడిన అనుమానితుడు ఫొటోలను ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) కొత్త ఫొటోలను రిలీజ్ చేసింది. తాజాగా ఎన్ఐఏ విడుదల చేసిన ఫొటోల్లో నిందితుడు పింక్ కలర్ టీ షర్ట్ ధరించి ముఖానికి మాస్క్ ధరించి, భుజానికి బ్యాగ్ తగిలించుకుని నడుస్తున్నట్టుగా ఉంది.

ప్రపంచంలోనే అతి పొడవైన టన్నెల్

- ప్రారంభించిన మోడీ



ఇటానగర్ : అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్‌లోని ప్రపంచంలో అతి పొడవైన రెండు లైన్ల టన్నెల్‌ను ప్రధాని మోడీ శనివారం ప్రారంభించారు. 'విక్షిత్ భారత్ విక్షిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో భాగంగా ద్విలైన్ సెలా టన్నెల్‌ను మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సెలా టన్నెల్ అరుణాచల్‌ప్రదేశ్‌లోని సెలాపాస్ మీదుగా తవాంగ్‌కి కనెక్ట్ అవుతుంది. దీన్ని రూ. 825 కోట్లతో నిర్మించారు. ఇది ఇంజనీరింగ్ అద్భుతమనే చెప్పుకోవాలి. ఈ ప్రాజెక్టుకు 2019లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. 'సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి చెందకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఈ టన్నెల్‌ను కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదు. కేవలం అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే ఉన్నాయని భావించి అభివృద్ధి చేయలేదు.' అని ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు.

రేవంత్ బీజేపీతో జతకట్టటం ఖాయం

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీతో చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన కమలం పార్టీతో జతకట్టటం ఖాయమని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, నన్నపనేని నరేందర్ తదితరులతో కలిసి సుమన్ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోడీని, రేవంత్ పెద్దన్నగా సంబోధించిన తర్వాత వారి బంధం మరింతగా బలపడిందని ఎద్దేవా చేశారు. ఎంపీ ఎన్నికల తర్వాత రేవంత్... తెలంగాణలో ఒక ఏక్‌నాథ్ షిండే, హిమాంత్ బిశ్వశర్మ అవుతారంటూ విమర్శించారు. అందుకే బీజేపీ సీఎంలకు మోడీ దగ్గర దొరకని ప్రాధాన్యత... రేవంత్‌కు దొరుకుతోందంటూ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం సీఎం పోకడలను గమనించి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్‌పీ ఒంటరిగానే పోటీ చేస్తోంది : మాయావతి

లక్నో : త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. బీఎస్‌పీ పూర్తి సన్నద్ధతతో, బలంతో రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్‌పీ పోరాడుతోంది. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు పుకార్లపై మీడియా తప్పుడు వార్తల్ని ప్రసారం చేస్తుంది. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేసి మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలి.' అని ఆమె తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బహుజన వర్గాల ప్రయోజనాల దృష్ట్యా ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేయాలని బీఎస్‌పీ నిర్ణయించుకుంది అని మాయావతి స్పష్టం చేశారు.

గాజాలో చిన్నారుల ఆకలి కేకలు

రాఫా : ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలో చిన్నారులు కేవలం బాంబుల వల్లనే కాకుండా, తీవ్రమైన ఆకలి బాధలతో అల్లాడుతూ చనిపోతున్నారని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. అత్యవసరంగా అందాల్సిన ఆహార సరఫరాలను కూడా కట్టడి చేయడంతో గాజాప్రాంతం దుర్భిక్షంగా మారుతోందని ఇప్పటికి నెలల తరబడి అధికారులు హెచ్చరిస్తూనే వున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పు లేదు. ఉత్తర గాజాలో ఆకలి సమస్య అతి దారుణంగా వుంది. కమల్ అద్వాన్, షిఫా ఆస్పత్రుల్లో పోషకాహార లోపంతో 20 మంది మరణించారని వీరిలో ఎక్కువ మంది చిన్నారులేనని ఆరోగ్య శాఖ తెలిపింది. దక్షిణ గాజాలో కూడా ఇప్పటికే ఇతరత్రా సమస్యలతో బాధపడుతున్న పిల్లలు, ఈ ఆకలి బాధ తట్టుకోలేక కన్ను మూస్తున్నారు.

రాఫాలోని ఎమిరటి ఆస్పత్రిలో ఇంకా నెలలు నిండని 16 మంది నవజాత శిశువులు గత ఐదు వారాల్లో మృత్యువాత పడ్డారని డాక్టర్లు తెలిపారు. గాజాలో చిన్నారుల మరణాలే తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని యునిసెఫ్ మధ్య ప్రాచ్యం చీఫ్ అడెలె ఖోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇజ్రాయిల్ బాంబు దాడులు, పదాతి దాడులు ఇప్పటికి 30 వేలకు పైగా ప్రాణాలను బలిగొన్నాయని, వాటిలో మూడు వంతుల మంది మహిళలు, చిన్నారులేనని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం లేకపోవడంతో గాజాలో డయేరియా కూడా చాలా ప్రబలంగా వుంది. అంటు వ్యాధుల సమస్య కూడా పొంచి వుందని యునిసెఫ్ నిపుణుడు హెచ్చరించారు. ఐక్యరాజ్య సమితి చర్యల వల్లనే ఈ సమస్య ముదురుతోందని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. అయితే ఇజ్రాయిల్ అతిగా విధించిన ఆంక్షలు, తనిఖీలతో ఆహార కాన్వాయ్‌లు అత్యంత నెమ్మదిగా కదులుతున్నాయని పాలస్తీనా తెలిపింది. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గిన ఇజ్రాయిల్ ఈ వారంలో నేరుగా ఆహార సాయమందడానికి వీలుగా మరిన్ని సరిహద్దులను తెరవనున్నట్లు తెలిపింది.

గాజాలో విషాదం.. ఆహార ప్యాకెట్లు మీద పడి ఐదుగురి మృతి..

గాజాలో శుక్రవారం విషాద ఘటన జరిగింది. షాతి శరణార్థి శిబిరానికి సమీపంలో ప్రజలకు ఆహారం అందించేందుకు అమెరికా పంపించిన పారాచూట్‌లు ప్రమాదానికి గురయ్యాయి. ఎయిర్‌డ్రాప్ తెరవడంలో సమస్య ఏర్పడి, పారాచూట్‌లు ఒక్కసారిగా కూలిపోయాయి.

ఆహారం ప్యాకెట్లు ఆకాశం నుంచి పడడంతో ఐదుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు. దీనిని గాజా ప్రభుత్వ మీడియా ధవీకరించింది. గాయపడిన వారిని ఆల్-షిఫా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకలి సమస్యకు పరిష్కారం కాదని.. ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని తెలిపింది.

గురువారం లేదా శుక్రవారాల్లో లోక్‌సభ ఎలక్షన్ డేట్స్ ..?

- అనౌన్స్ చేసే అవకాశముందా? కేంద్రం లీకుల

న్యూఢిల్లీ : కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించుకోవచ్చో అంచనా వేయడానికి భారత ఎన్నికల సంఘం అధికారులు సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటన అనంతరం జమ్మూకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల తేదీలను వెల్లడించే అవకాశం ఉందని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.

"తెలంగాణ మాండలిక కథల రారాజు" అని ఎవరిని పిలుస్తారు?

1. "అయ్యో! నాయనమ్మకు ఈ కష్టం కలగడానికి కారణం నేనేకదా! ఏదైనా అనుకోనిది జరిగి నాయనమ్మ ప్రాణాలకు ప్రమాదం జరిగి ఉంటే" అని బాధపడినది?

ఎ. శేఖర్ బి. రవి
సి. కిరణ్ డి. రాజు

2. కింది వాటిలో కొరవి గోపరాజుకు సంబంధం లేని వాక్యం ఏది?

ఎ. ఈయన భీంగల్ వాస్తవ్యుడు
బి. చందస్సు & జ్యోతిష్య శాస్త్రాల్లో ప్రవీణుడు
సి. రాణి శంకరమ్మ ఆస్థాన పండితుడు
డి. 15వ శతాబ్దానికి చెందిన వాడు

3. రావికంటి రామయ్య గుప్త మరియు అడెపు చంద్రమౌళి రచనలు వరుసగా గుర్తించండి?

ఎ. నగ్నసత్యాలు శతకం & నరసింహ శతకం
బి. నృకేసరి శతకం & సుమతి శతకం
సి. శ్రీ శ్రీనివాస బమ్మల శతకం & నగ్నసత్యాలు శతకం
డి.నగ్నసత్యాలు శతకం & శ్రీ శ్రీనివాస బమ్మల శతకం

4."జననియు జన్మభూమియును స్వర్గముకన్న ఘనములన్న" అను పద్యపాదం ఈ శతకంలోనిది?

ఎ. నగ్నసత్యాలు శతకం
బి. శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ శతకం
సి. నృకేసరి శతకం
డి. శ్రీ శ్రీనివాస బమ్మల శతకం

5. "తొక్కుడు బండ" తో సాహితీ క్షేత్రంలో ప్రవేశించిన కవి?

ఎ. ఆచ్చి వేంకటాచార్యులు
బి. చెరబండ రాజు
సి. సలంద్ర లక్ష్మీనారాయణ
డి. టి. కృష్ణమూర్తి యాదవ్

6. క్రింది జతలలో సరికాని జతను గుర్తించండి?

ఎ. శిల్పి - కళా సౌందర్యం
బి. మంజీర - నదీ ప్రశంస
సి. చదువు - మాతృ ప్రేమ
డి. అమరులు - ఉద్యమ స్ఫూర్తి

7. హిందువులు ఉర్సుల్లో, చిందులేసే నేల! / ముస్లింలు గుళ్ళలో ముడుపు కట్టే నేల!! - అను పంక్తులు రాసిన కవి?

ఎ. వెలపాటి రామారెడ్డి
బి. దాశరథి కృష్ణమాచార్య
సి. విశ్వనాథ సత్యనారాయణ
డి. కాళోజి నారాయణరావు

8. క్రింది జతలలో సరికాని జతను గుర్తించండి?

ఎ. వలసకూలి - పాట
బి. తీయని పలకరింపు - కథానిక
సి. చెలిమి - ఆధునిక పద్యం
డి.వాగ్భూషణం - వ్యాసం

డీఎస్సీ

స్కూల్ అసిస్టెంట్ తెలుగుకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు సిలబస్ లో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. ముఖ్యంగా 6 నుండి 10వ తరగతుల పాఠ్యాంశాలు, ప్రక్రియలు, కవులు/రచయితల రచనలు, బిరుదులు, పాఠాల ఉద్దేశాలు క్షుణ్ణంగా చదువుకోవాలి. వాటితో పాటు పాఠం తర్వాత ఉన్న సాహిత్యంశాలపై కూడా దృష్టి సారించాలి. గత డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని గమనిస్తే 25 నుండి 30% ప్రశ్నలు పాఠ్యపుస్తకాల ఆధారంగానే వచ్చాయి. కేవలం కవి పరిచయాలకే పరిమితం కాకుండా పాఠం లో ఉన్న అంశాలన్నింటిపై దృష్టి పెట్టాలి. అప్పుడే సబ్జెక్టుపై పూర్తి అవగాహన వస్తుంది.

9. ఉసిరికాయపై దీపాలు వెలిగించి, ఉసిరి చెట్టుకు పూజ చేసే రోజు..

ఎ.అశ్వయుజ బహుళ అమావాస్య
బి.కార్తీక పౌర్ణమి
సి. చైత్ర శుద్ధ నవమి డి. రథసప్తమి

10. 'సిద్ధాంతం కన్నా కర్తవ్యం గొప్పది. విశ్వాసం కంటే కర్తవ్యం గొప్పది' - అన్నది?

ఎ. విశ్వనాథ సత్యనారాయణ బి. దాశరథి రంగాచార్య
సి. రావూరి భరద్వాజ డి. సి. నారాయణ రెడ్డి

11. "ఊపిరాడడంలేదు ఉక్కపోస్తుంది ఎ.సి. గదిలో, కారణం తెలుస్తుంది కవిత రాయలేదివాళ" అని సాహిత్యం పై తనకున్న మక్కువను తెలియజేసింది?

ఎ. సి. నారాయణ రెడ్డి
బి. విశ్వనాథ సత్యనారాయణ
సి. గుర్రం జాషువా డి. దాశరథి రంగాచార్య

12. శ్రీమద్రామాయణ కల్పవృక్షాని'కి జ్ఞానపీఠ పురస్కారం ఏ సంవత్సరంలో లభించింది?

ఎ. 1964 బి. 1967
సి. 1970 డి. 1971

13.ధర్మార్జునులు పాఠ్యభాగం ఎక్కడి నుండి స్వీకరించబడింది?

ఎ. విజయ విలాసం ప్రథమాశ్వాసం
బి. విజయ విలాసం ద్వితీయాశ్వాసం
సి. విజయ విలాసం తృతీయాశ్వాసం
డి. విజయ విలాసం చతుర్థాశ్వాసం


14. త్రిజగత్కారణ! భక్తపాలన! హరా! శ్రీ గుంటుమల్లేశ్వరా! - అను మకుటంతో శతకం రచించిన కవి?

ఎ. శిరశినహల్ కృష్ణమాచార్యులు
బి. అడెపు చంద్రమౌళి
సి.యర్రం విశ్వనాథ గుప్త
డి. ఉత్పల సత్యనారాయణాచార్య

15. ఇమ్మడి జెట్టి చంద్రయ్య జన్మస్థలం ఏది?

ఎ. కోరుట్ల బి. రిమ్మనగూడ
సి. తాళ్లపల్లి డి. చింతకాని

16. కోపంబు చే నరుల్ క్రూరాత్ములగుదురు/ కోపంబు మనుషుల కొంపముంచు - అను ప్రసిద్ధ సీస పద్యం రచించిన కవి?



ఎ. మామిండ్ల రామాగౌడ్ బి. రామప్ప వరకవి
సి. గంగుల శాయిరెడ్డి డి. అందె వేంకటరాజం

17. యయాతి వేటకు వెళ్ళినప్పుడు దారితప్పి, ఈ ఋషి ఆశ్రమం చేరుకున్నాడు?

ఎ. గౌతముడు బి. అంగీరసుడు
సి. అత్రి డి. జాబాలి

18. ఈ క్రింది వారిలో అచ్చతెనుగు ఆదికవిగా ప్రసిద్ధుడైనవారు?

ఎ. పొన్నికంటి తెలగన
బి. పాల్కురికి సోమనాథుడు
సి. చేమకూర వేంకట కవి డి. నన్నయ

19. ముర్షాబాద్ జైలులో 60 రోజులు నిరసన వ్రతం చేసి అసువులు కోల్పోయిన బాలుడు?

ఎ. ఇంద్రపాల్ బి. సుఖదేవ్
సి. భగత్ సింగ్ డి. మణిలాల్ సేన్



కోటని దత్తు
భాషోపాధ్యాయుడు
9381355409

20. క్రింది వాటిలో "ఉద్యమ స్ఫూర్తి" పాఠ్యాంశానికి సంబంధం లేని వాక్యాన్ని గుర్తించండి?

ఎ. సబర్మతి ఆశ్రమం నుండి 79 మంది బృందంతో దండియాత్ర ప్రారంభమైంది.
బి. గాంధీజీ పిలుపుతో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గని జైలుకు వెళ్లిన ప్రథమ తెలంగాణ మహిళ సంగెం లక్ష్మీబాయి
సి. "తెలంగాణ హిస్టరీ సొసైటీ" తరపున 2009లో వెలుపడ్డ పుస్తకం "1969 ఉద్యమం-చారిత్రక పత్రాలు"
డి. సుఖదేవ్, భగత్ సింగ్ లు అరెస్టయ్యారు. ఇంద్రపాల్ అప్రూవర్ గా మారాడు.

21. "శ్రీ యాదగిరీంద్ర శతకం" రచించిన కవి?

ఎ. తిరువాయిపాటి వేంకట కవి
బి. ముకురాల రామారెడ్డి
సి. గౌరీభట్ల రఘురామ శాస్త్రి
డి. ఎలకూచి బాల సరస్వతి

22. "వ్యాఖ్యానచక్రవర్తి" అను బిరుదు పొందిన కవి?

ఎ.కాసుల పురుషోత్తమ కవి బి. మల్లినాథ సూరి
సి. శ్రీపతి భాస్కర కవి
డి. పరవస్తు చిన్నయ సూరి

23. వెన్నెల మాసం, పువ్వుల కాలం అని ఏ మాసాన్ని అంటారు?

ఎ. చైత్రమాసం బి. ఆషాడ మాసం
సి. శ్రావణమాసం డి. కార్తీక మాసం

24. "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంబున కగ్గి పెట్టెద"నని నినదించిన కవి?

ఎ. శ్రీ శ్రీ బి. ఆరుద్ర
సి. దాశరథి కృష్ణమాచార్యులు డి. దువ్వూరి రామిరెడ్డి

25. ఈ క్షోనిన్ నిలుబోలు సత్కవుల్ లేరు ఈ నాటి కాలమ్మునన్ - అని శ్రీనాథుని ప్రశంసించినది?

ఎ. ప్రోలయ వేమారెడ్డి
బి. పెద కోమటి వేమారెడ్డి
సి. రాజరాజ నరేంద్రుడు
డి. రఘునాథ నాయకుడు

26. నెల్లూరు కేశవ స్వామి తొలి కథల సంపుటి "పసిడి బొమ్మ" ఎవరికి అంకితం ఇవ్వబడింది?

ఎ. పీవీ నరసింహారావు
బి. భాస్కరభట్ల కృష్ణారావు
సి. గూడూరి సీతారాం
డి. సురవరం ప్రతాపరెడ్డి

27. ముస్లిం పెళ్లి సంబంధాలు ఎలా ఉంటాయో తెలిపిన నెల్లూరు కేశవ స్వామి కథ?

ఎ. యుగాంతం బి. అదృష్టం
సి. రూహీ ఆపా డి. వంశాంకురం

28. శ్రీనాథుని శృంగార నైషధ కావ్యం ఎవరికి అంకితమీయబడింది?

ఎ. మామిడి సింగన బి. అవచి తిప్పయ్య శెట్టి
సి. బెండపూడి అన్నయామాత్యుడు
డి. ముమ్మడి శాంతయ్య

29. "తెలంగాణ మాండలిక కథల రారాజు" అని ఎవరిని పిలుస్తారు?

ఎ. నెల్లూరు కేశవ స్వామి
బి. వట్టికోట ఆళ్వారు స్వామి
సి. గూడూరి సీతారాం
డి. చాగంటి సోమయాజులు


30.1931లో జనాభా లెక్కల సందర్భంగా అంటరాని వర్గాలను ఆది హిందువులుగా నమోదు చేయించినది?

ఎ. వినోబాభావే బి. భాగ్యరెడ్డి వర్మ
సి. కృష్ణ స్వామి ముదిరాజ్ డి. నెల్లూరు కేశవ స్వామి

సమాధానాలు

1.ఎ	2.సి	3.డి	4.బి	5.డి
6.సి	7.ఎ	8.సి	9.బి	10.బి
11.ఎ	12.డి	13.ఎ	14.సి	15.సి
16.బి	17.డి	18.ఎ	19.ఎ	20.సి
21.ఎ	22.బి	23.డి	24.సి	25.బి
26.బి	27.డి	28.ఎ	29.సి	30.బి

దారితప్పిన గురుకులాలు





డా॥. మహ్మద్ రఫియొద్దిన్
9849110160

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలలో విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు, పలు సంఘాల ప్రతి నిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు చదువు తున్న పాఠశాలలు/ కళాశాలల నిర్వహణ అస్తవ్యస్తమైందనే ఆరోపణలున్నాయి. విద్యార్థుల బలవన్మరణాలకు రకరకాల కారణాలు వెదికే వారు వాటి నివారణకు పక్కా ప్రణాళికలు రచించి హక్కుదారులను మెప్పించడంలో విఫలమయ్యాయనే చెప్పవచ్చు. వసతి గృహాలు, గురుకులాలు మార్కుల విషయంలో ఆశించిన మేర ఫలితాలు సాధిస్తున్నమాట వాస్తవమే. కాని కొంతమంది ప్రాణాలు విడిచి తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చడం దారుణం. ఆరువందల పైచిలుకు విద్యార్థులు చదువుకునే ప్రాంగణా లలో విద్యార్థుల్ని ఇబ్బందులకు గురిచేసే అంశాలపై తగు శ్రద్ధ వహించవలసిన తరుణం ఆసన్నమైంది. సన్నబియ్యం, చికెన్, మటన్, గుడ్డుతో రుచికరమైన భోజనం, మొదటిశ్రేణి ఉత్తీర్ణతపై దృష్టి సారించి గొప్పలు పోవడం ఆనవాయితీ అయింది. పక్కా భవనాలు నిర్మించాలని, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, విద్యాయేతర విషయా లలో కూడా విద్యార్థులు రాణిం చాలని పలువురు చెప్పడం షరామామూలే, మొదటి తరంగా విద్యనార్జిస్తున్న వెనుకబడిన వర్గాల విద్యార్థుల మానసిక స్థితిని అర్థం చేసుకొని వారి భావోద్వేగాల పట్ల శ్రద్ధ వహించడం కొరవ డిందనే విమర్శలున్నాయి. నిరాశా నిస్పృహలకు లోనై కుంగుబాటుకు గురైన విద్యర్థులను భుజం తట్టి నేనున్నాననే భరోసా కల్పించవలసిన వారు కరువయ్యారనేది అక్షరసత్యం. మనోవిజ్ఞాన నిపుణురాలు శ్రీమతి అంజలి చాప్రియా రాసిన పుస్తకం DEATH IS NOT THE ANSWER లాంటి పుస్తకాలు మేధావివర్గం చదవకపోవడం పెద్ద లోపం గానే భావించవచ్చు. మనస్తత్వ నిపుణులు విద్యార్థులతో మనసుతో మట్లాడి ఓదార్చాలని చెబుతారు. నిరంతరం పర్యవేక్షించవలసిన ప్రాంతీయ సమన్వయ కర్తలు చాలామంది పరిజ్ఞానలేమి వలన విద్యాలయాలపై పట్టు సాధించలేకపోతున్నారనే విషయం కూడా అవగతమవతున్నది. వెరసి విద్యార్థుల ఇష్టాఇష్టాలు, కష్టనష్టాలను మనసు విప్పి బిడియం లేకుండా చెప్పుకునే పిరిస్థితులు విద్యాలయాలలో తీసుకు రావడం ప్రధాన కర్తవ్యమైంది. ఇక నిఘా విభాగానికి చెందిన విశ్రాంత ఉద్యోగులను చక్కెర, బెల్లం లాంటివి తూకం వేయడానికి, ఉన్నతాధికారులు సిబ్బందికి మధ్య సమన్వయం కుదుర్చడానికి పరిమితం చేసారని తెలుస్తోంది. ఇలాంటి ఐరావతాలకు కోట్లలో చెల్లించడం నిరర్థకమని సంఘాలు ఘోషిస్తున్నాయి. గురుకులం ఒక నమూనా సమాజం. అందుకే ఇక్కడ సమాజంలోని మంచి చెడులు ప్రతిబింబిస్తాయి. అయితే సాధారణంగా ఐదో తరగతిలో చేరిన విద్యార్థులు 12వ తరగతి దాకా గురుకులాల్లోనే చదువుకుంటారు. అంటే దాదాపు ఎనిమిదేండ్ల కాలంలో వారిని ప్రభావితం చేసి మానసిక

చదువులో వెనకబడడం వలన తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరవేమోనని విద్యార్థులు ఆందోళనకు గురయ్యే ప్రమాదముంది. అయితే ర్యాంగింగ్ షేమింగ్ జరిగిన సందర్భాలలో కూడా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులు బలవన్మరణానికి దారితీసే అవకాశం తక్కువ. ఇటీవల ఒక మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థికి సీనియర్ విద్యార్థులు గుండుగీయడం వెలుగులోనికి వచ్చింది. అయితే భావోద్వేగాలను నియంత్రించుకున్న బాధిత విద్యార్థి ఫిర్యాదు చేసి ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేయించడం విన్నాం. విషయ పరిజ్ఞానంలో ముందున్న విద్యార్థులకు భవిష్యత్ ఒక భరోసా, అదే వారిలో తగిన ఆత్మస్థైర్యాన్ని నింపి భావోద్వేగాలను నియంత్రణలోనికి తీసుకువస్తుందని మనోవైజ్ఞానికుల అభిప్రాయం.

రుగ్మతలను, దౌర్బల్యాల్ని పోగొట్టడంతో పాటు ఇతరాత్ర చెడు వ్యసనాలకు లోనుకాకుండా చూడవలసిన గురుతర బాధ్యత ఎవరిదన్న ప్రశ్న తలెత్తుతోంది. సిబ్బంది నిర్లిప్తత కారణంగా కొత్తగూడెం జిల్లాలోని ఒక గురుకులంలో విద్యార్థులు గంజాయికి బానిసై వింతగా ప్రవర్తిస్తున్నారని పదిహేనురోజుల క్రితం పత్రికలలో ప్రచురితమైంది. రంగారెడ్డి జిల్లాలోని ఒక గురుకులంలో విద్యార్థులు ఏకంగా పాత ఇనుప సామాగ్రి అమ్ముకున్నారంటే పర్యవేక్షణాలోపం లోప భూయిష్టంగా వుందని అర్థమవుతున్నది. మరో పాఠశాలలో స్వలింగ సంపర్కానికి అలవాటు పడిన ఏడవ తరగతి విద్యార్థులను పాఠశాల నుండి గెంటి వేయవలసి రావడం పరిస్థితికి అద్దంపడుతోంది. విషయం విషయేతర పోటీలలో విద్యార్థులు సాధించిన విజయాలను ప్రచారం చేసుకుంటూ లోపాలను కప్పిపుచ్చుకో వడంలో మాత్రం ఇటు అధికారులు అటు సిబ్బంది తమ ఐక్యమత్యాన్ని చాటుకుంటు న్నారని కూడా తెలుస్తోంది. ఇంకా కొన్ని పాఠశాలలోనైతే విద్యార్థుల పుస్తకాలు, నోట్ బుక్కులు ట్రంకు పెట్టెలు మాయమయ్యాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇక పుట్టిన రోజులు, పండగ సందర్భాలలో మైనారిటీ తీరని విద్యార్థులు సురాపానం చేస్తూ పట్టుబడ్డ దాఖలాలు కోకొల్లలు. ఇలాంటి వార్తలు పత్రికల వారికి తెలియకుండా జాగ్రత్త పడడంలోనే తలమునకలైన సిబ్బంది, తగు విద్యాబుద్ధులు నేర్పించడానికి, విద్యార్థులలో మానసిక పరివర్తన తీసుకురావడానికి సమయాన్ని వెచ్చించడం లేదనే వాస్తవాన్ని గ్రహించవలసిన అవసరముంది.

నిర్దిష్ట సమయాలలో నైపుణ్యం, విభిన్న పరిస్థితులకు అనుగుణంగా మసలుకునే సామర్థ్యం, వినూత్న వ్యూహాలు, వ్యక్తిత్వ లక్షణాలు, సమర్థవంతమైన సంభాషణ, సహనం, సానుకూలత, సృజనాత్మకత నేటితరం ఉపాధ్యాయ వర్గాలలో ఆశిచినంతమేర లేకపోవడం కూడా విద్యార్థుల పాలిట శాపమైందని తెలుస్తోంది. మేధో సంపన్నులైన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులపై పట్టుకలిగి వుంది. వారిని సన్మార్గంలో నడిపించేవారు. గతంలో మెండుగా వుండేవారని చెప్పుకునే పరిస్థితి వచ్చింది. విద్యార్థులకు చదువుపై అమితాసక్తిని కలిగించిన సందర్భాలలో విద్యార్థులు కుంగుబాటుకు గురవడం చాలా అరుదు. భవిష్యత్తుపై నమ్మకం, విద్యార్థికి తాను తప్పక సాధిస్తాననే భరోసా తీసుకురావడంలో మనం విఫలమవుతున్నామని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొత్తగా బోధనావృత్తిలోకి వచ్చిన వారిలో ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్, కార్పోరేట్ రంగాల వైపు తమ అదృష్టాన్ని పరీక్షించుకొని ఇక్కడ స్థిరపడ్డవారే. సహజంగానే వీరు ఉపాధ్యాయ వృత్తిని ఒక భాద్యతగా తీసుకోవడం కష్టమే. బిల్, బెల్‌కే పరిమితమైన ఉపాధ్యాయ వర్గం విద్యార్థులను స్థిత ప్రజ్ఞులుగా చేయడంలో విఫలమవుతు న్నదని కూడా వినిపిస్తోంది. అయితే కొన్నిచోట్ల ఆణిముత్యాల్లాంటి ఉనాధ్యాయులుండటం ఆయా విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థుల అదృష్టమే. పాఠశాలలలో తరచూ ప్రధానాచార్యులను ఏదో ఒక నెపంతో మార్చడం, మెమోలు జారీ చేయడం, ఏకంగా సస్పెన్షన్‌లు విధిస్తున్న కార్యదర్శులు సమస్యల మూలాలలోకి వెళ్లడానికి సమయం వెచ్చించడంలేదనే అపవాదు వుంది. ఎవరో చేసిన తప్పిదానికి ప్రిన్సిపాళ్లను బలిచేసి చేతులు దులుపుకుంటున్న ప్రధాన కార్యాలయ సిబ్బందికి కార్యదర్శులకు సరైన నివేదిక అందించడంలో నేర్పరితనం కొరవడిందని స్పష్టమవుతున్నది. పాఠశాలలు గాడి తప్పడానికి, ప్రమాణాలు లోపించడానికి చాలాకాలంగా అక్కడ తిష్ట వేసిన సిబ్బందే కారణమవుతున్నారనే విషయాన్ని విస్మరిస్తున్నా రనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఒక గురుకులంలో నెలకొన్న పరిస్థితుల వలన ఒక మంచి ఉపాధ్యాయిని బలవన్మరణానికి పాల్పడిన విషయాన్ని ప్రధాన కార్యాలయం గమనించలేకపోయింది.

మనం ఏ విద్యార్థిని అడిగినా తాను డాక్టరో, ఇంజనీరో అవుతానని ఐదో తరగతిలో ఉన్నప్పుడే చెప్పడం మనం వింటుంటాం. అయితే ఇలాంటి విద్యార్థులు కుంగుబాటుకు గురై చదువులో వెనుకబడిపోవడం, ముభా వంగా వుడడం మనం గమనించలేక పోతున్నా మని విద్యావేత్తలు, చెబుతున్నారు. చదువులో వెనకబడడం వలన తమ తల్లిదండ్రుల ఆశ యాలు నెరవేరవేమోనని విద్యార్థులు ఆందోళ నకు గురయ్యే ప్రమాదముంది. అయితే ర్యాంగింగ్ షేమింగ్ జరిగిన సందర్భాలలో కూడా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతా రనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులు బలవన్మ రణానికి దారితీసే అవకాశం తక్కువ. ఇటీవల ఒక మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థికి సీనియర్ విద్యార్థులు గుండుగీయడం వెలుగు లోనికి వచ్చింది. అయితే భావోద్వేగా లను నియంత్రించుకున్న బాధిత విద్యార్థి ఫిర్యాదు చేసి ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేయిం చడం విన్నాం. విషయ పరిజ్ఞానంలో ముం దున్న విద్యార్థులకు భవిష్యత్ ఒక భరోసా, అదే వారిలో తగిన ఆత్మస్థైర్యాన్ని నింపి భావోద్వేగా లను నియంత్రణలోనికి తీసుకువస్తుందని మనోవైజ్ఞానికుల అభిప్రాయం. అయితే ఎలాంటి భేషజాలు లేకుండా విద్యార్థులు తమ ఇబ్బందుల్ని ఇతరులతో చెప్పుకునే స్వేచ్ఛా యుతమైన వాతావరణం విద్యాప్రాంగణాలలో తీసురావడం తక్షణ అవసరం.

'నిమిషం నిబంధన'తో భవిష్యత్తు అంధకారం





సభావట్ కళ్యాణ్
9014322572

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యాశాఖ అధికారుల అనాలోచిత వైఖరి అసంఖ్యాక విద్యార్థులకు శాపంగా పరిణమిస్తోంది. ఏ రెండు గడియారాలు ఒకే సమయం చూపవన్న వాస్తవం తెలిసి కూడా నిమిషం నిబంధనను ఇంటర్ అధికారులు అమలు పరచడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతున్నది. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదంటూ పరీక్షల నిర్వహణ సందర్భంగా విధిస్తున్న ఈ నిబంధన పలువురు విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతున్నది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో లోపాల్ని పరిష్కరించవలసిన అధికారులు, ప్రయివేటు సంస్థల దూకుడును అడ్డుకోవడంలో విఫలమైన పాలకులు తాము సైతం ఏదో గొప్ప పని చేస్తున్నామని అభిప్రాయం కలిగించడానికి ఈ నిబంధన విధిస్తున్నారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థ పట్ల సమాజంలో విశ్వాసం కలిగించేలా వ్యవహరించాల్సిన వారే అందుకు భిన్నమైన వైఖరి అవలంబించడం సిగ్గుపడాల్సిన విషయం.

పరీక్షలు లక్ష్యాత్మక సోపానాలు. విద్యా వ్యవస్థలో అంతర్భాగంగా గుర్తింపు పొందిన పరీక్షలు కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నవి. విజ్ఞానాన్ని వెలికి తీయాల్సిన పరీక్షలు విద్యార్థుల ముందడుగుకు అవరోధం కాకూడదు. గతంలో లేనంత సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల బోధన, అభ్యసన ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోవాలి. అభ్యసన సులభ సాధ్యం కావాలి. కొత్త పరిశోధనలు ఆవిష్కరణలు విద్యా వ్యవస్థకునూతనోత్తేజం కలిగించాలి. కానీ ప్రస్తుతం ఇంటర్ విద్యా వ్యవస్థ లో కనీస వసతుల లోటు, సామర్థ్యం పటిమ, బోధకుల కొరత, యాంత్రికమైన బోధనా విధానాలు మొత్తం వ్యవస్థను నీరుగారుస్తున్నాయి. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి అధికారులు పరీక్షల కాలంలో విద్యార్థులను అనుక్షణం భయభ్రాంతులకు గురిచేసే నిమిషం నిబంధన రుద్దుతున్నారు. ఇదే విషయాన్ని విస్తృత ప్రచారంలోకి తెచ్చామని గర్వపడుతున్నారు. ఈ నిబంధన కారణంగా పలువురు విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతున్న వాస్తవాన్ని వారు ఇప్పటికీ గుర్తించడం లేదు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1521 పరీక్షా కేంద్రాల్లో 9.80,978 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఫిబ్రవరి 28న ప్రారంభమై, ఈ పరీక్షలు మార్చ్ 19న పూర్తవుతాయి. గత ఇంటర్ పరీక్షల్లో నిజామాబాద్ జిల్లాలో పది మంది, వేములవాడలో ఇద్దరు నిమిషం నిబంధనతో పరీక్షలకు దూరమయ్యారు. పాలేరు నియోజకవర్గం నుంచి ఖమ్మం నగరానికి పరీక్ష రాయడానికి వచ్చిన భూక్య దేవి అనే విద్యార్థినికి సమయానికి బస్సు దొరకక పది నిమిషాలు ఆలస్యంతో ఇంటర్ పరీక్ష రాయలేకపోయింది. ఈ విధంగా నిమిషం నిబంధన చాలామంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. పరీక్షలకు ఎంత ముందుగా బయలుదేరినా కొత్త చోటు, దూరం, రవాణా సౌకర్యాల కొరత వంటి సమస్యలు విద్యార్థుల ఆలస్యానికి కారణాలవుతున్నాయి. ట్రాఫిక్ స్తంభనలు, నడిరోడ్డుమీద ఊరేగింపులు, ధర్నాల వల్ల ఎదురయ్యే అవరోధాలు విద్యార్థులకు సవాళ్ల విసురుతున్నాయి.

పరీక్ష పేపర్ల లీకేజీ, అవినీతి కార్యకలాపాల నియంత్రణ, సమయపాలన లక్ష్యాలుగా నిమిషం నిబంధన అమలు చేస్తున్నామని ప్రకటించుకున్నవారు, తన బాధ్యతల్ని తేలికగా తీసుకున్న సందర్భాలు అనేకం. పరీక్ష హాల్ టికెట్ పత్రాల్లో కేంద్రం పేరు ఒక దాని బదులు మరొకటి ఉండడం, చేతితో రాసిన పరీక్ష పత్రాలు పెట్టడం వంటి తప్పిదాలు సరిచేసుకోవడానికి అధికారులు ప్రయత్నించాలి. కానీ అర్థం పర్థం లేని నిమిషం నిబంధన చట్రాల్లో విద్యార్థులను బిగించవద్దు. ఇప్పటికే ఈ నిబంధనతో పరీక్షకు దూరమైన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా నిమిషం నిబంధనకు దూరమైన వారు ఎందరో కన్నీళ్లు కారుస్తున్నారు. అయితే విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, విద్యావంతుల నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో నిమిషం నిబంధన ఉపసంహరించుకుని ఐదునిమిషాల గడువు ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ పరీక్షలనేవి విద్యార్థుల భవిష్యత్తు. వారిని ఒత్తిడికి గురిచేసే నిమిషం నిబంధనను బేషరతుగా ఉపసంహరించడం ఉత్తమం.

చదువులో వెనకబడడం వలన తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరవేమోనని విద్యార్థులు ఆందోళనకు గురయ్యే ప్రమాదముంది. అయితే ర్యాంగింగ్ షేమింగ్ జరిగిన సందర్భాలలో కూడా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులు బలవన్మరణానికి దారితీసే అవకాశం తక్కువ. ఇటీవల ఒక మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థికి సీనియర్ విద్యార్థులు గుండుగీయడం వెలుగులోనికి వచ్చింది. అయితే భావోద్వేగాలను నియంత్రించుకున్న బాధిత విద్యార్థి ఫిర్యాదు చేసి ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేయించడం విన్నాం. విషయ పరిజ్ఞానంలో ముందున్న విద్యార్థులకు భవిష్యత్ ఒక భరోసా, అదే వారిలో తగిన ఆత్మస్థైర్యాన్ని నింపి భావోద్వేగాలను నియంత్రణలోనికి తీసుకువస్తుందని మనోవైజ్ఞానికుల అభిప్రాయం.